తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం



రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక తెలుగు-వెలుగు ప్రతిక్షణం ప్రజల పక్షం
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 | 99484 62690



సంపుటి:02 సంచిక :248 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 21 శనివారం డిసెంబర్ 2024 పేజీలు : 12 వెల:రూ.5/-

Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur


### వచ్చే ఐదేళ్లలో ఈవీ రంగం

# వేగంగా అభివృద్ధి


**2030 నాటికి రూ.20 లక్షల కోట్ల స్థాయికి..**

ఉద్యోగాల కల్పన కూడా ఎన్నో రెట్లు పెరుగుతుంది

భారత్‌లో ప్రారంభ దశలోనే ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలు

వాహన విక్రయాలలో సింగిల్ డిజిట్ మార్కెట్ వాటాలు

కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి గడ్కరీ వెల్లడి



**న్యూఢిల్లీ, డిసెంబర్ 20తెలుగు వెలుగు:**

భారత్ ఎలక్ట్రిక్ వెహికల్స్ (ఈవీ) రంగం వచ్చే ఐదేళ్లలో వేగంగా అభివృద్ధి చెందుతుందని, 2030 నాటికి రూ.20 లక్షల కోట్ల స్థాయికి చేరే అవకాశం ఉందని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ గురువారం (డిసెంబరు 19) వెల్లడించారు.

వివరాలు 2లో

# జేపీసీకి జమిలి బిల్లు..

## లోక్‌సభలో తీర్మానం ఆమోదం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 20 తెలుగు వెలుగు:**



ఒకేసారి లోక్‌సభ, అసెంబ్లీలకు ఎన్నికలు నిర్వహించే అంశంపై రూపొందిన జమిలి బిల్లును పార్లమెంటరీ స్థాయి సంఘానికి పంపాలని శుక్రవారం లోక్‌సభ తీర్మానం పాస్ చేసింది. సభను నిరవధికంగా వాయిదా వేయడానికి ముందు రెండు బిల్లులను జేపీసీకి పంపేందుకు తీర్మానాన్ని లోక్‌సభ ఆమోదించింది. న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

వివరాలు 2లో

### మహిళల సంక్షేమం కోసమే

# చట్టాలు

## భర్తలను బెదిరించడానికి కాదు

కుటుంబానికి బలమైన పునాదిగా వివాహ వ్యవస్థ

సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 20తెలుగు వెలుగు:**



వివాహ వ్యవస్థను హిందువులు పవిత్రమైనదిగా, కుటుంబానికి బలమైన పునాదిగా భావిస్తారని సుప్రీంకోర్టు పేర్కొంది. అది వ్యాపార సాధనం కాదని తెలిపింది. మహిళల సంక్షేమం కోసమే ప్రభుత్వాలు కఠినమైన చట్ట నిబంధనలను రూపొందించాయని వ్యాఖ్యానించింది. అంతే కానీ భర్తలను వేధించి, బెదిరించి, శిక్షించి, ఆస్తిని దండుకోవడానికి కాదని జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ పంకజ్

వివరాలు 2లో



### 4లక్షలకుపైగా బ్యాక్‌లాగ్ రిజర్వ్‌డ్

# ఉద్యోగాలు భర్తీ

ఉద్యోగాల భర్తీ కి అంతర్గత కమిటీని ఏర్పాటు చేస్తున్నాం

కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ వెల్లడి

**న్యూఢిల్లీ, డిసెంబర్ 20తెలుగు వెలుగు:**

షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగ (ఎస్టీ), ఇతర వెనకబడిన ఓబీసీ అభ్యర్థులకు 2016 నుంచి దాదాపు 4 లక్షలకుపైగా బ్యాక్‌లాగ్ రిజర్వ్‌డ్ ఉద్యోగాలు భర్తీ చేసినట్లు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ గురువారం (డిసెంబర్ 19) తెలిపారు. ఈ మేరకు ఆయా మంత్రిత్వ శాఖలు, విభాగాలు అందించిన డేటా ప్రకారం వెల్లడించినట్లు ఆయన తెలిపారు. రిజర్వ్‌డ్ కేటగిరీలో బ్యాక్‌లాగ్ ఖాళీలతో సహా ఉద్యోగ ఖాళీలు ఏర్పడటం, వాటిని వెనువెంటనే భర్తీ చేయడం.. ఇది నిరంతర ప్రక్రియని మంత్రి జితేంద్ర రాజ్యసభకు లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు. బ్యాక్‌లాగ్ రిజర్వ్‌డ్ ఖాళీలు ఏర్పడటానికి గల మూలకారణాన్ని అధ్యయనం చేయడానికి, ఖాళీలకు కారణమయ్యే కారకాలను తొలగించడానికి, వాటిని భర్తీ చేయడానికి ఓ అంతర్గత కమిటీని ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వంలోని అన్ని మంత్రిత్వ శాఖలు, విభాగాలకు ఆదేశాలు ఇప్పటికే జారీ చేసినట్లు మంత్రి సింగ్ అన్నారు. అలాగే ప్రత్యేక రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లను కూడా ఎప్పటికప్పుడు నిర్వహించేలా అదేశాలు జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. రిజర్వేషన్‌కు సంబంధించిన ఉత్తర్వులు, సూచనలను సక్రమంగా పాటించేలా చూసేందుకు కేంద్ర ప్రభుత్వంలోని ప్రతి మంత్రిత్వ శాఖ,


వివరాలు 2లో

**హైదరాబాద్,డిసెంబర్20తెలుగు వెలుగు:**

తెలంగాణ అసెంబ్లీలో భూభారతి బిల్లు - 2024 ఆమోదం పొందింది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బిల్లును ప్రవేశపెట్టారు. భూ భారతి బిల్లు ప్రవేశ పెట్టే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. బిల్లు ఆమోదం పొందుతుండటంతో ఆనంద భాష్పాలు వస్తున్నాయన్నారు. సభలో భూ భారతి బిల్లు ప్రవేశ పెట్టిన మంత్రి..బిల్లును పాస్ చేయాల్సిందిగా స్పీకర్ ను కోరారు. సభ్యులు ఆమోదిస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. అనంతరం అసెంబ్లీని స్పీకర్ శనివారానికి వాయిదా వేశారు. భూభారతిపై చర్చ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో ప్రతి సమస్య భూమితోనే ముడిపడి ఉందని అన్నారు. తెలంగాణలో ప్రజల ఆత్మగౌరవం నిలబెట్టేది భూమి. భూమిని కాపాడుకునే ప్రయత్నంలో దొడ్డి కొమరయ్య వంటి వారు ప్రాణాలు కోల్పోయారు.

## భూభారతి బిల్లుకు శాసనసభ

# ఆమోదం



- వాడీవేడి చర్చ అనంతరం సభ తీర్మానం
- ధరణిపై సిబిఐ విచారణకు బిజెపి డిమాండ్
- ప్రతి సమస్యా భూమితో ముడిపడి ఉంది
- భూమికోసం ఎన్నో పోరాటాలు సాగాయి
- ప్రజల ఆత్మగౌరవం నిలబెట్టేది భూమి
- ధరణితో విదేశీ కంపెనీల చేతికి వివరాలు
- సభలో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి
- బిఆర్ఎస్ సభ్యుల తీరుపై ఆగ్రహం

వివరాలు 2లో

### తెలంగాణ శాసనసభలో

# తీవ్ర గందరగోళం

## ఈ కార్ రేసింగ్‌పై చర్చకు బిఆర్ఎస్ పట్టు

భూభారతిపై చర్చను

అడ్డుకునే యత్నం

స్పీకర్‌పై పేపర్లు చించి

విసిరిన సభ్యులు

నిరసన తెలుపుతూ సభ

నుంచి వాకౌట్



**హైదరాబాద్,డిసెంబర్20తెలుగు వెలుగు:**

తెలంగాణ శాసనసభలో తీవ్ర గందరగోళం నెలకొంది. ఫార్ములా ఈ-రేసుపై ఏసీబీ కేసు నమోదు చేయడాన్ని నిరసిస్తూ భారాస ఎమ్మెల్యేలు చర్చకు పట్టుబట్టారు. ఈ క్రమంలో అధికార, విపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం, తదితర పరిణామాలతో సభలో గందరగోళం ఏర్పడింది. దీంతో స్పీకర్ ప్రసాద్‌కుమార్ సభను 15 నిమిషాల పాటు వాయిదా వేశారు. ఫార్ములా ఈ-రేసుపై ఏసీబీ కేసు నమోదు చేయడం..


వివరాలు 2లో

### జమ్మూకశ్మీర్ లో మరో

# వింత వ్యాధి

వ్యాధి బారీన పడి ఎనిమిది మంది

వరుసగా మృతి



**జమ్మూ కాశ్మీర్, డిసెంబర్ 20తెలుగు వెలుగు:**

జమ్మూ కాశ్మీర్‌లో గుర్తుతెలియని వ్యాధితో వరుస మరణాలు సంభవిస్తున్నాయి. ముఖ్యంగా ఈ రాష్ట్రంలోని రాజౌరీ జిల్లాలో అంతుబట్టని వ్యాధితో ఎనిమిది మంది మరణించారు. ఇక్కడి ఆసుపత్రిలో బుధవారం మరో చిన్నారి ఈ అంతుబట్టని వ్యాధికి బలైంది. దీంతో ఒక్కసారిగా అక్కడి ప్రభుత్వం ఉలిక్కిపడింది. ప్రభావిత గ్రామంలో కేసులు, మరణాలపై దర్యాప్తులో సహాయం చేయడానికి కేంద్ర నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను కోరింది. దీంతో రంగంలోకి దిగిన అధికారులు అంతుచిక్కని వ్యాధిని గుర్తించడానికి

వివరాలు 12లో

### ఫార్ములా-ఈరేస్ కేసులో అణాపైసా

# అవినీతి జరగలేదు

## న్యాయపరంగానే అన్నీ ఎదుర్కొంటాం : కేటీఆర్



**హైదరాబాద్, డిసెంబర్ 20 తెలుగు వెలుగు:**

ఫార్ములా-ఈ రేస్ కేసులో అణాపైసా అవినీతి లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాటలతో ఈ కేసులో అవినీతి లేదని తేలిందన్నారు. ప్రొసీజర్ కరెక్ట్‌గా లేదని మాత్రమే అన్నారని చెప్పారు. ప్రభుత్వం కేసుపై ముందుకు వెళ్తే న్యాయపరంగా ఎదుర్కొంటామని చెప్పారు. హెచ్ఎండీఏ ఒక కార్పొరేషన్ అని, హైదరాబాద్ నగర ప్రగతికి పనికి వచ్చే ఏ కార్యక్రమానికైన డబ్బులు ఖర్చు చేయవచ్చని తెలిపారు.

వివరాలు 12లో

తెలుగు-వెలుగు

## సంపాదకీయం

### ఏ ఇంట్లోకైనా మీడియా చొచ్చుకు

# వెళ్లవచ్చా

సినీ నటుడు మోహన్ బాబు ఫ్యామిలీ వ్యవహారంపై కొంత కాలంగా సోషల్ మీడియాలో ఆసక్తికర చర్చ జరుగుతున్న విషయం తెలిసిందే. సెలబ్రిటీలు, సామాన్యులు ఇలా ఎవరి ఇంట్లోకి అయినా అనుమతి లేకుండా మీడియా చొచ్చుకు వెళ్లవచ్చా అనేది ప్రశ్న. ఎవరిదైనా ప్రైవేటు స్థలం లేదా భవనంలోకి ఇతర వ్యక్తులు ప్రవేశించాలంటే తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని చట్టం చెబుతోంది. భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 329 ప్రకారం, అనుమతి లేకుండా ఇతరుల భవనాలు, స్థలాల్లోకి చొరబడటం ట్రెస్ పాసింగ్ అనే నేరం కిందకు వస్తుంది. దానికి సందర్భం, కారణాలను బట్టి మూడు నెలలు, ఏడాది వరకు జైలు శిక్ష ఉందని చట్టం చెబుతోంది. ఈ విషయంలో జర్నలిస్టులకు ఎలాంటి మినహాయింపు లేదు. భారతదేశ చట్టాల ప్రకారం జర్నలిస్టులు, సామాన్య పౌరులు అంతా సమానమే. మీడియా వారైనా సరే, ఏ సామాన్యుడి ఇల్లు అయినా, సెలబ్రిటీ ఇల్లు అయినా వారి గోడ దాటి అనుమతి లేకుండా లోపలికి ప్రవేశిస్తే వారిపై ఆ భవన యజమాని కేసు పెట్టవచ్చు. బ్లిక్ పర్సనాలిటీల వ్యక్తిగత వ్యవహారంపై ప్రజలందరికీ ఉత్సాహం ఉంటుంది. అందుకే మీడియా దాన్ని రిపోర్ట్ చేయవలసి వస్తుంది. అదే సందర్భంలోమీడియాపై భౌతిక దాడి సరికాదు. తప్పు చేస్తే చట్టపరంగా వెళ్లాలి అనేది జర్నలిస్టుల వాదన. చొరబడటంలో కూడా చాలా రకాలున్నాయి. ఆయుధాలతో రావడం, రహస్యంగా రావడం, గోడ దూకడం, రాత్రి వేళ రావడం, గేట్లు పగలగొట్టడం.. ఇలా నేరాన్ని బట్టి కేసు తీరు మారుతుంది. ఒకవేళ వేరే వారు అక్కడ గేట్లు పగలగొట్టినా ఆ దారిలో మీడియా వాళ్లు వెళ్ళడం కూడా చట్ట ప్రకారం నేరమే. ఈ స్థలం ఫలానా వారిది ట్రెస్పాసర్స్ విల్ బి ప్రాసిక్యూటెడ్ అని సాధారణంగా కొన్ని ఖాళీ స్థలాల దగ్గర బోర్డులు పెడుతుంటారు. అనుమతి లేకుండా ప్రవేశించిన వారు శిక్షార్హులు అని దీనర్థం. నిబంధన ఇంటికి, ఇతర ప్రైవేటు స్థలాలకు కూడా వర్తిస్తుంది. మీడియా వారికి, సెలబ్రిటీలకు కూడా ఇందులో మినహాయింపు లేదు. కాకపోతే, అమెరికా వంటి దేశాల్లో ఇది అందరూ పాటిస్తారు. మనదేశంలో చట్టాలపై అవగాహన తక్కువ కాబట్టి, ఎక్కువ మంది దీన్ని గౌరవించరు. కానీ, ఎవరైనా గట్టిగా నిలబడి కేసు పెడితే, కచ్చితంగా చొరబాటు చేసిన వారికి శిక్ష పడుతుంది అంటున్నారు న్యాయనిపుణులు. అంతేకాదు, తమ స్థలం లేదా భవనంలోకి చొచ్చుకు వస్తున్న వారిని ఆపే హక్కు కూడా ఆ స్థల యజమానులకు ఉంటుంది. అయితే దాని అర్థం భౌతిక దాడులు చేయవచ్చని కాదు. వారిని ప్రవేశించకుండా ఆపవచ్చు అని మాత్రమే చట్టం చెబుతోంది. సాధారణంగా దొంగతనం కోసం, దాడులు చేయడం కోసం, ఆక్రమణ కోసం ఎవరైనా ప్రాపర్టీలోకి వస్తే ట్రెస్పాసింగ్ కేసులు పెడతారు. కానీ మాట్లాడటం కోసం, సమాచారం కోసం, లేదా అసలు ఏ ఉద్దేశం లేకుండా ఊరికే ఇతరుల స్థలంలోకి వెళ్లినా కేసు పెట్టవచ్చా అంటే అవుననే చెబుతోంది చట్టం. అంటే ఇక్కడ చొరబాటుదారుని లక్ష్యం ముఖ్యం కాదు. కాకపోతే ఉద్దేశాన్ని బట్టి శిక్ష తీవ్రత మారవచ్చు. కానీ, అసలు ఏ చెడు ఉద్దేశం లేకుండా వెళ్లినా నేరం నేరమేందుకంటే, రేపు ఎవరో ఒకరు నీ ఇంటి ముందుకు వచ్చి కూర్చుంటారు. నాకే ఉద్దేశమూ లేదు. ఊరికే మీ ఇంటి ముందు నుంచుంటా అంటే చెల్లదు కదా? బోర్డు పెట్టినా, పెట్టకపోయినా, ప్రతి ప్రైవేటు ఆస్తి మీద యజమానికి హక్కు సహజంగా ఉంటుంది. శివసేన నాయకుడు ఉద్ధవ్ ఠాక్రే జర్నలిస్టులపై 2020లో ఈ తరహా కేసు పెట్టించారు. తన నివాసంలోకి అక్రమంగా చొరబడ్డారు అంటూ రిపబ్లిక్ టీవీ రిపోర్టర్, కెమెరా పర్సన్, ఆ బండి నడిపిన డ్రైవర్లపై కేసు నమోదు చేశారు. అలాగే 2018లో చెన్నైలోని ఒక కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థను వీడియో తీస్తున్న ఇద్దరు ఫ్రెంచ్ జర్నలిస్టులపై అక్కడి పోలీసులు కేసు నమోదు చేశారు. అంటే ఈ విషయంలో ఎవరికీ మినహాయింపులు లేవని స్పష్టమవుతోంది. చట్ట ప్రకారం పోలీసులు కూడా ప్రైవేటు ప్రాపర్టీలోకి వెళ్లడానికి స్పష్టమైన కారణం ఉండాలి. ఒకటి వారికి ఎవరైనా ఫిర్యాదు చేసి ఉండాలి లేదా, వారికి అక్కడ తీవ్రమైన నేరం, తక్షణం ఆపించాల్సిన నేరం జరుగుతోందన్న కచ్చితమైన సమాచారం వచ్చి ఉండాలి, లేదా కోర్టు లేదా ఉన్నతాధికారుల నుంచి స్పష్టమైన సమాచారం వచ్చి ఉండాలి. అప్పుడే మాత్రమే పోలీసులు ప్రైవేటు ప్రాపర్టీలోనికి అడుగు పెట్టగలరు. అయితే భారతదేశంలో చాలా వరకు ఈ చట్టం మీద అవగాహన లేకపోవడం, అవగాహన ఉన్న వారు కూడా పోలీసులతో అనవసర గొడవ ఎందుకు అనుకుని ఊరుకోవడం సహజంగా కనిపిస్తుంది. ఇక, చొరబడటం మాత్రమే కాదు ఒక వ్యక్తి వెంటపడటం, వెంబడించడం కూడా శిక్షార్హమైన నేరమే. తరచూ వెంటబడటం, ఎక్కడకు వెళ్లినా వెనకాలే వెళ్లడం వంటివి చట్ట ప్రకారం స్టాకింగ్ అనే నేరం కిందకు వస్తాయి. అయితే విస్తృతమైన ప్రజాప్రయోజనం ఇమిడి ఉన్న అంశాల్లో కొన్ని సార్లు మీడియా వెళ్లాల్సి రావచ్చు. అప్పుడు కూడా అది చట్ట వ్యతిరేకమే అయినప్పటికీ విస్తృతమైన ప్రజాప్రయోజనం ఉంది కాబట్టి దాన్ని వెలికితీయడానికి కాస్త రిస్క్ తీసుకోవడం అవసరం అనే వాదన చేయచ్చు. కానీ, అప్పుడు కూడా అది అంతగా ప్రజాప్రయోజనంతో ముడిపడింది అవ్వడం, అందులో కూడా వ్యక్తుల ప్రైవసీకి భంగకరం కాని రీతిలో వ్యవహరించడం లాంటి అంశాలు ముడిపడి ఉంటాయి. చీటికి మాటికీ ఎక్కడ పడితే అక్కడికి మైకులు తీసుకుని దూసుకువెళ్లే అధికారం సాధారణ ప్రజలకు ఎలా ఉండదో మీడియాకు కూడా ఉండదు. దాదాపు పదేళ్ళ క్రితం చిరంజీవి ఇంట్లో ఒక ప్రైవేటు కార్యక్రమం జరిగినప్పుడు ఒక ఇంగ్లీషు పత్రిక ఫోటోగ్రాఫర్ గోడదూకి ఆ కార్యక్రమం లోపలికి వెళ్లారు. అప్పుడు అతనిపై పవన్ కళ్యాణ్ భౌతిక దాడి చేశారు. తరువాత ఫిలిం చాంబర్ లో సినిమా పెద్దలు ఆ ఘటన పట్ల విచారం వ్యక్తం చేశారు. తాజాగా మోహన్ బాబు ఇంటిలోకి మీడియా వెళ్లింది. ఆయనా దాడి చేశారు. ఈ మధ్య ఒక తెలంగాణ నార్కొటిక్స్ అధికారిని ఇంటర్వ్యూ ఇవ్వమంటూ ఒక మహిళా జర్నలిస్టు మీదమీదకు వెళ్లిన ఘటన కూడా ఇటువంటిదే. చిరంజీవి ఘటన సమయంలోనూ ప్రైవసీ అనే అంశం చర్చకు వచ్చింది. మీడియా కూడా తనకున్న పరిమితులు తెలుసుకోవాలి. అందరి ప్రైవసీని మీడియా గౌరవించాల్సిందే. దాన్ని ఉల్లంఘించే హక్కు లేదు. మీడియా కూడా తన పరిమితులు తెలుసుకుని, అక్కడ ఏం జరుగుతోందో చెప్పవచ్చు. రిపోర్ట్ చేయవచ్చు. కానీ ఆవేశపూరిత పరిస్థితులు కుటుంబంలో ఉన్నప్పుడు మధ్యలోకి వెళ్లకూడదు. మీడియా ఆవేశంలో వెళ్లడం పొరబాటు అనిపిస్తుంది. కానీ దానికి ప్రతిగా భౌతిక దాడి చేయడం కూడా సరికాదు. కొందరు అవగాహన లేని మీడియా ప్రతినిధులు అత్యుత్సాహం చూపుతుంటారు. జర్నలిజంలో ఏబీసీడీలు, పాత్రికేయ విలువలు, ఏం చేయాలి, ఏం చేయకూడదు వంటివి తెలియని వారు మీడియాలోకి రావడం వల్ల కూడా సమస్య వస్తోంది. గత కొన్ని రోజులుగా సినీ నటుడు మోహన్ బాబు ఆయన కుమారుడు మనోజ్‌కు మధ్య వివాదం తలెత్తింది. జల్‌పల్లిలోని ఇంట్లోకి తనను రానివ్వలేదంటూ మంచు మనోజ్ మీడియా తీసుకుని ఆ ఇంటివద్దకు వెళ్లారు. అదే సమయంలో సెక్యూరిటీ మనోజ్ దంపతులను లోపలికి అనుమతించలేదు. ఈ క్రమంలోనే మనోజ్ గేటు బద్దలుకొట్టి ఇంట్లోకి వెళ్లారు. అక్కడే ఉన్న మోహన్‌బాబును ఓ మీడియా ప్రతినిధి ప్రశ్నించగా.. ఆయన ఆగ్రహాని గురయ్యారు. అతని మైక్‌తోనే మీడియా ప్రతినిధిని కొట్టారు. ఈ ఘటనపై ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలోనే తనపై నమోదైన కేసులో మధ్యంతర బెయిల్ ఇవ్వాలంటూ హైకోర్టును ఆశ్రయించారు మోహన్ బాబు. గురువారం విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం ఆయన విజ్ఞప్తిని తోసిపుచ్చింది. అనంతరం తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేసింది. ఈ కేసులో ఎవరి తప్పు ఎంత ఉన్నదో...న్యాయస్థానం ఏం చెబుతుందో చూడాలి. హైకోర్టు తీర్పు కోసం తెలుగు ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు!

### భూభారతి బిల్లుకు శాసనసభ

# ఆమోదం

మొదటి పేజీ తరువాయి

రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మల్లు స్వరాజ్యం లాంటి అనేక మంది భూ పోరాటాలు చేశారు. పేదల భూములు కాపాడేందుకు పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దు చేశారు. భూమిలేని పేదలకు ఇందిరాగాంధీ ప్రభుత్వ భూమి ఇచ్చి ఆత్మగౌరవం నిలబెట్టింది. ఆక్రమణలు తొలగించి రైతుల హక్కులు కాపాడేందుకు గత ప్రభుత్వాలు ఎన్నో చట్టాలు తెచ్చాయని అన్నారు. భూభారతిపై వాడీవేడిగా చర్చ సాగింది. బిల్లుపై విపక్ష బిఆర్ఎస్ సభ్యులు చర్చించకుండా ఆందోళనకు దిగారు. బిల్లుపై చర్చించాలని, ఇది రైతులకు సంబంధించినదని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పదేపదే సూచించారు. భూముల అన్యాక్రాంతం, లక్షల కోట్ల అవినీతి జరిందని డిప్యూటి సిఎం భట్టి, మంత్రి పొంగులేటి ప్రకటించినా ఎందుకు సిబిఐ విచారణకు ఆదేశించలేదని బిజెపి నేతమహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. ఈ క్రమంలో సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. అసెంబ్లీలో ప్రతిపక్ష ఎమ్మెల్యేలు సహనం కోల్పోయి స్పీకర్ గడ్డం ప్రసాద్ పట్ల దారుణంగా వ్యవహరించారని అన్నారు. అమర్యాదగా ప్రవర్తించి సభాపతిపైనే పేపర్లు విసిరారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శాసనసభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. ప్రతిపక్షం వ్యవహార శైలి, ధరణి పోర్టల్, కేసీఆర్, ఫార్ములా-ఈ కార్ రేసుపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన విషయాలు బయటపెట్టారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తనపై దారుణంగా ప్రవర్తించినా స్పీకర్ గడ్డం ప్రసాద్ మాత్రం సహనాన్ని ప్రదర్శించారని ఆయన అన్నారు. ప్రతిపక్షం అహంభావంతో వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం తెచ్చిన 'ధరణి' మాత్రం రైతులను తమ భూములకు దూరం చేసింది. 2010లో ఒడిశా కూడా ఇదే ధరణి విధానాన్ని తీసుకొస్తే.. ఒడిశా ప్రభుత్వం తప్పు చేసిందని ఎన్ఐసీ, కాగ్ సూచించాయి. అనుభవం లేని ఐ అండ్ ఎల్ఎఫ్ఎస్ సంస్థకు అప్పగించొద్దని హెచ్చరించింది. తెలంగాణ ప్రభుత్వం మాత్రం యువరాజుకు అత్యంత సన్నిహితుడైన గాదె శ్రీధర్‌రాజు కంపెనీకి ధరణి పోర్టల్ నిర్వహణను అప్పగించారు. క్రిమినల్ కేసుల్లో ఇరుక్కున్న సంస్థలను ఐఎల్ అండ్ ఎల్ఎఫ్ఎస్ సంస్థ టేకోవర్ చేసుకుంది. అవకతవకలకు పాల్పడిన సంస్థకు ధరణి పోర్టల్ బాధ్యతను అప్పగించారు. ధరణి టెండర్ దక్కగానే ఈ సంస్థ పేరు, యాజమాన్యం మారింది. ఫాల్కన్ హెచ్‌బీ అనే ఫిలిప్పీన్ కంపెనీ, తర్వాత సింగపూర్ కంపెనీ ఇందులోకి వచ్చాయి. 50 లక్షల మంది రైతులు, వారి భూముల వివరాలను ఈ సంస్థ చేతిలో పెట్టారు. ట్యాక్స్ హెవెన్ దేశాల కంపెనీల చేతిలో మన ధరణి పోర్టల్ పెట్టారు. ఫిలిప్పీన్స్, సింగపూర్, కెమెన్ హైలాండ్స్, వర్జిన్ ఐలాండ్ మీదుగా ధరణి పోర్టల్ తిరిగింది. పోర్టల్ నిర్వహణ ఏ కంపెనీ చేతిలోకి వెళ్లినా.. సీఈవోగా గాదె శ్రీధర్‌రాజే ఉన్నారు‘ అని సీఎం వివరించారు. సీఎం ప్రసంగం తర్వాత భూ భారతి బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది. విపక్ష పార్టీ అహంభావంతో అహంకారంతో వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సభా మర్యాదలను ఉల్లంఘించి సభాపతిపైనే దాడి చేస్తామన్న ధోరణిలో చర్చను అడ్డుకోవాలని ప్రయత్నించిందన్నారు. ‘రెచ్చగొట్టడం ద్వారా భూ భారతి బిల్లుపై చర్చను పక్కదోవ పట్టించాలని ప్రయత్నించినా.. చాలా ఓర్పుతో సభాపతి వ్యవహరించారు. ఏ మాత్రం సహనం కోల్పోకుండా.. వాళ్లంతట వాళ్లే సహనం చచ్చిపోయి సహకరించాల్సిన పరిస్థితి కల్పించి సభను ముందుకు నడిపించారు. తెలంగాణ రైతాంగానికి ఉపయోగపడే కీలకమైన, ముఖ్యమైన బిల్లుపై చర్చ జరిగే విధంగా కృషి చేసిన సభాపతిని అభినందిస్తున్నా‘ అని సీఎం తెలిపారు. అద్భుతమంటూ ధరణి పోర్టల్ తీసుకొచ్చారని, ధరణి గురించి గత ప్రభుత్వం ఎన్నో గొప్పలు చెప్పిందని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరణి పోర్టల్ ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయన్నారని, కానీ వాస్తవాలు మరోలా ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఆ పోర్టల్‌ను కేసీఆర్ కనిపెట్టలేదని, 2010లోనే ఒడిశా ప్రభుత్వం ఈ-ధరణిని తీసుకొచ్చిందని సీఎం వెల్లడించారు. ఒడిశా తెచ్చిన ధరణిలో లోపాలు ఉన్నాయని కాగ్ చెప్పిందని, కాగ్ తప్పుబట్టిన ధరణిని తెలంగాణలో ఎందుకు పెట్టారని అసెంబ్లీ వేదికగా కేసీఆర్‌ను రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. కేసీఆర్ తనకంటే గొప్పోళ్లు లేరని అనుకుంటారని, అందుకే ఆయన అలా ప్రవర్తిస్తారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ‘కేటీఆర్‌కు అత్యంత సన్నిహితులకే ధరణి టెండర్లు కేటాయించారు. సత్యం రామలింగరాజు సంస్థలతో ఉన్న బంధంతోనే ధరణి పోర్టల్ తీసుకొచ్చారు. ధరణి నిర్వహణలో మన రాష్ట్ర పౌరులు ఎవరూ లేరు. కనీసం పక్క రాష్ట్రాలకు చెందిన వారూ లేరు. టీఎస్‌టీఎస్ ఆధ్వర్యంలోనే ధరణి టెండర్లు వేశారు. ఐటీ శాఖ పరిధిలోనే టీఎస్‌టీఎస్ ఉంటుంది. ఆర్థిక నేరాలు చేసిన కంపెనీల ద్వారా డేటాను దేశం దాటించారు. ప్రజలను మోసం చేసి సమాచారాన్ని క్రిమినల్స్‌కు అందించారు. ఈ నేరాలకు ఏం శిక్ష విధించాలో తెలియాలంటే చట్టాలన్నీ చదవాలి. ధరణిలోకి డజన్ల కొద్దీ కంపెనీలు ఎందుకు వచ్చాయి?. మన భూముల సమాచారం మొత్తం విదేశాల్లో ఉంది. రెవెన్యూ శాఖ, సీఎం దగ్గర ఉండాల్సిన సమాచారం విదేశాలకు వెళ్లింది. ఇన్ని అవకతవకలు ఉన్నా అద్భుతమంటూ ఎన్నికల్లో మాట్లాడారు. ఇవన్నీ మేము గత ఎన్నికల ముందే చెప్పాం. ధరణిలో మార్పులు చేయాలంటే ప్రభుత్వ అనుమతి ఉండాలి. నిబంధనలు ఉల్లంఘించి కంపెనీలు ఒప్పందం చేసుకున్నాయి. ధరణి పేరుతో వాళ్ల అరాచం, దుర్మార్గం చెప్పలేని స్థాయికి చేరింది. అనుమతి లేకుండా వ్యక్తిగత సమాచార సేకరణ నేరం. గాదె శ్రీధర్‌రావు ద్వారా విదేశాలకు సమాచారం పంపించారు. వాళ్లు ఒక్క క్లిక్ కొడితే సమాచారం మొత్తం నాశనమవుతుంది. మన దగ్గర ఉన్న సర్వర్లూ క్రాష్ అవుతాయి. అందుకే విచారణకు ఇవ్వడంపై ఇంతకాలం ఆలోచన చేశాం. విదేశాలకు వెళ్లి వివరాలు ఇవ్వాలని కోరినా సహకరించలేదన్నారు.

### 4లక్షలకుపైగా బ్యాక్‌లాగ్ రిజర్వ్‌డ్

# ఉద్యోగాలు భర్తీ

మొదటి పేజీ తరువాయి

ప్రతి విభాగంలో డిప్యూటీ సెక్రటరీ, అంతకు పైస్థాయి అధికారిని లైజన్ ఆఫీసర్‌గా నియమించాలని మంత్రి అన్నారు. ప్రతి మంత్రిత్వ శాఖ విధుల నిర్వహణలో ఉద్యోగులకు సహాయం చేయడానికి లైజన్ ఆఫీసర్ ప్రత్యక్ష నియంత్రణలో ప్రత్యేక రిజర్వేషన్ సెల్‌ను సైతం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వంలోని ఖాళీల వివరాలను సంబంధిత మంత్రిత్వ శాఖల పరిధిలోని సంబంధిత ప్రభుత్వ సంస్థలు మాత్రమే నిర్వహిస్తాయని, వీటిల్లో ఖాళీగా ఉన్న పోస్టులను సకాలంలో భర్తీ చేసేలా ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేస్తున్నట్లు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ వివరించారు. ఈ మేరకు రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో అడిగిన ప్రశ్నకు ఆయన లిఖిత పూర్వక సమాధానం అందించారు.

# జేపీసీకి జమిలి బిల్లు. లోక్‌సభలో తీర్మానం ఆమోదం

మొదటి పేజీ తరువాయి

అయితే రెండు రోజుల క్రితం జమిలి ఎన్నికల బిల్లుకు లోక్‌సభలో ఆమోదం దక్కిన విషయం తెలిసిందే. అయితే పార్లమెంటరీ స్థాయి సంఘంలో ఉండే సభ్యుల వివరాలను పంపించాలని రాజ్యసభను మంత్రి కోరారు. సంయుక్త పార్లమెంటరీ స్థాయి సంఘం కమిటీలో మొత్తం 39 మంది ఎంపీలు ఉంటారు. దాంట్లో 27 మంది లోక్‌సభ, 12 మంది రాజ్యసభ సభ్యులు ఉండనున్నారు. మాజీ కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్, పీపీ చౌదరీ, ప్రియాంకా గాంధీలు లోక్‌సభ నుంచి ఆ కమిటీలో ఉన్నారు. జమిలి ఎన్నికలకు సంబంధించిన రెండు బిల్లులపై జేపీసీలో చర్చిస్తారు. ఓ బిల్లు కోసం మాత్రం రాజ్యాంగ సవరణ అవసరమని నిపుణులు చెబుతున్నారు.

### తెలంగాణ శాసనసభలో

# తీవ్ర గందరగోళం

మొదటి పేజీ తరువాయి

దీనిలో ఏ-1గా భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పేరును చేర్చడంపై ఆ పార్టీ ఎమ్మెల్యేలు శాసనసభలో నిరసన వ్యక్తం చేశారు. ఫార్ములా ఈ-రేసు అంశంపై చర్చకు పట్టుబట్టారు. దీంతో స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ భూ భారతి బిల్లుపై ప్రభుత్వం చర్చకు సిద్ధమైన నేపథ్యంలో తర్వాత నిర్ణయం తీసుకుందామని భారాస సభ్యులను ఉద్దేశించి చెప్పారు. ఫార్ములా ఈ-రేసు అంశం ఒక వ్యక్తికి సంబంధించినదని.. భూ భారతి బిల్లు రాష్ట్ర ప్రజలకు చెందినదని వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో స్పీకర్ పోడియం వైపు దూసుకెళ్లేందుకు భారాస సభ్యులు యత్నించారు. వారిని మార్షల్స్ అడ్డుకున్నారు. దీంతో పలువురు భారాస ఎమ్మెల్యేలు పేపర్లు చించి సభాపతి వైపు విసిరారు. అదే సమయంలో కొందరు కాంగ్రెస్ సభ్యులు పేపర్లు చించి భారాస వైపు విసరడంతో సభలో తీవ్ర గందరగోళం ఏర్పడింది. అంతకుముందు భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ‘అసెంబ్లీ జరుగుతున్న సమయంలో ఒక ఎమ్మెల్యేపై అక్రమ కేసు పెట్టారు. కేటీఆర్‌ను అప్రతిష్ఠ పాల్జేసి భారాసను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు. ఈ అంశంపై రకరకాల లీకులు ఇస్తున్నారు. మేం ఎలాంటి తప్పు చేయలేదు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచేందుకు ఫార్ములా ఈ-రేసుపై నిర్ణయం తీసుకున్నాం. మేం తప్పు చేశామంటున్నారు.. దీనిపై సభలో చర్చించి ఆ తప్పేంటో చెప్పాలి. పెట్టింది అక్రమ కేసు కాకుంటే వెంటనే సభలో చర్చించాలి. మేం తప్పు చేయలేదని కేటీఆర్ చెప్పారు. ఈ విషయంలో స్పష్టమైన హామీ ఇస్తే సహకరిస్తాం‘అని హరీశ్‌రావు అన్నారు. అయితే స్పీకర్ వారిని వారించినా వినలేదు. భూభారతిపై చర్చకు పల్లా రాజేశ్వర్ రెడ్డికి అవకాశం ఇచ్చినా మాట్లాడలేదు. అనంతరం నినాదాలు చేస్తూ శాసనసభ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు. ఫార్ములా ఈ రేసుపై చర్చ జరపాలని బీఆర్ఎస్ సభ్యులు అసెంబ్లీలో పట్టుబట్టారు. కానీ ప్రభుత్వం దానికి అనుమతించకపోవడంతో వారు సభ నుంచి బయటకు వెళ్లిపోయారు. ప్రపంచస్థాయిలో తెలంగాణ రాష్ట్ర ప్రతిష్ఠను పెంచే లక్ష్యంతో హైదరాబాద్ నగరానికి ఫార్ములా ఈ కారు రేసింగ్‌ను కేటీఆర్ తీసుకొస్తే.. ఆయనపై అక్రమ కేసులు పెట్టడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన తెలిపారు. ఈ అంశంపై చర్చకు పెడితేనే నిజానిజాలు ప్రజలకు తెలుస్తాయని పేర్కొన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఫార్ములా ఈ కారు రేసింగ్‌పై చర్చకు అనుమతించకపోవడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన తెలిపారు. ఈ క్రమంలోనే సభ నుంచి వాకౌట్ చేశారు.

### వచ్చే ఐదేళ్లలో ఈవీ రంగం

# వేగంగా అభివృద్ధి

మొదటి పేజీ తరువాయి

ఉద్యోగాల కల్పన కూడా ఎన్నో రెట్లు పెరుగుతుందని అంచనా వేశారు. భారత్‌లో ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలు ఇప్పటికీ ప్రారంభ దశలోనే ఉన్నాయి. మొత్తం వాహన విక్రయాలలో సింగిల్ డిజిట్ మార్కెట్ వాటాలు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్ %-% డిసెంబర్ మధ్య 18 లక్షలకు పైగా %జుఎ%లు రిజిస్టర్ అయినట్లు తెలిపారు. ఇది మొత్తం వాహనాల అమ్మకాలలో 10 శాతం కంటే చాలా తక్కువ. భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలు ఇప్పటికీ ప్రారంభ దశలోనే ఉన్నాయి, మొత్తం వాహన విక్రయాలలో సింగిల్ డిజిట్ మార్కెట్ వాటాతో ఉన్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ మరియు డిసెంబర్ మధ్య 18 లక్షలకు పైగా %జుఎ%లు రిజిస్టర్ అయ్యాయి, విభాగాల్లో మొత్తం వాహనాల అమ్మకాలలో 10 శాతం కంటే తక్కువ. కానీ 2030 నాటికి పరిస్థితి పూర్తిగా మారుతుందని మంత్రి అన్నారు. ఈవీ పర్యావరణ వ్యవస్థలో సుమారు 5 కోట్ల ఉద్యోగాలు లభిస్తాయని అంచనా వేశారు. ప్రస్తుతం రూ.4.50 లక్షల కోట్లుగా ఉన్న మార్కెట్ ఐదు రెట్లు పెరిగి 2023 నాటికి రూ.20 లక్షల కోట్ల మార్కెట్‌కు చేరుకుంటుందని, భవిష్యత్తులో భారత్ గ్లోబల్ ఈవీ హబ్‌గా మారాలనే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈవీల ఫైనాన్స్ మార్కెట్ పరిమాణం కూడా రూ.4 లక్షల కోట్లకు చేరొచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం ‘8వ క్యాటలిస్ట్ కాన్ఫరెన్స్ ఆన్ సస్టెయినబిలిటీ ఆఫ్ ఈవీ వెహికల్ ఇండస్ట్రీ- ఈవీఎక్స్‌పో 2024’ సమావేశంలో మంత్రి ఈ మేరకు వెల్లడించారు. రవాణా రంగం నుంచే 40 శాతం వాయు కాలుష్యం నమోదవుతోందని, అలాగే శిలాజ ఇంధనాల దిగుమతులు రూ.22 లక్షల కోట్ల స్థాయికి చేరినట్లు తెలిపారు. ఇది అతి పెద్ద ఆర్థిక సవాలుగా ఇది మారిందని వివరించారు. అందువల్లనే కేంద్ర ప్రభుత్వం హరిత ఇంధనంపై అధికంగా దృష్టి సారిస్తోందని, మొత్తం విద్యుత్‌లో 44 శాతం సౌర విద్యుత్ ఉండేలా ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. జల విద్యుత్, సౌర విద్యుత్, హరిత విద్యుత్ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు.

### మహిళల సంక్షేమం కోసమే

# చట్టాలు

మొదటి పేజీ తరువాయి

మిత్తల్ ధర్మాసనం గురువారం స్పష్టం చేసింది. భార్యను క్రూరంగా హింసించారని, వేధింపులకు గురిచేశారని, అత్యాచారం చేశారనే ఆరోపణలన్నింటినీ ప్యాకేజీగా కూర్చి నేర శిక్షాస్మృతిలోని సెక్షన్ల ప్రకారం భర్త, అతడి కుటుంబ సభ్యులపై కేసులు పెడుతున్నారని ధర్మానం పేర్కొంది. తీవ్ర మనస్పర్థలతో విడివిడిగా నివసిస్తున్న దంపతుల వైవాహిక బంధాన్ని రద్దు చేస్తూ ధర్మాసనం పలు వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులో భార్యకు శాశ్వత భరణం కింద రూ.12 కోట్లను నెలలోగా చెల్లించాలని భర్తను ఆదేశించింది. అతడిపై నమోదైన క్రిమినల్ కేసులను కొట్టివేసింది. భార్య తరఫున గట్టిగా బేరసారాలు చేసేందుకు భర్త, అతని కుటుంబ సభ్యులపై తీవ్రమైన నేరారోపణలు చేయటం కూడా పరిపాటిగా మారిందని ధర్మాసనం ఆక్షేపించింది. ఈ డిమాండ్లలో అత్యధికంగా ఆర్థికపరమైనవే ఉంటున్నాయని ధర్మాసనం తెలిపింది. గృహ హింస ఫిర్యాదులతో రంగంలోకి దిగే పోలీసులు కూడా భర్త తరఫు బంధువుల్లో వృద్ధులను, అనారోగ్యంతో ఉన్నవారిని కూడా అరెస్టు చేసి బెయిల్ రాకుండా చేస్తున్నారని, ఈ ఘటనలన్నీ గొలుసుకట్టు మాదిరిగా ఉంటాయని పేర్కొంది. తన భర్తకు రూ.5 వేల కోట్ల ఆస్తులున్నాయని, అతడి తొలి భార్యకు రూ.500 కోట్లను భరణంగా ఇచ్చారు కనుక తనకూ అదే స్థాయిలో చెల్లించాలన్న పిటిషనర్ వాదనలను ధర్మాసనం తోసిపుచ్చింది. కుటుంబ కోర్టు నిర్ణయించిన రూ.12 కోట్ల భరణాన్ని ఖరారు చేసింది. విడాకులు తీసుకున్న తర్వాత మాజీ భర్తకు వ్యాపారంలో నష్టాలు వచ్చి దివాలా తీస్తే మాజీ భార్య వచ్చి ఆ కష్టాల్లో ఏమైనా భాగం పంచుకుంటుందా? అని ధర్మాసనం ప్రశ్నించింది.

## రాష్ట్రంలోనే మొదటి సారిగా పైలెట్ పద్ధతిన గ్రామీణ మహిళలను

# ఆర్థికంగా బలోపేతం చేసేందుకు

### ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా సోలార్ బ్యాటరీలతో రినివబుల్ ఎనర్జీ ఉత్పత్తి చేసేందుకు కృషి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నల్గొండ డిసెంబర్ 20**

రాష్ట్రంలోనే మొదటి సారిగా పైలెట్ పద్ధతిన గ్రామీణ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఉద్దేశించి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా సోలార్ బ్యాటరీలతో రినివబుల్ ఎనర్జీ ఉత్పత్తి చేసేందుకు నల్గొండ జిల్లా, కట్టంగూరు మండలం, ఐటి పాముల గ్రామానికి చెందిన 50 మంది స్వయం సహాయక సంఘాల మహిళలతో సోలార్ పవర్ బ్యాటరీలు ఏర్పాటు చేయిస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. శుక్రవారం అయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్లో నల్గొండ జిల్లా, కట్టంగూరు మండలం, ఐటిపాములకు చెందిన 50 మంది స్వయం సహాయక సంఘాలలోని మహిళలకు ఇందిరా మహిళ స్వశక్తి కింద ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఒక్కొక్కరికి లక్ష రూపాయల విలువ చేసే సోలార్ బ్యాటరీల ఏర్పాటు కు 50 మందికి, 50 లక్షల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఈ కార్యక్రమం బాగా ఉపయోగ పడుతుందని, దీనికోసం ప్రత్యేకించి మహిళలు పనిచేయాల్సిన అవసరం లేదని, వారి పని వారు చేసుకుంటూనే నెలకు అదనంగా ఆదాయం పొందవచ్చు. అని అన్నారు. భూమి లేని నిరుపేదలు కుటుంబాలకు తోడుగా ఉండేందుకు నెలకు 3 నుండి 4 వేల రూపాయల ఆదాయం వచ్చే విధంగా స్వబ్యాగ్స్ ల్యాబ్ సహకారంతో సోలార్ బ్యాటరీ ఎనర్జీ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా ఇలాంటి కార్యక్రమాన్నీ నల్గొండ జిల్లాలో చేపట్టడం జరిగిందని, ఈ కార్యక్రమం ద్వారా కుటుంబాలకు చేదోడు, వాదోడుగా మహిళలు నిలుస్తారని, అంతేకాక ఆర్థికంగా బలపడతారని తెలిపారు. మహిళలు ఈ సోలార్ బ్యాటరీల ఏర్పాటు వల్ల ఎలాంటి అదనపు పని చేయాల్సిన అవసరం లేదని, వారి పని వారు చూసుకుంటూనే ఈ బ్యాటరీ ద్వారా ఆదాయం పొంద పొందవచ్చు అని తెలిపారు. స్వభాగ్స్ ల్యాబ్ ప్రైవేట్ లిమిటెడ్ ఖాళీ బ్యాటరీలను ఇంటిదగ్గర ఉంచి వెళ్ళడంజరుగుతుందని ,బ్యాటరీఛార్జింగ్ తో నిండిన తర్వాత వారే వచ్చి తీసుకువెళ్తారని, ఒక యూనిట్ పవర్ ను 16 రూపాయలకు స్వ బ్యాగ్స్ ల్యాబ్ కంపనినే తీసుకుంటుందని, ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. పైలెట్ పద్ధతిన ప్రారంభిస్తున్న ఈ ప్రాజక్టు విజయవంతం అయితే రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల మహిళలు ముందుకు వచ్చి ఇలాంటివి ఏర్పాటు చేసుకుని అదనపు ఆదాయం పొందడం ద్వారా కుటుంబాలకు చేదోడు వాదోడుగా నిలబడవచ్చని అన్నారు. తెలంగాణలోని అన్ని జిల్లాల్లో ఇలాంటి కార్యక్రమాలను ప్రారంభిస్తే భవిష్యత్తులో మహిళలు ఆర్థికంగా బలపడే అవకాశం ఉంటుందని, ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ మాట్లాడుతూ ఇప్పటి వరకు తెలంగాణలో ఏ జిల్లాలో జరగని విధంగా ఈ కార్యక్రమాన్ని నల్గొండ జిల్లాలో చేపట్టడం జరిగిందని , ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో ఐటిపాములలో 50 మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు సోలార్ ఎనర్జీ బ్యాటరీలను ఏర్పాటు చేసుకునేందుకు 50 లక్షల రూపాయల చెక్కులను ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ బ్యాటరీలను మహిళలు జాగ్రత్తగా చూసుకుంటే సరిపోతుందని, ఒక బ్యాటరీ కి 2000 లైఫ్ సైకిల్స్ ఉంటాయని, ఒకసారి బ్యాటరీ నిండితే







2000 సార్లు చార్జింగ్ చేసుకోవచ్చని, అందుకు సరిపడా పరికరాలను స్వబ్యాగ్స్ ల్యాబ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సరఫరా చేస్తారని తెలిపారు. బ్యాటరీ చార్జ్ అయిన తర్వాత కంపెనీ ప్రతినిధులు తీసుకువెళ్లి మళ్లి చార్జింగ్ స్టేషన్ నుండి ఇంటి దగ్గరకు వచ్చి ఏర్పాటు చేయడం జరుగుతుందని, దీని ద్వారా నెలకు 3 నుండి 4000 రూపాయలు ఆదాయాన్ని మహిళలు పొందవచ్చు అని, ఈ ప్రాజెక్టును సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయాలని ఆమె మహిళలకు పిలుపునిచ్చారు. ఈ ప్రాజెక్టులో సహకరించేందుకుగాను జిల్లా యంత్రాంగం తరపున జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ ను, వ్యవసాయ శాఖ జేడిని నోడల్ అధికారులుగా నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. స్వబ్యాగ్స్ ల్యాబ్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో సుధాకర్ మాట్లాడుతూ వాతావరణంలో మార్పులు తదితర అంశాలను దృష్టిలో ఉంచుకొని రైతులకు నూతన విషయాలలో గ్రామీణ ప్రాంత రైతులు, మహిళలకు కొత్త విషయాలలో సేవలందించే విషయంపై 2021 లో స్వ బ్యాగ్స్ ల్యాబ్ స్టార్ట్ అప్ కంపెనీని ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతీక్ ఫౌండేషన్ సహకారంతో మహిళలకు సాధికారత కల్పించే విధంగా సోలార్ బ్యాటరీ రినివబుల్ ఎనర్జీని ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. సత్య సోలార్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ జక్కుల సత్యనారాయణ మాట్లాడుతూ సోలార్ ఎనర్జీకి చాలా భవిష్యత్తు ఉందని ,2016లో సోలార్ ఎనర్జీ పై అంతా అవగాహన ఉండేది కాదని, ఇప్పుడు ప్రతి జిల్లాలో 50 వరకు సోలార్ ఎనర్జీ యూనిట్లు పనిచేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ ,జిల్లా పరిశ్రమల మేనేజర్ కోటేశ్వరరావు, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్,ఆర్ డి ఓ అశోక్ రెడ్డి, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ హైకోర్టు లో కేటీఆర్‌కు బిగ్ షాక్

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్ డిసెంబర్ 20**

ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసుపై హైకోర్టును కేటీఆర్ ఆశ్రయించారు. శుక్రవారం ఉదయం హైకోర్టులో కేటీఆర్ లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. కేటీఆర్ లంచ్ మోషన్ పిటిషన్‌ను అనుమతించాలని ధర్మాసనాన్ని ఆయన తరుపున న్యాయ వాది గండ్ర మోహన్ రావు కోరారు. అయితే కేటీఆర్ లంచ్ మోషన్ పిటిషన్‌ను హైకోర్టు నిరాకరించింది. అసెంబ్లీలో ఏం జరిగింది.. చెప్పు చూపించింది ఎవరు మధ్యాహ్నం మరోసారి... కాగా.. ఫార్ములా ఈకార్ రేసుపై హైకోర్టులో కేటీఆర్ తరపు న్యాయవాది లంచ్ మోషన్ పిటిషన్‌ను మెన్షన్ చేశారు. అయితే జస్టిస్ లక్ష్మణ్ సెలవులో ఉండటంతో మరో బెంచ్‌లో మెన్షన్ చేశారు. సింగిల్ బెంచ్ జస్టిస్ శ్రవణ్ దగ్గరకు వెళ్లగా.. ఈ బెంచ్‌లో క్వాష్ పిటిషన్ విచారించడానికి అనుమతి లేదని ఏసీబీ కౌన్సిల్ తెలిపింది. దీంతో చీఫ్ కోర్టులో లంచ్ మోషన్‌ను కేటీఆర్ న్యాయవాదులు మెన్షన్ చేశారు. లంచ్ మోషన్‌పై నిర్ణయం తీసుకోవాలని రిజిస్ట్రీకి హైకోర్టు ఆదేశించారు. దీంతో ఈ పిటిషన్‌పై మధ్యాహ్నం 2:30 గంటలకు హైకోర్టులో విచారణ ఉండే అవకాశం ఉంది. లీగల్‌గా ఎదుర్కుంటాం: కేటీఆర్ఫార్ములా ఈరేస్ కేసుపై కేటీఆర్ స్పందిస్తూ.. ఫార్ములా ఈ కార్ రేస్ కేసు నిలువదని.. ఇందులో అర పైసా కూడా అవినీతి లేదన్నారు. అయినా కేసు పెట్టి ముందుకే వెళితే లీగల్‌గా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు లీజ్‌కు టీవోటీ విధానంలో టెండర్లు పిలిచామని.. దానికి అత్యుత్తమ బిడ్లు వచ్చాయన్నారు. దాని నుంచి వచ్చిన రూ.7400 కోట్లను రైతు రుణమాఫీకి వాడామన్నారు. రైతులకు మేలు చేయాలనే ఆలోచనతో టెండర్లు పిలిచింది వాస్తవమన్నారు. కుంభకోణం అయితే టెండర్ ఎందుకు రద్దు చేయడం లేదని ప్రశ్నించారు. "ముందు టెండర్ రద్దు చేయి. సిట్టింగ్ జడ్జితో లేదా రిటైర్డ్ జడ్జితో విచారణ జరిపించు. కానీ నీ చేతిలో ఉండే సిట్‌తో విచారణ చేస్తే ఎలా న్యాయం జరుగుతుంది. కోకాపేట భూముల వేలం కూడా రద్దు చెయి" అంటూ కేటీఆర్ డిమాండ్ చేశారు. కేటీఆర్‌పై కేసు నమోదు.. ఫార్ములా ఈరేస్ కారు కేసులో కేటీఆర్‌పై ఏసీబీ కేసు నమోదు చేయడం రాష్ట్ర వ్యాప్తంగా పెనుసంచలనంగా మారింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన ఈ రేస్ కారుకు సంబంధించి నిధుల దుర్వినియోగం జరిగిదంటూ గుర్తించిన కాంగ్రెస్ సర్కార్ విచారణకు ఆదేశించింది. ఈ మేరకు ఏసీబీకి సీఎస్ లేఖ రాసింది. వెంటనే రంగంలోకి దిగిన ఏసీబీ ఈకార్ రేస్‌కు సంబంధించి క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం అవకతవకలు జరిగినట్లు నిర్ధారించింది. వెంటనే ఈ కార్ కేసుకు సంబంధించి ముగ్గురిపై కేసు



నమోదుచేసింది. ఏ1గా అప్పటి మంత్రి కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అరవింద్ కుమార్, ఏ3గా ప్రైవేట్ కంపెనీ సీఈవోను చేర్చుతూ ఏసీబీ ఎఫ్ఐఆర్ నమోదు చేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఏ క్షణమైనా కేటీఆర్ అరెస్ట్ ఖాయమనే ప్రచారం జోరుగా సాగుతోంది. ముందుకు వారికి నోటీసులు ఇచ్చిన అనంతరం ఏసీబీ విచారించే అవకాశం ఉంది. అయితే కేటీఆర్‌పై ఏసీబీ కేసు నమోదు చేయడాన్ని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. కక్షతపూరితంగా కేసు నమోదు చేశారని గులాబీ పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. ఈరోజు తెలంగాణ అసెంబ్లీని ఇదే అంశం కుదిపేసింది. ఈరేస్‌పై చర్చ జరపాల్సిందే అని బీఆర్ఎస్ నేతలు పట్టుబట్టారు. కేటీఆర్ సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. సభలో చర్చకు బీఆర్ఎస్ సభ్యులు పట్టుబట్టడంతో కాసేపు గందరగోళ పరిస్థితి నెలకొంది. స్పీకర్ పోడియం వద్దకు దూసుకెళ్లేందుకు బీఆర్ఎస్ సభ్యులు యత్నించారు. వారిని మార్షల్స్ అడ్డుకున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల మధ్య తోపులాట చోటు చేసుకుంది. ఒకరిపై ఒకరు బాటిల్స్, పేపర్స్ విసుకోవడంతో సభలో కాసేపు రణరంగంగా మారిపోయింది. దీంతో స్పీకర్ సభను కాసేపు వాయిదా వేశారు. మరోవైపు ఈరేస్ కేసుతో బీజేపీకి ఎలాంటి సంబంధం లేదని.. కావాలనే తమపై ఆరోపణలు చేస్తున్నారని కమలం నేతలు చెబుతున్నారు. మొత్తానికి కేటీఆర్‌పై ఏసీబీ కేసు నమోదు చేయడంతో తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠను రేపుతోంది

## గాంధి భవన్ లోజగ్గారెడ్డి కామెంట్స్

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 20**

అమిత్ షా కి రాహుల్ గాంధీ కి తేడా ఉంది రాహుల్ గాంధీ రోజు దేవుడిని మొక్కుతారు కానీ పబ్లిసిటీ చేసుకోరు బీజేపీ వాళ్లు దేవుణ్ణి మొక్కి పబ్లిసిటీ చేసుకుంటారు అంబేద్కర్ రాజ్యాంగం అంటే దేశ ప్రజలకు ఒక ధైర్యం ఒక కవచం అంబేద్కర్ రాజ్యాంగం వల్లనే మోడీ అయినా అమిత్ షా అయినా పదవులు అనుభవిస్తున్నారు.అంబేద్కర్ కు రాజ్యాంగ నిర్మాణానికి ప్రోత్సహించింది ఇచ్చింది జవరహర్ లాల్ నెహ్రూ దాన్ని కాపాడడానికి అహర్నిశలు కృషి చేస్తున్నది నెహ్రూ ముని మనవడు రాహుల్ గాంధీ దేశ ప్రజలు ఈరోజు ప్రశాంతంగా జీవిస్తున్నారు అంటే అంబేద్కర్ రాజ్యాంగ ఫలితమే అది మార్చాలని బిజెపి ప్రయత్నం చేస్తుంది అందుకే రాహుల్ గాంధీ రాజ్యాంగ పరిరక్షణకు పోరాటం చేస్తున్నారు దేశ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.రాజకీయ కుట్ర చేసి రాహుల్ గాంధీనీ గత సంవత్సారం పార్లమెంట్ లో ఉండకుండా కుట్రలు చేశారు.ఇప్పుడు కూడా రాహుల్ గాంధీ నీ పార్లమెంట్ కి రాకుండా దాడి చేసి అడ్డుకుంటున్నారు.అయిన అంబేద్కర్ నీ అవమానించిన అమీత్ షా క్షమాపణ చెప్పే వరకు రాహుల్ గాంధీ పోరాటం ఆపడు రాహుల్ గాంధీ ఏ పిలుపు నిచ్చిన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సిద్ధంగ ఉన్నాము అని అన్నారు




## కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీలో దళిత నేతలకు అవమాన ..

### సంజీవరావు ఆగ్రహం

**తెలంగాణ తెలుగు వెలుగు కూకట్పల్లి**



కూకట్పల్లి నియోజకవర్గంలో సమావేశాలు జరిగినప్పుడు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ దళిత నేతలను అవమానపరుస్తూ వేదికలపైకి పిలవడం లేదని కాంగ్రెస్ పార్టీ నాయకుడు సంజీవరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులు అంటే చిన్న చూపా అంటు మండిపడ్డారు. %హ్రాష్ట్రవ%'%ం% చూసినా దళితుల పట్ల చిన్నచూపు చూస్తున్నారని విమర్శించారు. ఇదే పరిస్థితి ఉంటే రాబోయే రోజుల్లో కూకట్పల్లి నియోజకవర్గంలో దళితులను ఐక్యం చేసి తగిన గుణపాఠం చెబుతామని మండిపడ్డారు. వేదికల పైన అగ్రనేతలే ముందు భాగంలో కూర్చుని పెడుతున్నారని ఎక్కడ కూడా ఫోటో కాల్ పాటించడం లేదన్నారు. వారి హంకారానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. కూకట్పల్లి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ఇలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకుంటే మంచిదని హితువు పలికారు. ఇలాంటి పొరపాట్లు మరోసారి జరిగితే తామేమిటో నిరూపిస్తామనరు

## ప్రభుత్వానికి అవగహన లేకపోవడం వల్లే ఫార్ముల ఈ-రేస్ కేసు

### రావుల శ్రీధర్ రెడ్డి

**సంగారెడ్డి జిల్లాతెలుగు వెలుగు ప్రతినిధి**

సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ నేత రావుల శ్రీధర్ రెడ్డి గారి మీడియా సమావేశం... రావుల శ్రీధర్ రెడ్డి గారి కామెంట్స్ ...కేటీఆర్ ను ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే అక్రమ కేసులు నమోదు చేసి నిందితునిగా చూపాలని ప్రభుత్వం కుట్ర చేస్తుంది ...ప్రజా జీవితంలో ఉన్నవారికి కేసులు ముఖ్యం కాదు .. ప్రజలకు వాస్తవాలు తెలువలన్నది ముఖ్య ఉద్దేశం... ఫార్ములా ఈ రేసులో ఎలాంటి అవినీతి జరగలేదు... %ఖీజూా% సంస్థ చెప్పింది రూ.55 కోట్లు ఇచ్చినట్లు...అప్పుడు ఈ ప్రభుత్వం వెనకకి పోయింది ... సంస్థనే మాకు డబ్బులు ముట్టినై అని చెప్పిన తరువాత ఇంకా అవినీతి ఎక్కడ ఉంది...?ఫార్ములా ఈ రేసుపై అసెంబ్లీ లో చర్చ పెట్టాలని డిమాండ్ చేస్తే ఎందుకు పెట్టడం లేదు .. చేతనైతే చర్చ పెట్టాలి...ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా కేటీఆర్ గారిని ఫార్ములా ఈ రేస్ కేసులో ఇరికించడానికి కుట్ర చేస్తుంది... ఈ కేసును న్యాయపరంగా ఎదుర్కొంటాం ...రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంతో కేటీఆర్ పై కుట్ర సాధించి ఆయనపై అక్రమ కేసులు పెట్టాలని రేవంత్ సర్కార్ ప్రయత్నిస్తుంది...కాంగ్రెస్ విష ప్రచారాలను మానుకోవాలి... ప్రభుత్వంపై వ్యతిరేకత రావటంతో ప్రజలను డైవర్ట్ చేయాలనే బిఆర్ఎస్ నేతలపై అక్రమ కేసులు పెడుతున్నారు...రాష్ట్ర మంత్రులే సిఐడి ఆఫీసర్లు, పోలీసుల ప్రవర్తిస్తున్నారు... ప్రభుత్వానికి అవగాహన లేకపోవడం వల్లే ఫార్ములా ఈ రేసు పై అక్రమ కేసులు...కేటీఆర్ ను నిందితునిగా తప్పు చేసిన వాడిగా చూపేందుకే ఇలాంటి తప్పుడు కేసులు.. ఈ మీడియా సమావేశంలో మాజీ సిడీసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, జైపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్, కార్యదర్శి నర్సింలు, డాక్టర్ శ్రీహరి, విజేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, జీవి శ్రీనివాస్, మల్ల గౌడ్, ఎర్రోళ్ల చిన్న, పరశురాం నాయక్ పాల్గొన్నారు...





## జూలైవాడ ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి స్టడీ మెటీరియల్ ఉచితంగా పంపిణి. హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ,

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

వరంగల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల జూలైవాడలో శుక్రవారం 10వ తరగతి విద్యార్థులకు 20వేల రూపాయల విలువైన స్టడీ మెటీరియల్ మరియు ఒకటి నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థులకు రెండువందల ఎక్కాల పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు రామకృష్ణారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## నూతన గృహప్రవేశ కార్యక్రమం లో పాల్గొన్నా

### డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 20**

నారాయణఖేడ్ నియోజకవర్గం మనూర్ మండల పరిధిలోని తుమ్నూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి నూతన గృహప్రవేశం వేడుకలో పాల్గొన్న పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి ముందుగా రాంరెడ్డి కుటుంబ సభ్యులకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.వారితో నాయకులు బ్రహ్మానందరెడ్డి మాజీ సర్పంచ్. విష్ణువర్ధన్ రెడ్డి. ప్రతాప్ రెడ్డి గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# అంబేద్కర్ ను అవమానించడం దేశద్రోహమే: అంజయ్య

**తెలుగు వెలుగు ప్రతినిధి**



కూసుమంచి:రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి మీద కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అవమానించడం బిజెపి అహంకార ధోరణికి పరాకాష్ట అని కూసుమంచి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య పేర్కొన్నారు. ఇలాంటి వ్యాఖ్యలను దేశం మరిచిపోదు, సహించదని, వెంటనే బేషరతుగా దేశ ప్రజలందరికీ అమిత్ షా క్షమాపణలు చెప్పాలని పెంద్ర అంజయ్య డిమాండ్ చేశారు.అంబేద్కర్ గారిని అవమానించిన తీరుపై పార్లమెంట్ ఆవరణంలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారు శాంతియుత మార్గంలో నిరసన తెలుపుతున్న క్రమంలో కొందరు బిజెపి ఎంపీలు పార్లమెంట్ భవనంలోకి రాహుల్ గాంధీ గారిని రానివ్వకుండా, భౌతిక దాడి చేయడం, బెదిరింపులకు పాల్పడడం మంచి పద్ధతే నా..? అని ప్రశ్నించారు. ఇది ముమ్మాటికి సహించని చర్య అని, బిజెపి ఎంపీలు రౌడీలు మాదిరిగా ప్రవర్తించడం మంచి పద్ధతి కాదని, ఇది ప్రజాస్వామ్యానికి చీకటి రోజులని పెంద్ర అంజయ్య అభిప్రాయపడ్డారు.అంబేద్కర్ గారి కీర్తి ప్రతిష్టలు కాపాడడం కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఇలాంటి ఎన్ని అవమానాలు అయినా భరించడానికి రాహుల్ గాంధీ గారు సిద్ధమని అన్నారు.

# అమిత్ షా వెంటనే క్షమాపణలు చెప్పాలి.(సిపిఎం పార్టీ డిమాండ్)

## మండల కేంద్రంలో,అమిత్ షా దిష్టిబొమ్మ దహనం.

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా రాజ్యసభలో అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలకు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు), తీవ్రంగా ఖండిస్తూ శుక్రవారం వరంగల్ జిల్లా చేన్నరావుపేట మండల కేంద్రంలో అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పరికి మధుకర్ మాట్లాడుతూ పార్లమెంటు సమావేశాల్లో భారత రాజ్యాంగంపై జరుగుతున్న చర్చ సందర్భంగా అంబేద్కర్ అనే పేరుకు బదులు ఏదైనా దేవుని పేరు ఆస్వాదిస్తే మీకు పుణ్యమైనా కలుగుతుందని స్వర్గానికి వెళ్తారని అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను వెంటనే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు ఆర్ఎస్ఎస్ మనువాద సిద్ధాంతాన్ని మనసులో పెట్టుకొని ఎన్నికల సందర్భాల్లో అంబేద్కర్ సిద్ధాంతాలను పొగడడం బహుజనుల ఓట్ల కోసమే తప్ప దళిత బహుజనుల మీద ప్రేమతో కాదని ఆవేదన వ్యక్తం అనంతరం తెలంగాణ అంబేద్కర్ సంఘం నియోజకవర్గ ఇన్చార్జ్ , ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు జన్ను రవి మాట్లాడుతూ దళిత బలహీన వర్గాలు రాజ్యాధికారానికి దూరమవుతున్నారని లక్ష్యంతో గొప్ప మేధావి మహానుభావుడైన అంబేద్కర్ ఓటు హక్కుతో ప్రజాస్వామ్యంలో ప్రజలకు హక్కులు ఆత్మగౌరం రిజర్వేషన్ వర్తించే విధంగా రాజ్యాంగాన్ని నిర్మించాడని తెలిపారు . మన భారత దేశంలో జాతి, కులం, మతం వర్గం వివిధ భాషల వర్గాల ప్రజలు నివసిస్తున్నారంటే అది బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ మే మన దేశానికి వెన్నెముక అని అలాంటి బాబా సాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వాక్యాలు చేయడం దేశాన్ని కించపరచడమేనని ఆవేదన చెందారు. ఈ అంశంపై భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మౌనం విడాలని పేర్కొన్నారు.దేశ ప్రజలకు హెూంమంత్రి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున పోరాటాలు ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నెక్కొండ ఏరియా కమిటీ సభ్యులు ఏనుగుతల నరేష్,జన్ను రమేష్,ఐలయ్య అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ నాయకులు జన్ను రవి,కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్షులు ఎండి బాష్మియా, నాయకులు తాటికాయల మధు, చిలపాక ప్రవీణ్, కుక్కల నవీన్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ అరెస్టులను ఖండించండి.

## బి ఆర్ టి యు. జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు.

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

వరంగల్ జిల్లా నర్సంపేట ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని శాంతియుతంగా నిరసన తెలుపడానికి పిలుపునిస్తే పోలీసులు ఆటో యూనియన్ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బి ఆర్ టి యు.జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు.అరెస్టుకు గురైన నవ తెలంగాణ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు కందికొండ శ్రీను గౌరవ సలహాదారులు పేడం వెంకటేశ్వర్లు, మాదన్నపేట అడ్డా అధ్యక్షుడు నరసయ్య, కరుణాకర్, సాయి, ప్రేమలను విడుదల చేయాలని పోలీస్ స్టేషన్ లో ఉన్న వారిని బి ఆర్ టి యు. జిల్లా అధ్యక్షుడు యువరాజు, హమాలీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ పరమార్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మార్పు వస్తుందని మోసపోయారని మహాలక్ష్మి పథకంతో ఆటో కార్మికులు రోడ్డున పడ్డారని రేవంత్ ప్రభుత్వం వచ్చిన సంవత్సర కాలంలో 28 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యకు పాల్పడ్డారని వారిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ, మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఆటో కార్మికులకు జీవన భృతి కింద 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పి మాట తప్పిందని చనిపోయిన కార్మిక కుటుంబాలకు 50 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని ప్రతి ఆటో డ్రైవర్ కు నెలకు 12 వేల రూపాయల జీవనభృతి కల్పించాలని కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే లేబర్ శాఖ నుండి 5 లక్షల ఎక్స్గ్రేషియా గత ప్రభుత్వంలో ఉండేదని కార్మికుని కాంట్రిబ్యూషన్ లేకుండానే ప్రభుత్వమే అట్టి డబ్బు ఇన్సూరెన్స్ కు చెల్లించి డ్రైవర్ కుటుంబానికి అండగా నిలబడ్డదని ఈ ప్రభుత్వం వచ్చాక ప్రభుత్వం నుండి కట్టాల్సిన కాంట్రిబ్యూషన్ ఇప్పటివరకు చెల్లించలేదని అన్నారు పై సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన వ్యక్తం చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి ప్రయత్నిస్తుంటే అరెస్టులు చేయడం సరికాదని అన్నారు.



# శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న

## బోయిన వేణు..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

నేలకొండపల్లి మండలం బొదులబండ గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్ మీసా. శ్రీదేవి గారి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు... పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు,నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడవల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు...



# హెూం మంత్రి రాజీనామా చేయాలని దిష్టిబొమ్మ దగ్ధం.

**తెలుగు వెలుగు ప్రతినిధి**

దేశానికి హెూం మంత్రి గా వున్న వ్యక్తి ఎటువంటి సిగ్గు శరం లేకుండా దేశ రాజ్యాంగాన్ని తయారు చేసిన మహనీయుడు డాక్టర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం దేశ ప్రతిష్టను పరువు తీయడమే అని %జూవీ% పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తీవ్రంగా %దీబ్రీ% కేంద్ర ప్రభుత్వ విధానాలపై విమర్శలు చేశారు. శుక్రవారం పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుంచి సరితా క్లీనిక్ సెంటర్ వరుకు ర్యాలీ నిర్వహించి హెూం మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను సరితా క్లీనిక్ సెంటర్ లో దగ్ధం చేశారు . ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ రాజ్యాంగం 75వ వార్షికోత్సవం సందర్భంగా రాజ్యసభలో జరిగిన చర్చలో అమిత్ షా.. అంబేద్కర్ ను కించపరిచేలా చేసిన వాఖ్యలు దేశవ్యాప్తంగా ప్రజల మనోభావాలను అవమానించేలా వున్నాయి అని విమర్శించారు. ఆయన తన మనువాద దృక్పథాన్ని బయట పెట్టారు అని విమర్శించారు మోడీ కూడా అమిత్ షా ను సమర్థించడం తీవ్ర అన్యాయం అని ఆరోపించారు. అమిత్ షా కు కేంద్ర హెూంశాఖ మంత్రి గా వుండే హక్కు లేదు అని వెంటనే రాజీనామా చేయాలని అని డిమాండ్ చేశారు. రాజీనామా చేసే వరుకు ఖమ్మం జిల్లాలో పెద్ద ఎత్తున అఖిల పక్షం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ సెక్రటరీ వై విక్రమ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, జిల్లా నాయకులు బుగ్గవీటి సరళ, టి నాగరాజు తదితరులు పాల్గొన్నారు



# అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొన్న

## మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 20**

నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రావు పాటిల్ గారి ఇంటిలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమానికి హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు గ్రామ గ్రామ పార్టీ అధ్యక్షుడు యాదవరావు పటేల్ స్వామి, ఎం బి ఆర్ యువసేన తాలూకా అధ్యక్షులు కిరణ్ రావు పాటిల్ స్వామి,సంగమేశ్వర్ స్వామి, నారాయణ సేటు, భూమయ్య, శంకర్ స్వామి, నరసింహులు స్వామి, చంద్రకాంత్ స్వామి, అనిల్ స్వామి రవీందర్ రెడ్డి స్వామి తదితరులు ఉన్నారు.





# బాలనగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణుల సమావేశం...

**తెలుగు వెలుగు ప్రతినిధి, కూకట్పల్లి**

శుక్రవారం రోజున బాలనగర్ పార్టీ కార్యాలయంలో కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో కూకట్పల్లి , నియోజకవర్గ బ్లాక్ అధ్యక్షులు, అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షురాలు మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఇందులో ప్రధానమైన అంశాలలో ఇందిరమ్మ ఇంటి పరిశీలన, పార్టీ వ్యవహారాలు, ప్రతి బూత్ నుండి పోలింగ్ మెంబర్లను తీసుకోవడం లాంటి విషయాలపై చర్చించారు.అదే విధంగా కూకట్పల్లి నియోజకవర్గం లో ఉన్నటువంటి క్రైస్తవ సోదరులకు ప్రభుత్వం ఇచ్చే సహాయ సహకారాలను అందచేయడానికి సిఫారసు చేయడం జరిగింది. అలాగే ముఖ్యమంత్రి మీటింగ్ కు సంబంధించిన ఎంట్రీ పాసులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు, అధ్యక్షురాలు ,డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాలు, పాస్టర్స్, మరియు క్రైస్తవ సోదరులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇంటి సర్వే చేస్తున్న గోపాల్,

**తెలుగు వెలుగు వికారాబాద్ జిల్లా డిసెంబర్ :20: బంట్వారం**

బంట్వారం గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే, గ్రామంలో ప్రతి ఇంటికి తిరిగి ఇల్లు లేని నిజమైన పేద ప్రజలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే విధంగా కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు దోరేటి సుధాకర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి గోపాల్, శుక్రవారం రోజు సర్వే చేయడం జరిగింది.సర్వే కొనసాగుతుంది. ఇప్పటికే ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి అధికారులు వారి ఇళ్ల వద్దకు వెళ్లి సర్వే నిర్వహిస్తున్నారు. సర్వేకు ఒకరోజు ముందే దరఖాస్తుదారులకు సమాచారం ఇచ్చి ఆ తరువాత సర్వే కొనసాగిస్తున్నారు.ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారుల సర్వేలో అధికారులను పరుగులు పెట్టిస్తున్న రేవంత్ సర్కార్ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే పనిలో పడింది. ఈ క్రమంలో తెలంగాణలో ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు ఇచ్చే ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేసేందుకు రంగంలోకి దిగింది. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు గుర్తింపు కోసం సర్వే కొనసాగుతుంది.



# బిఆర్ఎస్ పార్టీ కార్యాకర్త కుటుంబానికి

## మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి పరామర్శ

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి డిసెంబర్ 20**

నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలపరిధిలోని నాగూర్ (బి ) గ్రామానికి చెందిన ఉప్పరి మారుతి అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ ఎంపీపీ వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ సిద్దు, నాయకులు మారుతి, రాజప్ప, బసప్ప, బసవరాజ్, మల్లేష్, కాశీనాథ్ తదితరులు ఉన్నారు.



# వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి డిసెంబర్ 20**

నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలం పరిధిలోని తుర్కవడగావ్ గ్రామానికి చెందిన జగన్నాథరావు కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ ఎంపీపీ వెంకట్ రెడ్డి,బసవరాజ్ పాటిల్, మాజీ సర్పంచ్ సిద్దు,మాజీ ఉపసర్పంచ్ పండరి, రాజప్ప, గంగు పటేల్, తదితరులు ఉన్నారు



# ఈనెల 25 తారీకు లోపు భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**శ్రీ కొమరవెల్లి మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవము సందర్భంగా జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు**

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి

కళ్యాణోత్సవం సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందిలిఈనెల 29న శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం మరి జనవరి 9 నుండి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈరోజు జిల్లా కలెక్టర్ మను చౌదరి, పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ మరియు జిల్లా అధికారులతో కలిసి కళ్యాణం జరిగే తోట బావి, విఐపి దర్శనము, శీఘ్రదర్శనము,సాధారణ దర్శనము వీఐపీ పార్కింగ్, జనరల్ పార్కింగ్,బస్టాండ్,ఎల్లమ్మ టెంపుల్, నూతనంగా నిర్మిస్తున్న 50 గదుల సత్రాన్ని నూతనంగా నిర్మిస్తున్న క్యూ కాంప్లెక్స్ భవనాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.,చేర్యాల, హైదరాబాద్, కరీంనగర్ సిద్దిపేట, బస్సులు ఆటోలు వెళ్లే రూట్ లను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మను చౌదరి గారు మాట్లాడుతూలి స్వామివారి కళ్యాణం జరిగే తోటబావి వద్ద విఐపి దర్శనము సాధారణ దర్శనం గురించి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, బారికెట్లు పటిష్టంగా ఏర్పాటు చేయాలని కళ్యాణం జరిగే ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను ప్రతిరోజు పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ వారు లైటింగ్ గురించి అన్ని ఏర్పాట్లు చూసుకోవాలని లైటింగ్ విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవద్దని ప్రజలకు ఇబ్బంది కలిగించే ట్రాన్స్ఫారంకు చుట్టూ ఫినిషింగ్ ఏర్పాటు చేయాలని ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ అధికారులకు సూచించారు. ఫైర్ సేఫ్టీ గురించి షాప్ యజమానులకు అవగాహన కల్పించాలని రాబోవు మూడు నెలలు బ్రహ్మోత్సవాలు జరుగుతాయి కాబట్టి అందరూ అప్రమత్తంగా ఉండాలి విఐపి పార్కింగ్లో తగు ఏర్పాటు చేయాలి ఫైర్ డిపార్ట్మెంట్ అధికారులు ఫైర్ సేఫ్టీ మెజర్స్ తీసుకొని ఎలాంటి సంఘటనలు జరగకుండా చూసుకోవాలి తెలిపారు షాప్స్ ముందర దుకాణాలు పెట్టి వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా పెయింటింగ్ వేయించాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. సూచించారు వచ్చే భక్తులకు మంచినీటి సౌకర్యం 24%శ%7 కల్పించాలని ఆర్డబ్ల్యూ అధికారులకు సూచించారు. టెంపుల్ కు ఇరువైపులా స్టాప్ గేట్స్ ఏర్పాటు చేయాలని టెంపుల్ ఈఓకు సూచించారు. వచ్చే భక్తులకు మెడికల్ ఎమర్జెన్సీ గురించి తాత్కాలికంగా స్టాల్స్ ఏర్పాటుచేసి మందులు అందుబాటులో ఉంచుకోవాలని డిఎంహెచ్ఓ కు సూచించారు.సౌండ్ సిస్టం ఇబ్బంది లేకుండా చూసుకోవాలని ఐ%ఆ% పి డిపార్ట్మెంట్ కు సూచించారు. వచ్చే ఆర్టీసీ బస్సులను బస్టాండ్ లో నిలిపే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులకు తెలిపారు.వచ్చే భక్తుల గురించి మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. వచ్చే భక్తులకు ఇలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు 25 తారీకు లోపు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.డిపార్ట్మెంట్ అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని తెలిపారు.ఈనెల 29 శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం, మరియు జనవరి 7 నుండి జరిగే బ్రహ్మోత్సవాల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి భక్తులు






పెద్ద ఎత్తున జాతరకు వచ్చే వారి గురించి అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు.పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ ఐపీఎస్ మేడమ్ గారు మాట్లాడుతూ ఈనెల 29న శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవానికి మరియు జనవరి 9 నుండి జరిగే బ్రహ్మోత్సవాలకు ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగరాజమ్మ, ఆలయ ఇఓ బాలాజీ, ఆలయ ప్రధానార్చకులు మల్లికార్జున్, విద్యుత్ శాఖ ఎస్ఇ చంద్రమోహన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పల్వన్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసమూర్తి, హుస్నాబాద్ ఏసిపి సతీష్, చేర్యాల సిఐ శ్రీను, కొమురవెల్లి ఎస్ఐ రాజు, డీపీఆర్ఓ రవికుమార్, పీఆర్ ఇఇ శ్రీనివాస్ రెడ్డి, ఐ%ఆ% పీఆర్ డిఇ భూపాల్ రెడ్డి, ఆర్%ఆ%బి డిఇ వెంకటేష్, ఆర్డబ్ల్యూఎస్, ఎండోమెంట్, అగ్నిమాపక తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న

**మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి**

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ 20

నారాయణఖేడ్ నియోజకవర్గం మనూర్ మండలం శేల్గిర గ్రామానికి చెందిన చాకలి నర్సింలు గారి కుమారుని వివాహం నారాయణఖేడ్ పట్టణంలోని హెచ్ఆర్ ఫంక్షన్ హాల్లో జరగగా ఈ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, నాయకులు రాజు ముదిరాజ్ చాకలి వెంకటేష్, వెంకన్న, వెంకటేష్ తదితరులు ఉన్నారు.



# సంత్ గాడ్గే బాబా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన

**డా.శ్రీనివాస స్వామిజీ**

తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 20

సంత్ గాడ్గే బాబా 68వ వర్ధంతి వేడుకలను శుక్రవారం వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం ఎక్మయి ఆశ్రమంలో సంత్ గాడ్గే బాబా చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించిన డాక్టర్ శ్రీనివాస్ స్వామిజీ , తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర యూత్ అధ్యక్షులు లకడంపల్లి నర్సిములు, చాకలి విఠల్.తదనంతరం స్వామిజీ మాట్లాడుతూ గాడ్గే బాబా సాధువు, సంఘ సంస్కర్త, గ్రామాల్లో శుభ్రత, తోటి వారికి సాయపడే లక్షణం, కుల నిర్మూలన,అంటరానితనం నిర్మూలన,ఆధ్యాత్మిక చైతన్యం, సేవా వంటి వాటిని ప్రచారం చేస్తూ అనేక పాఠశాలలు,మహారాష్ట్ర యూనివర్సిటీ కూడా స్థాపించారు.గాంధీజీ కంటే 15 సంవత్సరాల ముందే "స్వచ్ఛభారత్"ను కనిపెట్టి ఆచరించిన మహనీయుడు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తన "గురువు"గా బాబా ని ప్రకటించారు..అలాంటి గొప్ప వ్యక్తిత్వం కలిగిన సంత్ గాడ్గే బాబా సేవలను ప్రభుత్వం గుర్తించి జయంతిని అధికారికంగా నిర్వహించాలని కోరారు.




# ద్విచక్ర వాహనంపై వేగంగా, నిర్లక్ష్యంగా వచ్చిన రైడర్

హైదరాబాద్ : తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి

తెలుగుతల్లి ఫ్లైఓవర్ కింద న్యూ సిగ్నల్ వద్ద విధులు నిర్వహిస్తున్న సైఫాబాద్ ట్రాఫిక్ హోంగార్డు కిష్టయ్య రోడ్డు ప్రమాదానికి గురయ్యారుశ అర్ధరాత్రి 12:11%ఎ% సమయంలో ఈ ప్రమాదం జరిగింది.కిష్టయ్య రోడ్డు దాటుతున్న సమయంలో, ఇక్బాల్ మినార్ నుంచి పాత అంబేద్కర్ విగ్రహం వైపు డియో ద్విచక్ర వాహనంపై వేగంగా, నిర్లక్ష్యంగా వచ్చిన రైడర్ అతనిని ఢీకొట్టాడుఢీంతో హోంగార్డు కిష్టయ్య రోడ్డుపై పడిపోవడంతో తలకు తీవ్రమైన గాయమైంది.సంఘటనా స్థలానికి సైఫాబాద్ లా అండ్ ఆర్డర్ పోలీసులు చేరుకొని, కిష్టయ్యను చికిత్స కోసం మొదట గ్లోబల్ ఆస్పత్రికి తరలించగాశ%మెరుగైన వైద్యం కోసం ఆపై ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి, ద్విచక్ర వాహనదారుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.






# వివాహ వేడుకలో పాల్గొన్న

**డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి**

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 20

నారాయణఖేడ్ నియోజకవర్గం అల్లా దుర్గం మండలము పరిధిలోని అప్పాజీ పల్లి గ్రామ అప్పుడు రామగౌడ్ మాజీ సర్పంచ్ కుమారుడి వివాహము శంకరంపేట్ లో బాయి కాడి పద్మయ్య ఫంక్షన్ హాల్ వేడుకలో పాల్గొన్న పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి ముందుగా నూతన వధువరులకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.వారితో నాయకులు. రామ గౌడ్ మాజీ ఎంపీటీసీ.మల్లారెడ్డి. నగేష్, బి రాజు . గ్రామ .నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ఏజెన్సీ ప్రజల సేవే లక్ష్యంగా 33 క్రితం స్థాపించిన ఇల్లందు నేషనల్ మెడికల్ స్టోర్స్

భద్రాద్రి కొత్తగూడెం ఇల్లందు తెలుగు వెలుగు ప్రతినిధి

ఇల్లందు పరిసర ప్రాంత ప్రజలకు అన్ని రకాల మెడిసిన్స్ అందుబాటులో ఉండాలనే ఏకైక లక్ష్యంతో గత 33 ఏళ్ల క్రితం స్థాపించిన నేషనల్ మెడికల్ షాపు నందు ప్రస్తుతం అన్ని రకాల కార్పొరేట్ మెడిసిన్స్ తో పాటు ప్రస్తుతం పశువుల మెడిసిన్స్ కూడ అందుబాటులో తీసుకోని వచ్చారు. అలాగే పెట్ అనిమల్స్ కోసం కావాల్సిన ఆహార పదార్థాలు మరియు వాటికి సమందించిన మెడిసిన్స్ కూడ ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు. అలాగే మెడిసిన్స్ పై 15% రాయితీని కూడ ఇస్తున్నట్లు తెలిపారు ఈ మంచి అవకాశాన్ని ఇల్లందు పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ఇవపోతే నేసనల్ మెడికల్ స్టోర్స్ గత 33సంవత్సరాల క్రితం స్థాపించి ఇల్లందు పరిసర ప్రాంత ప్రజలకు ఎటువంటి అనారోగ్య సమస్యలు వాటిల్లిన అందుకు సరిపడా మెడిసిన్స్ అందుబాటులో ఉంచుతూ నిత్యం ప్రజలకు సరసమైన ధరలకు అందిస్తున్నారు నిర్వాహకులు మరియు నేసనల్ మెడికల్ స్టోర్స్ స్థాపకులు జాహీర్. కరోనా లాంటి మహమ్మారి వ్యాధి చాలా ప్రమాద స్థాయిలో వ్యాప్తి చెందుతున్న సమయంలో కూడ ఇల్లందు పరిసర ప్రాంత ప్రజలకు మేమున్నాం మీకు అండగా అంటూ ప్రజలకు మెడిసిన్స్ అందించారు.పేద ప్రజల వద్ద డబ్బులు లేని పరిస్థితిలో కూడ వారికి ఉచితంగా మెడిసిన్స్ ఇచ్చి వారికి బాసటగా నిలిచారు జాహిర్. ఇలా ఎన్నో విధాలుగా వారి సహాయ సహకారాలను అందిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సరాసమైన ధరలకు మరియు 15% డిస్కౌంట్ అందిస్తూ నాణ్యమైన మెడిసిన్స్ ను గత 33సంవత్సరాలనుండి నిర్విరామంగా అందిస్తున్న నేసనల్ మెడికల్ స్టోర్ యజమాని జాహిర్ సేవలు అభినందనీయం. అలాగే ప్రస్తుతం నేసనల్ మెడికల్ స్టోర్స్ ప్రస్తుతం సాయిబాబా గుడి పక్కన కూడ నూతనంగా వారి స్టోర్ ఓపెన్ చేసి ప్రజలకు మరింత సేవలు అందిస్తామని జాహిర్ తెలిపారు.





# పాఠశాల ఆవరణలో కొన కార్పస్ చెట్లను తొలగించాలి..

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి ధరూర్ డిసెంబర్ 20

ధరూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కోన కార్పస్ చెట్ల పెంపకంతో విద్యార్థులు గురవుతున్నారు ఈ విషయంపై విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుల గారికి విజ్ఞప్తి చేసిన గాని పట్టించుకోవడంలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు... కోన కార్పోచెట్ల నుండి వస్తున్న శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నట్లు ఇప్పటికైనా పాఠశాల సిబ్బంది చెట్లను తొలగించి విద్యార్థుల ప్రాణాలను రక్షించాలని విజ్ఞప్తి చేస్తున్నారు





# అమిత్ షా వెంటనే క్షమాపణ చెప్పాలి

**తాల్లపల్లి శ్రీకాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి, యువజన కాంగ్రెస్.**

తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 20

బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కరీంనగర్ లోని కోర్టు చౌరస్తా లోని అంబేద్కర్ విగ్రహం వద్ద యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాలపల్లి శ్రీకాంత్ ఆధ్వర్యం లో కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మజీద్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం వాసు హాజరు అయ్యారు., ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నిండు పార్లమెంటులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించినటువంటి రాజ్యాంగ స్ఫూర్తితో ఎంపీగా గెలుపొంది,కేంద్ర హోంశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి బాధ్యతాయుతమైన పదవిలో ఉండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని ఏకవచనంతో పిలవడమే కాకుండా అవహేళన చేస్తూ బాబా సాహెబ్ పేరును ఎందుకు పదేపదే తీస్తున్నారు అంటూ ఏకవచనంతో పలకడమే కాకుండా భగవంతుని ఎన్నిసార్లు పిలిస్తే స్వర్గమైన దక్కుతుంది బాబా సాహెబ్ నామస్మరణ చేస్తే ఏమొస్తుంది అంటూ ఆయనను దూషించిన విధానాన్ని తీవ్రంగా ఖండిస్తూ అమిత్ షా వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అమిత్ షా మాటలతో దేశ ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయని అన్నారు.అమిత్ షా క్షమాపణ చెప్పని యెడల తీవ్ర స్థాయిలో నిరసన కార్యక్రమాలు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్యామ్ సుందర్ రెడ్డి,మానకొండూర్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు తొర్తి అరవింద్,కరీంనగర్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు జక్కుల అఖిలేష్ గౌడ్, కుతాడి సాయి,కరీంనగర్ మండల ఉపాధ్యక్షులు బుర్ర రాహుల్, ఆశిష్ రెడ్డి, విష్ణు, అనిల్, రమేష్, అజయ్, యువజన నాయకులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ మహిళా శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ మొహమ్మద్ షాకీర్

డిసెంబర్ 20. మైనార్టీల కుట్టు మిషన్ల దరఖాస్తు రాష్ట్ర ప్రభుత్వ ఆహ్వానం

ఆన్లైన్ గడువు ఈనెల 31 వరకు

**తెలుగు వెలుగు ప్రతినిధి. రాయికల్.**



తెలంగాణ రాష్ట్రంలోని మైనార్టీ మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలని లక్ష్యంతో కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఇంద్రమ్మ మహిళా శక్తి పథకాన్ని ప్రవేశపెట్టిందని దానిలో భాగంగా రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అందిస్తున్న ఉచిత కుట్టు మిషన్లు జిల్లాలోని మైనార్టీ మహిళలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆన్లైన్ గడువు ఈనెల 31 వరకు చివరి తేదీ అని మైనార్టీ వర్గాలకు చెందిన మహిళలు దరఖాస్తు చేసుకోవాలని యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ మొహమ్మద్ షాకీర్ కోరారు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలంటే 18 నుండి 55 సంవత్సరాల వయసు కలిగి ఆధార్ కార్డు ఓటర్ ఐడి కార్డుతో పాటు కనీస విద్యార్హత ఐదవ తరగతి కలిగి ఉండాలన్నారు తెల్ల రేషన్ కార్డు లేదా ఆహార భద్రత కార్డు ఉండాలని ఇవి రెండూ లేని వారు గ్రామీణ ప్రాంతంలోని వారైతే 1,50,000 లోపు పట్టణ ప్రాంతాలలో రెండు లక్షల లోపు ఆదాయ ధ్రువీకరణ పత్రం స్థానిక తహసిల్దార్ కార్యాలయం నుండి పొంది ఉండాలన్నారు అదేవిధంగా గుర్తింపు పొందిన శిక్షణ సంస్థలు లేదా తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా టైలరింగ్ కోర్సుల్లో శిక్షణ పొందిన వారికి ప్రాధాన్యత ఇవ్వడం అవుతుందని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు అర్హత కలిగిన మహిళలు తమ పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో డిసెంబర్ 31 లోపు ఇంద్రమ్మ మహిళా శక్తి స్కీం వెబ్సైట్లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు ఆన్లైన్ ప్రక్రియ అనంతరం హార్డ్ కాపీలను డౌన్లోడ్ చేసుకొని సంబంధిత ధ్రువీకరణ పత్రాలను జతపరిచి నవభారత్ ఏరియా లోని జిల్లా కలెక్టర్ నందు గల మైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయంలో అందించాలన్నారు ఈ అవకాశాన్ని మైనార్టీ వర్గాలకు చెందిన ముస్లిం క్రిస్టియన్ సిక్కులు బౌద్ధులు జైనులు పారిశ్లు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు పేద మైనార్టీ మహిళలకు విడాకులు పొందిన వారికి వితంతువులు ఒంటరి మహిళలకు అనాధలకు తొలి ప్రాధాన్యత కల్పించబడుతుందన్నారు

# హైదరాబాద్‌లో 100 అడుగుల ఎన్ టి ఆర్ విగ్రహం..

## ఆ ప్రాంతంలోనే, సీఎం రేవంత్ కీలక హామీ

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రి, దివంగత ఎన్టీఆర్ 100 అడుగుల విగ్రహం హైదరాబాద్‌లో ఏర్పాటు కానుంది. ఈ మేరకు ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ కార్యచరణ సిద్ధం చేస్తోంది. నగర శివారు ఔటర్ రింగు రోడ్డు సమీపంలో విగ్రహా ఏర్పాటుకు ప్రతిపాదనలు ఉండగా.. స్థలం కేటాయింపుపై సీఎం రేవంత్ కీలక హామీ ఇచ్చారు.విశ్వ విఖ్యాత నట సార్వభౌముడు, తెలుగు ప్రజల ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన ఉమ్మడి ఏపీ మాజీ సీఎం దివంగత నందమూరి తారక రామారావుకు హైదరాబాద్‌లో అరుదైన గౌరవం దక్కనుంది. నగరంలో 100 అడుగుల ఎన్టీఆర్ విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని భావిస్తున్నారు. ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ ఆధ్వర్యంలో విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు ఎన్టీఆర్ కుమారుడు మోహనకృష్ణ, ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ ఛైర్మన్ టీడీ జనార్ధన్, సభ్యుడు మధుసూదనరాజు, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి విగ్రహ ప్రతిష్ఠాపనపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ వారికి కీలక హామీ ఇచ్చారు.నగరంలో ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటు ప్రతిపాదనకు ప్రభుత్వం తరపున తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. హైదరాబాద్ ఔటర్ రింగురోడ్డు సమీపంలో 100 అడుగుల ఎత్తుతో ఎన్టీఆర్ విగ్రహాన్ని నెలకొల్పాలని అనుకుంటున్నామని ఈ సందర్భంగా సీఎంకు వారు వివరించారు. ఎన్టీఆర్ నాలెడ్జి సెంటర్‌ను సైతం ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేసే చోట పర్యాటక కేంద్రంగా అద్భుతంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. అవసరమైన స్థలం కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డిని కమిటీ సభ్యులు కోరారు.అందుకు సీఎం రేవంత్ సానుకూలంగా స్పందించారు. ఎన్టీఆర్ విగ్రహ ప్రతిష్ఠాపనకు ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో స్థలం మంజూరు చేయడానికి సీఎం అంగీకరించారని సీఎంతో భేటీ అనంతరం లిటరేచర్ కమిటీ తెలిపింది. త్వరలోనే స్థలం




కేటాయింపులు ఉంటాయని.. ఆ తర్వాత విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. తెలుగువారి ఆత్మగౌరవానికి ఎన్టీఆర్ ప్రతీక అని ఆయన్ను స్మరించుకునేందుకు.. భావి తరాలకు ఆయన గొప్ప తనం చాటి చెప్పేందుకు విగ్రహ ఏర్పాటుకు పూనుకున్నట్లు తెలిపారు.కాగా, సినిమాల ద్వారా అశేష జన అభిమానాన్ని సొంతం చేసుకున్న ఎన్టీఆర్ 1982లో తెలుగు దేశం పార్టీని స్థాపించారు. ఒక రాజకీయ పార్టీని స్థాపించి కేవలం 9 నెలల్లోనే ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీని ఓడించి అధికారాన్ని కైవసం చేసుకున్నారు. ఆ తరువాత మూడు దఫాలు, మొత్తంగా 7 సంవత్సరాల పాటు ఏపీ ముఖ్యమంత్రిగా పనిచేసి, అప్పటి వరకు అత్యధిక కాలం పనిచేసిన ముఖ్యమంత్రిగా నిలిచారు. 1996 జనవరి 18 ఆయన అనారోగ్యంతో మృతి చెందారు. ప్రస్తుతం ఉన్న చాలా మంది రాజకీయ నాయకులు ఎన్టీఆర్ ద్వారానే రాజకీయాల్లోకి వచ్చి ఆ తర్వాత ఉన్నత స్థానాలకు చేరుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు ఘన నివాళి అర్పించేందుకు నగరంలో 100 అడుగుల విగ్రహానికి ప్రతిపాదనలు తెరపైకి తీసుకొచ్చారు.

# శ్రీ చైతన్య విద్యార్థులకు నాసా కిట్ల పంపిణి

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 20**

ఎల్కతుర్తి మండలంలోని ఇందిరానగర్ లోని శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులకు నాసా కిట్లను పాఠశాల ప్రిన్సిపాల్ రాజి రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం పద్మాకర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏజీఎం పద్మాకర్ మాట్లాడుతూ.. ప్రపంచం సాంకేతిక రంగం వైపు అడుగులు వేస్తున్న క్రమంలో ప్రతి ఒక్కరూ సాంకేతిక రంగం పట్ల అవగాహన కలిగి ఉండాలిని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తూ ప్రగతి పథం లో నడిపించడమే లక్ష్యంగా విలువైన విద్య శ్రీ చైతన్య అందిస్తుందన్నారు. ఇప్పటినుంచే నాసా లాంటి ప్రయోగాత్మక కార్యక్రమాలకు ప్రోత్సహించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ రాజి రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. నాసా ప్రాజెక్ట్ ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కోఆర్డినేటర్ తిరుమల్ రెడ్డి, పాఠశాల అకాడమిక్ డీన్ రజనీకాంత్, సి బ్యాచ్, నాసా ఇంచార్జ్ మధు, విద్యార్థులు సహస్ర, హంసిక, అరుణ్ తేజ, హర్షిత్, హర్షవర్ధన్, అక్షిత్ కుమార్, ఆరుష్ , దర్శన్ రావు, హన్సిని, సనాసోఫియా, సిరి పాప, వైష్ణవి, రిషిక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# విద్యుత్ షాక్ కు గురై వ్యక్తి మృతి

**జోగిపేట తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి :-**

అక్సాన్ పల్లి గ్రామానికి చెందిన వ్యక్తిగా విద్యుత్ షాక్ కు గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆందోల్ మండలం పరిది లోని చోటు చేసుకుంది పూర్తి సమాచారం జోగిపేట సర్కిల్ పోలీసు వారి చే తెలియాల్సి ఉంది



# కలెక్టర్ మానవత్వం పల్లీలు అమ్ముకునే దివ్యాంగురాలికి రూ.లక్ష రుణం

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఖమ్మం త్రీ టౌన్ జహీర్ పుర చౌరస్తాలో దివ్యాంగురాలు దుంగ్రోత్ కమల నాలుగు చక్రాల బండిపై పల్లీలు అమ్ముకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఖమ్మం నగరంలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పర్యటిస్తున్న సందర్భంలో దివ్యాంగురాలు కమలమ్మ పల్లీ బండి వద్ద కారులో ఆగారు. కలెక్టర్ అంటే ఎవ్వరో తెలియని కమల పల్లీలు కావాలా సార్ అని ఆడగటంతో... ఓ చిరునవ్వు నవ్వారు. దివ్యాంగురాలు కమల కుటుంబ పరిస్థితిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. నేను మా అమ్మ మాత్రమే ఉన్నాం సార్ అంటూ తన దుర్భర జీవితాన్ని వివరించింది. స్పందించిన కలెక్టర్.. నీ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని మాటా ఇచ్చి వెళ్లారు. తర్వాత కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్యకు ఫోన్ చేసిన కలెక్టర్, జమలమ్మకు రుణం అందించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. దీంతో మెప్మా డీఎంసీ సుజాత, టీఎంసీ సుజాత, సీవో రోజా ఆధ్వర్యంలో స్థానికంగా ఉన్న బ్యాంక్ తో మాట్లాడి కేవలం ఐదురోజుల్లోనే రూ.1లక్ష వ్యాపార రుణం చెక్కును గురువారం అందించారు. త్వరలో కమలతో కూరగాయాల వ్యాపారం ఏర్పాటు చేసేందుకు కార్యచరణ చేశారు.



# ఇంద్రవెల్లి మండలం ముత్నూరు లో సోలార్ ఏర్పాటు,

**అదిలాబాద్ తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి:-**

అదిలాబాద్ జిల్లా పాలనాధికారి రాజర్షి షా శుక్రవారం గ్రామ పంచాయితీ కార్యాలయం ఇంద్రవెల్లి మండలం ముత్నూరు లో సోలార్ ఏర్పాటు, ఇందిరమ్మ ఇళ్ల సర్వే మొబైల్ యాప్ ద్వారా నమోదు చేసిన వివరాలను పరిశీలిస్తున్న దృశ్యం.



# నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిది... బండి రమేష్

**తెలుగు వెలుగు ప్రతినిధి, కూకట్పల్లి**

నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిది ఆర్థిక భరోసా కల్పిస్తోందని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కంటెస్టెడ్ ఎమ్మెల్యే బండి రమేష్ పేర్కొన్నారు. కూకట్పల్లి నియోజకవర్గంలోని ఓల్డ్ బోయిన్పల్లికి చెందిన పెద్దింటి లక్ష్మి కి 60,000/- రూపాయల అల్లాపూర్ కి చెందిన నూలు జాన్వి 60000/- రూపాయల చెక్కులు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైనవి. కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిదికి సంబంధించిన 1,20,000 రూపాయల చెక్కులను బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు లక్ష్మయ్య ,తూము వేణు పుష్ప రెడ్డి, కుక్కల రమేష్, కృష్ణ రాజ్పుత్, మొయిజుద్దీన్, రేష్మ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బండి రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.



# శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి ఆలయమునకు విరాళం అందించిన రెడ్ స్టార్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు.

**కొడిమ్యాల:డిసెంబర్20(తెలుగు వెలుగు).**

కొడిమ్యాల మండల కేంద్రంలో నిర్మాణం జరుగుతున్న "శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి" దేవాలయమునకు కొడిమ్యాల రెడ్ స్టార్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు"శాశ్వత చందా దారులుగా"25,600/-(ఇరువై అయిదు వేల ఆరు వందలు) ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయానికి ధన రూపేనా సహకరించిన యూత్ సభ్యులకు అర్చకులు నాగరాజు రమేష్ తీర్థ ప్రసాదములు అందజేసి స్వామివారి మంగళ శాసనములతో ఆశీర్వదించారు.ఆలయ నిర్మాణానికి,అభివృద్ధికి సహకరించిన యూత్ సభ్యుల కుటుంబములకు నిర్మాణ కమిటీ, భక్తులు,గ్రామస్తుల తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.





# అమిత్ షా ,పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు..!

పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన చిగురుమామిడి మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 20**

శుక్రవారం చిగురుమామిడి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇటీవల రాజ్యసభలో మతోన్మాది అమిత్ షా అంబేద్కర్ ని కించపరిచేలా మాట్లాడినందుకుగాను,శుక్రవారం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు అందేమేకల పర్శరములు అధ్వర్యంలో లో అమిత్ షా ,పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పై మండల ఎస్సై బి. రాజేష్ కి ఫిర్యాదు చేశారు..కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంది తిరుపతి రెడ్డి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అందమే కల పరశురాములు, మండల యువజన అధ్యక్షుడు బోయినీ వేణుగోపాల్,జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ మిట్టపెల్లి ఆదర్శ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొడిగే పర్శరాములు,గ్రామ అధ్యక్షులు ఏనగందుల లక్ష్మన్,మచమల్ల రమణయ్య,కవ్వంపెల్లి సంజీవ్ , అందే సురేష్ ,కున మహేందర్ మండల యువ నాయకులు జిల్లెళ్ల రమేష్ , కిషోర్, శ్రావణ్ , వంతడుపుల బిక్షపతి,కాంగ్రెస్ కార్యకర్తలు అంబేద్కర్ సంగ నాయకులు కలిసి బీజేపీ కేంద్ర మంత్రి అమిత్ షా సభలో చేసిన వాక్యాలు చాలా మూర్కత్వనికి దేశ భవిష్యత్తుకు వాళ్ళు చూపే శ్రద్ధ రాజ్యాంగం పై వాళ్ళకి వున్న గౌరవాన్ని నిరూపించారు,రాజ్యాంగం చేత ఎన్నికోబడి రాజ్యాంగ సృష్టికర్త అంబేద్కర్ ని అవమానించేలా మాట్లాడిన అమిత్ షా నీ వెంటనే తన పదవి నుండి బర్తరఫ్ చేయాలని, అలాగే అమిత్ షా అంబేద్కర్ కి క్షమాపణలు చెప్పాలని నాయకులు డిమాండ్ చేశారు, రాజ్యాంగ ప్రజాస్వామ్య రక్షకులుగా కాంగ్రెస్ ప్రతి కార్యకర్త ముందుండి పోరాడటానికీ సిద్ధంగా ఉంటామని తెలిపారు.






# కాంటాక్ట్ ఏఎన్ఎం లను ఎలాంటి పరీక్ష లేకుండా వెంటనే రెగ్యులేషన్ చేయాలి.

**జిల్లా వైద్యాధికారి కార్యాలయం ముందు 48 గంటల ఆందోళన కు పూనుకున్న కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు**

**గత 20 సంవత్సరాల నుండి పనిచేస్తున్న మమ్మల్ని రెగ్యులర్ చేయండి**

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కాంటాక్ట్ ఏఎన్ఎం లను ఎలాంటి రాత పరీక్ష లేకుండా వెంటనే రెగ్యులేషన్ చేయాలని మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం యాదగిరి అన్నారు గత రెండు రోజుల నుండి సీఐటీయూ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని జిల్లా వైద్యాధికారి కార్యాలయం వద్ద 48 గంటల ఆందోళన కాంటాక్ట్ ఏఎన్ఎంలు నిర్వహించి అనంతరం ఇన్చార్జి డీఎంహెచ్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి సంగారెడ్డి డిసెంబర్ 20ఈ సందర్భంగా మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం, యాదగిరి మాట్లాడుతూ గతంలో దశలవారీగా అనేక ఆందోళన పోరాటాలు నిరవదిక సమ్మెలు చేసిన సందర్భంగా ప్రభుత్వము పోరాటాలకు తలొగ్గి త్రిసభ్య కమిటీని నియమించిందని అన్నారు ఈ కమిటీ కనీసం చర్చలు కూడా జరపకుండా మళ్లీ కొత్తగా ఎ ఎన్ ఎమ్ ల నియామక నోటిఫికేషన్ ఇవ్వడం సరి అయింది కాదని అన్నారు వెంటనే వ్రాత పరీక్షను నిలిపివేసి యూనియన్ లతో చర్చలు జరిపి ఏఎన్ఎంలకు రాత పరీక్ష కుండా లేకుండా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఎఎన్ఎం లలో చాలామంది 45 నుండి 55 సంవత్సరాల వయసు ఉన్న వారు ఉన్నారని ఇప్పుడు పోటీ పరీక్షలకు వారు ఏ విధంగా సన్నద్ధం అవుతారని ప్రశ్నించారు ఇప్పటికే అదనపు పని బారాలతోఎఎన్ఎం లు పనిచేస్తున్నారని,వారిని నియమించిన ప్రదేశాలకు రవాణా సౌకర్యం లేకున్నా ప్రజలకు సేవలందిస్తున్నారని, అటువంటిది కనీసం వారి సేవలను గుర్తించకపోవడం వారిని తీవ్రంగా గుర్తించకపోవడం బాధాకరమన్నారు, ప్రస్తుత మించిన నోటిఫికేషన్ లో సర్వీస్ వెయిటేజీకి 50 మార్కులు ఇవ్వాలని వయో పరిమితిని ఎత్తివేసి సమాన పనికి సమాన వేతనాన్ని అందజేయాలని అదేవిధంగా ఎక్స్ గ్రేషియా ఆరోగ్య బీమా సౌకర్యాన్ని కల్పించి జనాభా ప్రాతిపాదికన సబ్ సెంటర్లను పెంచి,పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు ఎఎన్ఎం ల సమస్యలను పరిష్కరించేంత వరకు నిరవధిక ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు 48 గంటల ఆందోళన చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి స్పందన లేకపోవడం చాలా దారుణం అని అన్నారు ఏఎన్ఎం లు ఎలాంటి రాత పరీక్ష లేకుండా రెగ్యులర్ చేయాలని ఉన్నారు అందరికీ కాంట్రాక్ట్ యధావిధిగా ఎటువంటి ఎగ్జామ్ లేకుండా రెగ్యులర్ చేయడానికి మేము ఈ ఆందోళను నిర్వహిస్తున్నామని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం మా బాధలను చూసి మమ్మల్ని అందరినీ యధావిధిగా రెగ్యులర్ చేయాలని కోరుకుంటున్నాము. ఈ ఎగ్జామ్ రాయడానికి అర్హులేని సిస్టర్లు కూడా ఉన్నారు. ఎందుకంటే వాళ్లకు ఏజ్ అయిపోయింది ఈ ఎగ్జామ్ కంప్యూటర్ ఎగ్జామ్ పెట్టారు. ఇవి మేము రాయలేని పరిస్థితి ఎందుకంటే ఇప్పుడు ఫ్రెషర్స్ ఉన్నా కొత్త పిల్లలు ఉన్నారు. వాళ్లతో మేము పోటీ పడలేము వాళ్లకు మేము గత 20 సంవత్సరాలు నుండి పనిచేస్తున్నాము. కానీ మా సర్వీస్ ని చూడట్లేదు. మా ఏజ్ ని చూడట్లేదు చూడకుండా గత 22 సంవత్సరాలుగా కాంటాక్ట్ చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మమ్మల్ని గుర్తించి తాకిన న్యాయం చేయాలని వారు ప్రధానంగా కోరుతున్నారు. మాకు ఏదైనా సహకారం చేయాలని ఈ 48 గంటలు దీక్షను ఆందోళనను నిర్వహిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మెడికల్ యూనియన్ నాయకురాలు సంపూర్ణ, దీపిక, శ్యామల, జయ కళ్యాణి, శ్యామల, మాధవి తదితరులు పాల్గొన్నారు





# అంబేద్కర్ సంఘాలు,అఖిలపక్షం సమక్షంలో నిరసన

**కొడిమ్యాల:డిసెంబర్20(తెలుగు వెలుగు).**

కొడిమ్యాల మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ను రాజ్యసభలో కేంద్రహోమ్ శాఖ మంత్రి అమిత్ షా అవమాన పరిచే విధంగా మాట్లాడినందుకు అంబేద్కర్ సంఘాలు మరియు అఖిలపక్షం సమక్షంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కొత్తూరి స్వామి మాట్లాడుతూ అంబేద్కర్ ను, భారత రాజ్యాంగాన్ని,భారత దేశాన్ని అవమానపరిచినట్లుగా భావిస్తున్నాం.అమిత్ షా క్షమాపణ చెప్పాలి,ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పందించి ఆయన పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దుచేస మంత్రి పదవి నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్,బిఆర్ఎస్ నాయకులు చిలువేరి నారాయణ గౌడ్,పులి వెంకటేష్ గౌడ్,కోలపురం రమేష్, మహంకాళి గంగయ్య,రాచకొండ చంద్రమోహన్,జమల్ పూరి రాజేందర్,లింగాల అజయ్, కొత్తూరి శంకర్,అక్కెనపల్లి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# వనస్థలిపురం స్టేషన్ పరిధిలో నమోదైన పోక్సో కేసులో నిందితుడికి పదేళ్ళ కఠిన కారాగార శిక్ష విధింపు

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి వనస్థలిపురం డిసెంబర్ 20**



వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మైనర్ బాలికను ప్రేమ పేరుతో మభ్యపెట్టి, పెళ్లి చేసుకుంటానని నమ్మించి అపహరించి లైంగిక దాడికి పాల్పడిన సంఘటన %జతీ.చీశీ% 845/2017 కేసులో నిందితుడు గుంజా గురుస్వామి %హా/శీ% నాగరాజు, వయస్సు: 22 సంవత్సరాలు వృత్తి: మేసన్, %=/శీ% సాహెబ్ నగర్, వనస్థలిపురం %చీ/శీ% బట్టిప్రోలు, గుంటూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ వాసికి పోక్సో చట్టం ప్రకారం పదేళ్ళ కఠిన కారాగార శిక్ష విధించడం జరిగింది. వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఈ %ఖ/హా ఖ/హా 366(హా),376(హా)ూజడ% సెక్షన్ 4 ఆఫ్ పోక్సో చట్టం వనస్థలిపురం స్టేషన్ %ూజ చీూ% 114/2018, అత్యాచారం మరియు పోక్సో చట్టం ప్రకారం రంగారెడ్డి జిల్లా, ఎల్.బి.నగర్లోని గౌరవ ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక న్యాయమూర్తి గారు నిందితుడిని ఈ రోజు అనగా 20/12/2024న దోషిగా నిర్ధారించారు. ఈ కేసులో నిందితుడికి పదేళ్ళ కఠిన కారాగార శిక్ష మరియు రూ.16,000/- జరిమానా విధించబడింది మరియు బాధితురాలికి రూ.5,00,000/- పరిహారం అందించబడింది. ఈ కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీమతి సునీత గారు వాదనలు వినిపించారు.

# బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీద రాష్ట్ర ముఖ్యమంత్రి అక్రమ కేసులు బనాయించడం విడ్డూరం...

**మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు**

**తెలుగు వెలుగు ప్రతినిధి, శేర్లింగంపల్లి**



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీద రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్రమ కేసులు పెట్టినందుకు మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు తీవ్రంగా ఖండించారు.

రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా తన స్వార్థం కోసం తన కుటుంబ స్వార్థం కోసం చేస్తున్న అరాచకాలను ప్రతి ఒక్కదాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించి అడ్డు తలుగుతున్నందుకు కేటీఆర్ ని ఏదో ఒక విధంగా కేసులు పెట్టి జైల్లో వేయాలని చూస్తున్నాడు తప్ప మరొకటి లేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు 420 హామీల మీద ఎప్పుడైనా రివ్యూ మీటింగ్ పెట్టిన దాఖలాలు లేవు కానీ కేటీఆర్ ని ఏ విధంగానైనా జైల్లో వేయాలని గంటలు గంటలుగా పోలీస్ డిపార్ట్మెంట్, తోటి మంత్రులను కూర్చోబెట్టుకొని ప్లాన్ చేయడం తన కక్షపూరిత వ్యక్తిత్వానికి నిదర్శనమని అన్నారు. డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా నిన్నటి వరకి మీ మీద పోటీ చేసిన పట్నం నరేందర్ రెడ్డిని అక్రమ కేసు బనాయించి జైల్లో ఉంచారనీ ఇప్పుడు కేటీఆర్ పై అక్రమ కేసు బనయించి జైల్లో వేయాలని చూస్తున్నారన్నారు. మీరు ఎంత చేసిన భయపడే వాళ్ళు ఎవరూ లేరని ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని తగిన సమయంలో కచ్చితంగా మీకు బుద్ధి చెప్తారని మాధవరం రంగారావు అన్నారు.

# కూకట్పల్లి నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తా...

**కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**తెలుగు వెలుగు ప్రతినిధి, కూకట్పల్లి**

కూకట్పల్లి నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తానని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట్ డివిజన్ లో గౌతమ్ స్కూల్ దగ్గర 35 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న వాటర్ వర్క్స్ పైప్ లైన్స్ పనులకు యం.ఎల్.ఎమాధవరం కృష్ణారావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలోని అన్ని డివిజన్లలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఆదర్శవంతమైన నియోజకవర్గముగా తీర్చిదిద్దాల అన్నదే తన ప్రధాన లక్ష్యమని చెప్పారు.

ఈ కార్యక్రమమంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, అంబటి శ్రీను, జిల్లా గోపాల్, తుకారాం, విష్ణు, తిరుపతి వాటర్ జియం, మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.



# డంపింగ్ యార్డ్ ను పరిశీలించిన శంకర్పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

**తెలుగు వెలుగు డిసెంబర్ 20**

శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని డంపింగ్ యార్డ్ ను మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ శుక్రవారం సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు పలు అంశాలపై విజ్ఞప్తి చేశారు. చెత్తను తడి పొడిగా వేరు చేయాలని, చెత్తను ప్లాస్టిక్ డ్రైనేజీల్లో, నాళాలలో వేయకూడదని, బహిరంగ ప్రదేశాలలో, రోడ్లపై ఖాళీ ప్రదేశాలలో చెత్త వేయరాదు. చెత్తను మున్సిపల్ వాహనాలకు మాత్రమే ఇవ్వగలరని కోరారు. ప్రజా మరుగుదొడ్లను వాడండి. పట్టణ పరిధిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధించబడింది. ప్లాస్టిక్ బదులుగా జూట్, క్లాత్ బ్యాగులను మాత్రమే వాడండని కమిషనర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న పోలీస్ యంత్రాంగం

**ముందస్తు 'అక్రమ' అరెస్టులంటూ వామపక్ష ప్రజాసంఘాల నేతలపై దాష్టీకం**

**అక్రమ అరెస్ట్ లపై డీజీపీకి ఫిర్యాదు చేస్తామన్న నేతలు**

**కె ధర్మేంద్ర, ఏఐవైఎఫ్**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖండిస్తూ**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 20**

ఎవరో..ఏ సంఘమో...ఏ రాజకీయ పార్టీనో.. అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాలకో,ప్రధానమంత్రి వస్తున్నాడనో లేదా ఇతర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక కార్యక్రమాలకు పిలుపునిస్తారు.అంతే పై అధికారుల అదేశాలు వచ్చిందంటూ వామపక్ష ప్రజాసంఘాల నేతల ఇళ్లపైకి ఉదయం కాకముందే వాలిపోయి, నడవండి పోలీసు స్టేషన్ కు ...మీరు అరెస్ట్ అంటూ దాష్టీకానికి పాల్పడుతున్నారు నాచారం పోలీసులు.వాస్తవానికి ఈరోజు ఏదో సంఘం ప్రభుత్వ తీరును నిరసిస్తూ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చారు.కానీ, నాచారం పోలీసులు పూర్తి స్థాయి నివేదిక లేకుండా సంఘాలతో సంబంధం లేని నేతలను అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర తెలిపారు.ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఎటువంటి ప్రభుత్వ కార్యాలయాల ముట్టడి కార్యక్రమాలకు పిలుపు ఇవ్వకున్నా మల్లాపూర్ లో నివాసం ఉంటున్న ధర్మేంద్ర ఇంటికి నాచారం పోలీసులు వెళ్లి ముందస్తు పేరుతో అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర మాట్లాడుతూ వామపక్ష కమ్యూనిస్టు పార్టీ సీపీఐ వాటి అనుబంధ ప్రజా సంఘాలు సమాజ హితాన్ని, ప్రజా వ్యతిరేక విధానాలపై కేంద్ర, రాష్ట్ర పాలకుల తీరును నిరసిస్తూ నిరంతరం పోరాటాలు, ఉద్యమాలు నిర్వహిస్తుందని, రాజీలేని పోరాటాలు చేపడుతాయని అన్నారు. ఏదేని కార్యక్రమాలు ఉన్నా ముందుగానే బహిరంగంగా ప్రచారం ద్వారా నిరసనలు, ముట్టడిలు చేపడుతామని అన్నారు. కానీ ఇవేమీ పట్టకుండా పోలీసు యంత్రాంగం, కాంగ్రెస్ ప్రభుత్వం గత బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్య పోకడలనే అనుసరిస్తున్నదని ధ్వజమెత్తారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను సైతం నీరుగార్చేలా అధికారుల పోకడలు అప్రజాస్వామిమమని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో రాజ్యాంగం ప్రసాదించిన పోరాట హక్కులను గౌరవించాలని, అరెస్టులతో అణచివేత ధోరణిని కట్టడి చేయవచ్చనే దృక్పథంను మార్చుకోవాలని వారు డిమాండ్ చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా అరెస్ట్ చేసిన ఏ ఐ వై ఎఫ్ నేతలను భేషరతుగా విడుదల చేయాలని, ఆ అక్రమ అరెస్టులపై రేపు రాష్ట్ర డీజీపీ ని కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు.




# రామోజి ఫౌండేషన్ వారు రూ.70 లక్షలతో భవనం నిర్మించి ఇవ్వడం వారి సేవా దృక్పదానికి నిదర్శనం

**వరంగల్ జిల్లా ప్రతినిధి , తెలుగు వెలుగు**

మానసిక వికలాంగులను చేరదీసి వారిని ఆదరించడం వారి అభ్యున్నతికి తోడ్పాటునందించడం మహోన్నతమైన విషయమని హనుమకొండ జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ శ్రీమతి సత్యశారద దేవి పేర్కొన్నారు. శుక్రవారం హనుమకొండ పట్టణం బాలసముద్రంలో రామోజీ ఫౌండేషన్ వారు రూ.70 లక్షలతో నిర్మించిన మల్లికాంబ సంస్థ నిర్వహిస్తున్న మల్లికాంబ మనో వికాస కేంద్రంను జిల్లా కలెక్టర్ సత్యశారద దేవి పూర్వపు ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్, విశ్రాంత ఐ.ఏ.ఎస్ అధికారి ప్రభాకర్రెడ్డి, పద్మాజ రెడ్డి దంపతులతో కలిసి సందర్శించి మల్లికాంబ మనో వికాస కేంద్రంలో నిర్విహించిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్యశారద దేవి మాట్లాడుతూ మల్లికాంబ సంస్థ మానసిక దివ్యాంగులను ఆదరించి వారికి కావలసిన సదుపాయాలను దాతల సహకారంతో అందించడం అభినందనీయమని తెలిపారు. వారికి భవిష్యత్తులో మరింత సాంకేతికతతో బదిరుల్కైన చిన్నారులకు శిక్షణను అందించాలన్నారు. తాను ఈ కార్యక్రమంలో పాల్గొనడం మంచి అవకాశంగా భావిస్తున్నానన్నారు.విశ్రాంత ఐఏఎస్ అధికారి ప్రభాకరెడ్డి మాట్లాడుతూ తాను 2001 సంవత్సరంలో వరంగల్లు జిల్లా కలెక్టర్గా పనిచేసిన కాలంలో సంస్థ వ్యవస్థాపకురాలు బండా రామలీల నలుగురు పిల్లలను తీసుకువచ్చి మాకు స్థావరం కావాలని అడగడంతో పరిశీలించి ప్రభుత్వ అనుమతితో స్థలంను కేటాయించడం జరిగిందని అప్పటి నుండి సంస్థ వారు క్రమశిక్షణతో నడుపుతూ నేడు 220 మంది విద్యార్థిని, విద్యార్థులకు సేవలు అందించడం హర్షించదగ్గ విషయమన్నారు. నిర్వహణను చూసి అకాల వర్షాలతో కూలిపోయిన భవన స్థానంలో రామోజి ఫౌండేషన్ వారు రూ.70 లక్షలతో భవనం నిర్మించి ఇవ్వడం వారి సేవా దృక్పదానికి నిదర్శనం అని తెలిపారు.

కార్యక్రమంలో విశ్రాంత ఆచార్య పాండురంగారావు, జె.డి.సాంబశివరావు, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, రెడ్క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకమండలి సభ్యులు ఈ.వి.శ్రీనివాసరావు, మల్లికాంబ సంస్థ నిర్వాహకులు కె.పద్మజా ప్రభాకర్రెడ్డి, బండా రామలీల, ప్రొఫెసర్ పద్మ, కోవడం కళ్యాణ్, బండా సదానందం, యాదగిరి, హనుమకొండ, వరంగల్ జిల్లా సిడబ్లూసి, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# క్రైస్తవులు పవిత్రంగా జరుపుకునే పండుగ క్రిస్మస్

**మాజీ మంత్రి వర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి జహీరాబాద్ డిసెంబర్ 20**

జహిరాబాద్ టౌన్ పట్టణం లోని ఫ్రెండ్స్ ఫంక్షన్ హాల్ లో ప్రీ క్రిస్మస్ వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ డాక్టర్ గారు హాజరై ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజానికానికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రైస్తవుల ముఖ్యమైన పండుగ క్రిస్మస్ అని ఏసు క్రీస్తు పుట్టినరోజును క్రైస్తవులు పండుగ చేసుకుంటారని అన్నారు. క్రిస్మస్ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో సంతోషాన్ని తీసుకురావాలని, ప్రజలంతా సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కండెం నర్సింహులు గారు,మండల అధ్యక్షులు మక్సుద్ గారు, రామలింగారెడ్డి గారు, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ హర్షద్ అలీ గారు,యుత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నరేష్ గౌడ్ గారు, ముర్జల్ గారు , ఎఎంసి డైరెక్టర్ వంశీ గారు,మొయిజ్, రాజ్ కుమార్ గారు,పాస్టర్లు రవి, రమేష్ , బాబు, జైపాల్,పాల్ రాజ్ కాంగ్రెస్ నాయకులు తదితురులు పాల్గొన్నారు.



# పన్నులతో పేద ప్రజల నడ్డి విరిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర

- వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న గ్రామాలను మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడం సిగ్గుచేటు

**బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి**

**తెలుగు వెలుగు ప్రతినిధి 2024 డిసెంబర్ 20**



పన్నులతో పేద ప్రజల నడ్డి విరిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న గ్రామాలను మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడం సిగ్గుచేటని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నూతన మున్సిపాలిటీల ఏర్పాటులో భాగంగా సంగారెడ్డి జిల్లాలోని గుమ్మడిదల అనుబంధం గ్రామాలను నూతన మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడంపై బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న గ్రామాల ప్రజలను పన్నుల పేరుతో నిరుపేద ప్రజల నడ్డి విరిచేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి కుట్రలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుమ్మడిదల అనుబంధ గ్రామాలను మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడం కారణంగా.. ఉపాధి హామీ పనులు నిలిచిపోవడమే కాక రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని వాపోయారు. అంతేకాక పన్నులు తీవ్రస్థాయిలో పెరిగి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. దేశంలోనే వ్యవసాయ ఆదర్శ మండలంగా పేరు గాంచిన గుమ్మడిదల అనుబంధ గ్రామాలను గ్రామాలుగానే కొనసాగించాలని డిమాండ్ చేశారు.

# పారిశుద్ధ్య కార్మికుడి కుటుంబానికి అండగా నిలిచిన బిజెపి నాయకులు

**తెలుగు వెలుగు ప్రతినిధి పటాన్చెరు 2024 డిసెంబర్ 20**

మృతుడు నరసింహ కుటుంబానికి డబుల్ బెడ్ రూం, 30 లక్షల రూపాయల కేటాయింపు

సంగారెడ్డి జిల్లా బొల్లారం మున్సిపల్ లో గత నెల లో పారిశుద్ధ్య పనులు చేస్తూ ప్రమాదవశాత్తు మృతి చెందిన నరసింహ కుటుంబానికి డబుల్ బెడ్ రూం, ముప్పై లక్షల రూపాయలు కేటాయించడం తో తమకు న్యాయం చేసిన అందరికీ మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా నరసింహ మృతి చెందిన రోజున వారి కుటుంబానికి అండగా నిలిచి, తమ కుటుంబానికి న్యాయం జరిగేలా చేసిన మెదక్ ఎంపీ రఘునందనరావు, జిల్లా కలెక్టర్ క్రాంతి,బిజెపి పార్టీ బొల్లారం మున్సిపల్ శాఖ అధ్యక్షుడు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి, జిల్లా పార్టీ నాయకులు రవీందర్ రెడ్డి, శ్రీకాంత్ చారి లకు ఆ కుటుంబసభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమ కుటుంబానికి అండగా నిలబడి తమకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చిన కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి కృషి మరువలేనిది అని అన్నారు. మెదక్ ఎంపీ రఘునందనరావు తో చర్చించి జాతీయ స్థాయి అధికారులతో మాట్లాడి తమ కుటుంబానికి ఆర్థిక సహాయం అందేలా చేయడంలో ఆనంద్ కృష్ణారెడ్డి పాత్ర మరువలేనిదని వారు అన్నారు. అంతేకాకుండా బొల్లారం మున్సిపల్ పరిధిలోని అందరు కౌన్సిలర్లు తమ కుటుంబానికి అండగా నిలబడి తమకు డబుల్ బెడ్ రూం కేటాయించడంలో సహాయసహకారాలు అందించడం పట్ల వారు కృతజ్ఞతలు వ్యక్తపరిచారు.మృతుడు నరసింహ కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ తమ పార్టీ ఎప్పుడూ పేదలకు సాయం చేయడం లో ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. మెదక్ ఎంపీ రఘునందనరావు, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సహకారం వల్లే మృతుని కుటుంబానికి న్యాయం జరిగేలా చేయగలిగామని, జాతీయ స్థాయి కర్మ చారి అధికారులతో సంప్రదింపులు జరిపి ఆయన ముప్పై లక్షల రూపాయలు కేటాయించేలా చేయడం జరిగిందని తెలిపారు. నిరుపేదలకు ఎటువంటి కష్టం వచ్చినా ముందుండి ఆయా కుటుంబాలను ఆదుకుంటూ తనవంతు కృషి చేస్తానని మరో సారి ఆయన ఉద్ఘాటించారు.



# కనీసభ్యాసన సామర్థ్యాలు ఎఫ్.ఎల్.ఎన్ ద్వారా సాధ్యం

**మండల విద్యాధికారి ఎన్ శంకర్**

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )**

ఈ రోజు ఆత్మకూరు కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమికోన్నత పాఠశాల అంకేనపల్లి మరియూ ప్రాథమికోన్నత పాఠశాల చందాపూర్ లను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. %ఖీూచీ% లో భాగంగా విద్యార్థులకు వర్కుబుక్ , పాఠ్యాప్రణాళిక , పాఠ్య పుస్తకాలను సమన్వయం చేస్తూ పాఠ్యాంశాలు జరగాలని మండల విద్యాధికారి సూచించారు,%ూూాజ% తీర్మానాల ద్వారా పాఠశాలలు అభివృద్ధి చేసుకోవాలి మధ్యాహ్న భోజన విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమాదేవి ,ప్రసాద్ %ూూాజ% చైర్మన్ కళావతి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.





# కేటీఆర్ పై అక్రమ కేసు పెట్టడం దుర్మార్గం

**ఈ కార్ రేసు ద్వారా హైదరాబాద్ ప్రతిష్టను ప్రపంచవ్యాప్తంగా పెంచిన కేటీఆర్.**

**నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి.**

**వరంగల్ జిల్లా ప్రతినిది , తెలుగు వెలుగు**

వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో ఏర్పాటు చేసిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో పాల్గొన్న నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేటీఆర్ పైన అక్రమ కేసులు పెట్టి జైల్లో ఉంచాలని చూస్తుంది ఈ కార్ రేస్ ద్వారా హైదరాబాద్ ప్రతిష్టను ప్రపంచవ్యాప్తంగా పెంచిన కేటీఆర్ పైన అక్రమ కేసు పెట్టడం దుర్మార్గం మున్సిపల్ శాఖ మంత్రిగా మాజీ మంత్రి కేటీఆర్ ఐటీతో పాటు హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాల పైన అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టాలని కుట్రతో పరిపాలన చేస్తున్నది ప్రజా సంక్షేమం కోసం పాలన చేయడం లేదు ప్రజలు అనేక రకాల సమస్యలతో సతమతమవుతుంటే పరిపాలనను గాలికొదిలేసి కుట్ర రాజకీయాలు చేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ సాంస్కృతి చరిత్ర పైన దాడి చేస్తున్నది రేవంత్ ప్రభుత్వం తెలంగాణ తల్లి రూపాన్ని మార్చినారు తెలంగాణ గేయాన్ని మార్చినారు తెలంగాణ ఉనికిని చరిత్రను మార్చే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంది తెలంగాణ వ్యతిరేకుల ఎజెండాతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది ఫార్ములా ఈ రేస్ పైన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారం ఇది దేశ ప్రతిష్టకు భంగం కలుగుతుంది ఈ రేస్ లో అవినీతి జరగలేదని స్వయంగా వారి మంత్రిగారి చెపుతున్నారు కేవలం రూల్స్ వాయులేషన్ మాత్రమే అంటున్నారు దీనికి ఏసీబీ కేసు ఎలా వర్తిస్తుందో ప్రభుత్వం చెప్పాలి. ఈ రేస్ ఫార్ములా అంశం పైన అసెంబ్లీలో చర్చ పెట్టమంటే కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ సర్కార్ ఎందుకు భయపడుతుంది ఓటుకు నోటు తో పట్ట పగలు దొరికిన దొంగ రేవంత్ కుట్రపూరితంగా కక్షతో ఎన్ని అక్రమ కేసులు పెట్టిన న్యాయపరంగా బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుంది నర్సంపేట మున్సిపాలిటీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచిన ఎమ్మెల్యే సంవత్సర కాలంలో తెచ్చిన నిధులు జీరో గుండు సున్న. బిఆర్ఎస్ ప్రభుత్వం నేను ఎమ్మెల్యేగా తెచ్చిన అభివృద్ధి నిధులను పనులను ఆపివేసి టెండర్లను రద్దు చేసినారు గెలిచిన ఎమ్మెల్యే కాంట్రాక్టర్ గా కొత్తగా టెండర్లు వేసి నేను తెచ్చిన నిధులనే అభివృద్ధి పనులుగా చూపిస్తున్నారు. టి యు ఎఫ్ ఐ డి సి. నుండి తెచ్చిన 50 కోట్ల నిధుల పైన తప్పుడు ప్రచారం చేసి కోర్టుకు వెళ్లిన కాంగ్రెస్ నాయకులు ఈరోజు ఏ ముఖంతో ఆ నిధులతో మేము అభివృద్ధి చేస్తున్నామని



చెబుతున్నారు . టి యు ఎఫ్ ఐ డి సి. నిధుల పైన గెలిచిన ఎమ్మెల్యే ఒక్కరోజైనా సమీక్ష సమావేశం నిర్వహించారా . టి యు ఎఫ్ ఐ డి సి. నిధులను కాంగ్రెస్ ప్రభుత్వమే ఇచ్చింది అని చెప్పే ధైర్యం కాంగ్రెస్ నాయకులకు ఉందా. ఆరు కోట్ల నిధులతో నర్సంపేట మున్సిపాలిటీలో పాకాల ఆడిటోరియంను నిర్మిస్తె, ఎందుకు ప్రారంభించడం లేదు. మరో ఆరు కోట్లతో మున్సిపాలిటీలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను మంజురుచేస్తే ఎందుకు పూర్తి చేయడం లేదు. శాశ్వత మంచి నీటి పథకం కోసం అర్బన్ మీషన్ భగీరథ పథకం ద్వారా నిధులు తీసుకువచ్చాను పనుల ఎందుకు నిలిచిపోయాయి మెడికల్ కళాశాల జిల్లా హాస్పిటల్ నర్సింగ్ కళాశాలలను పట్టించుకునే దిక్కులేదు వాటి అభివృద్ధిలో పురోగతి లేదు.పేద ప్రజల వైద్యాన్ని గాలికి వదిలేశారు ఓపి. కొత్త హాస్పిటల్లో ఐ పి. పాత హాస్పిటల్లో నడిపిస్తున్నారు నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధికి గెలిచిన ఎమ్మెల్యే ఏ పద్ధతిలో అభివృద్ధి నిధులు సాధించారో చెప్పగలరా మున్సిపల్ శాఖ మంత్రి గా ఉన్నా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ని ఒక్కరోజైనా ఎమ్మెల్యే కలిసి నర్సంపేట అభివృద్ధి పైన చర్చించారా. ముఖ్యమంత్రి . ఎమ్మెల్యే మధ్య ఉన్న చిల్లర పంచాయితీతో నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి ఆగిపోయింది. నేను తెచ్చిన నిధులు దొంగ జీవోలు అని అన్నారు కదా మరి నీ సొంత కంపెనీతో కాంట్రాక్టు పనులు ఎలా చేస్తున్నావు. మీడియా మిత్రులకు నా విజ్ఞప్తి నియోజకవర్గ అభివృద్ధి పైన డిబేట్ పెట్టండి సంవత్సరం కాలంలో వారు చేసిన పనులు ఏమిటో నేను తెచ్చిన నిధులు ఏంటో చర్చిద్దాం.జర్నలిస్టులకు ఇండ్ల నిర్మాణం టెండర్లు ఎందుకు రద్దైనవి ప్రభుత్వ భూముల ఆక్రమణ భూ వివాదాలు ,అవినీతి,పోలీస్ అక్రమకేసులు,అరాచకాలు పెరిగినవి. కోటి రూపాయల ప్రజాధనం వృధా చేసి ప్రజా సంఘాలకు ప్రజలకు ఉపయోగపడే ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ను క్యాంప్ ఆఫీస్ గా మార్చుకున్నారు ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు, ఆర్ఎస్ఎస్. రాష్ట్ర మాజీ డైరెక్టర్, మున్సిపల్ వైస్ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షులు, మాజీ మార్కెట్ చైర్మన్, మాజీ ఎంపీపీలు జడ్పిటిసిలు, కౌన్సిలర్లు, నియోజక వర్గ పట్టణ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రావులపల్లిలో పూజ గదిలో దీపం అంటుకొని ఇల్లు ధగ్నం

**తెలుగు వెలుగు డిసెంబర్ 20 శంకర్‌పల్లి**

శంకర్‌పల్లి మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో అగ్నిప్రమాదం జరిగింది. శుక్రవారం స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గౌండ్ల మాధవి రోజు మాదిరిగా దీపం పెట్టి తన పని నిమిత్తం బయటికి వెళ్ళగా దీపం కింద పడి బట్టలు అంటుకోవడంతో బీరువాలోకి మంటలు వెళ్లి బీరువాలో ఉన్న బట్టలు తగలబడి చాలా ఆస్తి నష్టం జరిగిందని తెలిపారు. రూ. 90 వేల ఆస్తి నష్టం జరిగిందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. తన భర్త 14 ఏళ్ల క్రితమే మతిస్థిమితం లేక వెళ్లిపోయాడని ఆమె తెలిపింది.ప్రభుత్వం ఆదుకోవాలని ఆమె కోరారు.



# కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా బహిరంగ క్షమాపణలు చెప్పాలి

**-వర్ధన్నపేటలో అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం చేసిన మాల మహానాడు నేతలు**

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా బహిరంగ క్షమాపణలు చెప్పాలని మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి గొర్రె రమేష్ డిమాండ్ చేశారు.శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ మాల మహానాడు ఆధ్వర్యంలో ధర్నా చేపట్టి,కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం సహా ప్రపంచ దేశాలు ఎంతగానో గౌరవించే అంబేద్కర్ పట్ల అమిత్ షా అగౌరవపరిచే విధంగా ప్రస్తావించడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు.దేశ ప్రధాని,బీజేపీ జాతీయ అధ్యక్షులు,కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా బేషరతుగా అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవడంతో పాటు అంబేద్కర్ వాదులకు దళిత సంఘాల నేతలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు బెజ్జం పాపారావు, బంగారు సదానందం,రవి,బందెల ప్రవీణ్,బొగ్గుల కొమ్మాలు,స్వామి, లింగాల రంజిత్,కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.



# ఔరంగజేబు వారసుడు రిక్షాలు నడుపుతున్నాడు

**దేవాలయాలను కూల్చివేసి, పాడు చేయడంతోనే ఈ దుస్థితి**

**సీఎం యోగి ఆదిత్యనాథ్ సంచలన వ్యాఖ్యలు**

**అయోధ్య, డిసెంబర్ 20 తెలుగు వెలుగు:**

సనాతన ధర్మం ప్రాముఖ్యత గురించి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ సనాతన ధర్మం సురక్షితంగా ఉంటేనే ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఉన్నారని అన్నారు. ఆపద సమయంలో ప్రతి వర్గానికి.. మతానికి ఆశ్రయం కల్పించిన ఏకైక మతం సనాతన ధర్మం అని చెప్పారు. అయితే ఇలా హిందువులకు ఎప్పుడైనా ఆశ్రయం ఇవ్వడం జరిగిందా అనడమే కాదు.. ఇప్పుడు బంగ్లాదేశ్‌లో, అంతకు ముందు పాకిస్థాన్‌లో, ఆఫ్ఘనిస్తాన్‌లో ఏం జరిగిందని ప్రశ్నించారు. అయోధ్యలో జరిగిన ఓ కార్యక్రమంలో సీఎం యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ.. 'దేశంలోని సనాతన ధర్మానికి గర్వకారణమైన స్థలాలను ధ్వంసం చేసిన వ్యక్తులు ఎవరు? ఎందుకు అలా చేశారని తాను అడగాలనుకుంటున్నానని అన్నారు. అంతెందుకు ఇలాంటి ధ్వసం వెనుక వారి ఉద్దేశం ఏమిటంటే.. ఇలాంటి అనాగరిక చర్యల ద్వారా మొత్తం భూమిని నరకం చేయాలనే కుట్రలో ఒక భాగం అని చెప్పారు.



# డిగ్రీ 2, 4, 6 సెమిస్టర్ల తరగతులకు హాజరుకండి

**డాక్టర్ కాంపల్లి శంకర్ ప్రిన్సిపాల్.**

**ఆదిలాబాద్ బ్యూరో తెలుగు వెలుగు డిసెంబర్ 20**

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రస్తుత 2024-25 విద్యా సంవత్సరంలో చదువుతున్న విద్యార్థులు ఈనెల 21వ తేదీ నుంచి ప్రారంభం కానున్న 2, 4, 6 సెమిస్టర్ల తరగతులకు హాజరుకావాలని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. 1, 3, 5 సెమిస్టర్లు పూర్తి చేసుకున్న బీఏ, బీకాం, బీఎస్సీ ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరాల విద్యార్థిని విద్యార్థులు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు. ఈ మేరకు కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి అధికారికంగా ఉత్తర్వులు వెలువడ్డాయని వివరించారు. 21వ తేదీ నుంచి నిర్విరామంగా తరగతులు జరుగుతాయని అందుకు తగిన ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. కాగా,1, 3, 5 సెమిస్టర్లకు సంబంధించి వాయిదా పడిన మూడు పరీక్షలు ఈనెల 27, 28, 30వ తేదీలలో యధావిధిగా జరుగుతాయని ప్రిన్సిపాల్ స్పష్టం చేశారు. విద్యార్థులు ఈ విషయాన్ని గమనించి తరగతులకు హాజరుకావాలని, పరీక్షలను కూడా విజయవంతంగా రాయాలని కోరారు.



# ఇల్లందు సూపర్ మార్కెట్ లో సామాన్లు కొంటున్నారా.. జర భద్రం

## ఇల్లందు సూపర్ మార్కెట్స్ లో పాడై పోయిన వస్తువుల అమ్మకం

నిద్ర మత్తులో ఫుడ్ సేఫ్టీ అధికారులు,తనిఖీలు, చెకింగ్లకు స్వస్తి

ఏజెన్సీ ప్రాంత ప్రజలే ఎజెండాగా మోసాలు ఇష్టారాజ్యాంగ అమ్మకం

విచ్చలవిడిగా సూపర్ మార్కెట్స్ నెలకొల్పి చిన్న పిల్లలు తినే చిరుధాన్యాలు, వస్తువులు పాడై పోయినవి, ఎక్స్పైరీ డేట్స్ అయినా సామాన్లు అమ్మకం

ఇల్లందు ఎంఆర్ఓ గారు,మున్సిపల్ కమిషనర్ గారు ప్రజల ఆరోగ్యం కాపాడటం కూడ మి బాధ్యతే

ఇల్లందు శ్రీ గాయత్రి సూపర్ మార్కెట్లో నిర్వాకం

**భద్రాద్రి కొత్తగూడెం ఇల్లందు: తెలుగు వెలుగు బ్యూరో**

ఇల్లందు పట్టణ పరిసర ప్రాంత ప్రజల ప్రజారోగ్యం అంటే యంత్రాంగానికి చులకన అయి పోయినట్లు కనిపిస్తోంది.సూపర్ మార్కెట్ లు ఒకరికి మించి ఒకరు నిత్య అవసర వస్తువుల విషయంలో ప్రజల్ని లూటి చేస్తూ అధిక ధరలకు వస్తువులను అమ్మడమే కాకుండా ఎక్స్పరీ డేట్ అయిపోయిన వస్తువులను, పాడై పోయిన వస్తువులు కూడ గుట్టు చప్పుడు కాకుండా అమ్మేస్తున్నారు.మాది తక్కువ ధర అంటే లేదు లేదు మా దగ్గర తక్కువ అని లేదు మా దగ్గర నాణ్యమైన వస్తువులు దొరుకుతుంది అంటే లేదు మా దగ్గర నాణ్యమైన వస్తువులు దొరుకుతాయి అని మా దగ్గర ఎంఆర్పి అంటే కాదు కాదు మా దగ్గర ఎంఆర్పి అంటూ ప్రజలను మభ్య పెట్టి లూటి చేస్తున్నారు.చివరికి ప్రజల ప్రజారోగ్యాన్ని పైవాడి దయకు వదిలేస్తున్నారు. దీంతో ఇల్లందు వ్యాప్తంగా నిత్యవసార కిరాణా సామాన్లు సూపర్ మార్కెట్ లలో కొంటె రోగాలకు కేరాఫ్గా మారుతున్నాయి.పట్టించుకునేవాళ్లు కనుచూపు మేరలో కనబడకపోవడంతో వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తు న్నారు. తాజా అనే మాటకు ఎప్పుడో స్వస్తి పలికేశారు.ఇల్లందు మున్సిపాలిటీ




కేంద్రంలో విచ్చలవిడిగా సూపర్ మార్కెట్స్ నెలకొల్పి చిన్న పిల్లలు తినే చిరుధాన్యాలు, వస్తువులు పాడై పోయినవి ఎక్స్పైరీ డేట్స్, అమ్ముతున్నారు.శుక్రవారం శ్రీ గాయత్రి సూపర్ మార్కెట్ లో ఓ వ్యక్తి గ్రీన్ బఠాణిలు కొన్నారు వాటిని తీసుకోని ఇంటికి వెళ్లి చుస్తే మొత్తం పురుగులు పట్టి ఉండటంతో అవ్వక్కయ్యారు. ఊరి నుండి తిరిగి షాప్ కి వెళ్లి రిటర్న్ చెయ్యాల్సిన పరిస్థితి. పురుగులు పట్టినవి పాడై పోయినవి అని తెలిసిన కూడ వాటిని షాపుల్లో ఉంచి చాకచక్యంగా అమ్మేస్తునారు.

**ఏజెన్సీ ప్రాంత ప్రజలే ఎజెండాగా మోసాలు ఇష్టారాజ్యాంగ అమ్మకం**

ఇల్లందు పట్టణం విడిచి పెడితే దాదాపు 30కిలోమీటర్ల సారుండింగ్లో ఉండే అతి పెద్ద పట్టణమే ఇల్లందు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రజలే నివసిస్తారు వారికి ఏ ఒక్క నిత్యావసర వస్తువులు కావాలి అనుకున్న వారు వచ్చేది ఇల్లందు పట్టణానికె ఇదే ఆసరా చేసుకున్న కొంతమంది వ్యాపార వేత్తలు సూపర్ మార్కెట్స్ నేల్కొల్పి లూటికి పాల్పడుతున్నారు. ఏజెన్సీ ప్రజల నిరక్షరాస్యతను, అమాయకత్వాన్ని అడ్డు పెట్టుకొని తెలివిగా వారిని గుర్తించి ఎక్సపైరి అయిపోయిన, పాడై పోయిన వస్తువులను వారికి కట్టబెట్టి అందిన కాడికి దోచుకుంటున్నారు. ఏ వస్తువు ఇచ్చిన ఎక్సపైరి డేట్ చూసుకోలేరు అలాగే ప్యాకెడ్ సామాన్లు ఉండటం వలన అవి మంచివా, పాడై పోయినవా అనేది గుర్తించలేరు అలాగే ప్యాకెడ్




వస్తువులని ఓపెన్ చేసి చూసే అవకాశం లేనందున అలాగే కొనుక్కొని వెళ్లాల్సిన పరిస్థితి. తీరా ఇంటికి వెళ్లి చూసాక పాడై పోయిన వస్తువులు దర్శనం ఇస్తాయి రిటర్న్ చేద్దామంటే ఎంత కాదన్నా దాదాపు 30కిలోమీటర్లు తగ్గకుండ దూరం ఒకవేళ ఎవరైనా మరుసటి రోజు రిటర్న్ చేద్దామని వచ్చిన నువ్వు మా దగ్గర తీసుకోలేదు అని సూపర్ మార్కెట్ యజమానులు వారి అమాయకత్వం చూసుకొని బుకైస్తారు. ఏమి మాట్లాడాలో ఎవరికి చెప్పుకోవాలో తెలియని అమాయక జనం మోస పోయాం అని బాధపడుతూ వచ్చిన దారినే తిరిగి వెళ్లి పోవాల్సిన పరిస్థితి.

**నిద్ర మత్తులో ఫుడ్ సేఫ్టీ అధికారులు,తనిఖీలు, చెకింగ్లకు స్వస్తి**

ఇల్లందు పట్టణంలో గత కొద్దీ రోజులుగా సూపర్ మార్కెట్లు,బేకరీలు, మాంస షాపులు ఇష్టారాజ్యాంగ పాడై పోయిన వస్తువులు, బేకరిలో చిన్న పిల్లలు తినే చిరు తిండ్లు, మాంస కేంద్రాల్లో పాడై పోయిన కుళ్ళి పోయిన మాంసాన్ని ఫ్రిడ్జ్లో పెట్టి అమ్మేస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న పట్టించుకునే నాథుడే లేడు ఈ మధ్య కాలంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు ఎప్పుడు వచ్చి తనిఖీలు చేసిన పాపాన పోలేదు. అస్సలు ఇల్లందుకు ఫుడ్ సేఫ్టీ అధికారులు ఉన్నారా?. ఉంటె ఎందుకు తనిఖిలు చెయ్యడం లేదు?.లేకపోతే వారి బాధ్యతను మరిచి నిద్రవస్తాలో ఉన్నారా అని సగటు ఇల్లందు వాసి నుండి ఉత్పన్నం అవుతున్న ప్రశ్న. ఇకనైనా ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేపట్టి అమాయక ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్న,ధనం కోసం అడ్డ దారులు తొక్కుతున్న ఈ దూర్మార్గ దుకాణదారుల పై కోరాడ ఝూలిపించి వారి షాపులను మూసి వేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

**ఇల్లందు ఎంఆర్ఓ గారు,మున్సిపల్ కమిషనర్ గారు ప్రజల ఆరోగ్యం కాపాడటం కూడ మి బాధ్యతే**


ఇల్లందు ఎంఆర్ఓ గారు మరియు మునిసిప్పల్ కమిషనర్ గారు ఇల్లందు లో ఈ సూపర్ మార్కెట్ పేరిట పెద్ద పెద్ద షాపులు పెట్టుకొని ప్రజలకు పాడైన ఆహార పదార్థాలు అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్న దొంగల బారి నుండి ప్రజల్ని రక్షించే బాధ్యత మీపై కూడ ఉంది.ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న శ్రీ గాయత్రి సూపర్ మార్కెట్ లాంటి వారి షాపులను తనిఖీ చేసి చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత మి పై ఉంది.కాబట్టి ఇలాంటి అడ్డ దారులు తొక్కే వ్యాపారస్థుల నుండి ప్రజల్ని కాపాడండి.

# తండ్రిని కోల్పోయిన పేద విద్యార్థికి వ్యాక్ ఫౌండేషన్ చేయూత

## -ఆర్థిక సహాయం అందజేసిన డాక్టర్ వన్నాల వెంకటరమణ

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

తండ్రిని కోల్పోయిన పేద విద్యార్థికి వ్యాక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ వన్నాల వెంకటరమణ చేయూతనందించారు.వరంగల్ నగరానికి చెందిన మార్గం సత్యం అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురై తన కుమారుడు మార్గం చరణ్ పాఠశాల ఫీజు కొరకై సమైక్య వ్యాక్ ఫౌండేషన్ ను సంప్రదించారు.తన తల్లితో సహా మేనమామ ఇంటి వద్ద కేసముద్రంలో నివాసం ఉంటున్న విషయం తెలుసుకొని మనసు చలించిన వ్యాక్ సమైక్య పౌండేషన్ జనరల్ సెక్రెటరీ, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ విద్యార్థి చదువుల నిమిత్తం పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి ఉన్నంత చదువుల్లో ఉత్తమమైన ఫలితాలు సాధించాలని ప్రోత్సహించారు. డాక్టర్ వన్నాల వెంకటరమణ, సోదరుడు డాక్టర్ వన్నాల అరవింద్ కుమార్ స్థాపించిన సమైక్య వ్యాక్ ఫౌండేషన్ ద్వారా సుమారు 600 పై చిలుకు కుటుంబాలకు నెలకు 10 కిలోల బియ్యం,పలు ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి,వారి కంటి చూపు కొరకు ఆపరేషన్లు చేయించడం జరిగిందన్నారు. అంతేకాకుండా తల్లిదండ్రులను కోల్పోయిన అనాథ పిల్లల చదువుల కొరకు ఆర్థిక సాయం, ప్రభుత్వ పాఠశాలలో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని డాక్టర్ వన్నాల వెంకట రమణ తెలిపారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్,ప్రధాన కార్యదర్శి భాగం హరిశంకర్,జిల్లా కార్యదర్శి గడల కుమార్, భారతీయ జనతా పార్టీ యువ మోర్చా నాయకులు అపురూప సాయి,తిలక్,చిలువేరు లక్ష్మణ్, నాగవల్లి మధు,తదితరులు పాల్గొన్నారు.



# నేరాలకు పాల్పడితే చర్యలు తప్పవు

## సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

వరంగల్ మహానగరంలో నేరాలకు పాల్పడిన వారిపై చర్యలు తప్పవని నిందితులు ఎంత వారైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదని .. హనుమకొండ సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా అన్నారు.. శుక్రవారం హనుమకొండలోని(సుబేదారి) హౌసింగ్ బోర్డ్ కాలనీలో హనుమకొండ ఏసిపి కె. దేవేందర్ రెడ్డి ముగ్గురు ఇన్స్పెక్టర్ లు సుబేదారి ,హనుమకొండ, కే యు సి, లతో కలసి సైబర్ క్రైమ్ , మైనర్ బాలురు వాహనాలు నడపటం, నేరాలు, అసాంఘిక కార్యకలాపాలు డ్రగ్స్,గంజాయి ఇతర నేరాలు జరుగుతున్నాయా.ఎవరైనా అనుమానితుల పట్ల స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయవచ్చని స్థానిక కాలనీవాసులకు అవగాహన కల్పించిసంబంధించినవి, పత్రాలు లేని వాహనాలు ఉండగా వాటిని సీజ్ చేయడం జరిగింది. కార్డెన్న్ సెర్చ్ నిర్వహించారు.ఎవరైనా అనుమానం కలగే విధంగా ఉన్నట్లు గుర్తించినట్లయితే .కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని అన్నారు.స్థానిక పోలీస్ స్టేషన్లకు తెలియపరచాలని ప్రజలకు అవగాహన కల్పించారు. 20 టూ వీలర్స్ ,6 ఆటోలు ని సీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుబేదారి ఇన్స్పెక్టర్ పి సత్యనారాయణ రెడ్డి, హన్మకొండ ఇన్స్పెక్టర్ వై సతీష్., యూనివర్సిటీ ఇన్స్పెక్టర్ రవికుమార్ మరియు సబ్ ఇన్స్పెక్టర్లు 10, 100 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# 1,176 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్

## స్టాక్ మార్కెట్లలో మరో భారీ పతనం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 20తెలుగు వెలుగు:**

దేశీయ స్టాక్ మార్కెట్లలో నష్టాల పర్వం కొనసాగుతోంది. వరుసగా ఐదో రోజు సూచీలు నష్టోయాయి. విదేశీ మదుపరుల అమ్మకాలు, అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు మన మార్కెట్లపై ప్రభావం చూపాయి. ఈరోజు ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 1,176 పాయింట్లు నష్టపోయి 78,041కి పడిపోయింది. నిఫ్టీ 364 పాయింట్లు కోల్పోయి 23,587కి దిగజారింది.



# కె టి ఆర్ పై కేసు రాజకీయ కుట్ర:

## ఆందోల్ మాజీ ఎం ఎల్ ఏక్రాంతి కిరణ్

**తెలుగు వెలుగు ప్రతినిధి పటాన్చెరువు 2024 డిసెంబర్ 20**



ఈ ఫార్ములా రేస్ విషయంలో ఉద్దేశపూర్వకంగానే పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కె టి ఆర్ పై కేసు నమోదు చేశారు. కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలంటూ వివిద రూపాలుగా ప్రభుత్వం పై ఒత్తిడి చేస్తున్నందుకు కక్ష్య సాధింపుకు పాల్పడు తుంది ప్రభుత్వం. ప్రతిపక్ష నాయకుడిగా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియపరుస్తున్నారు. అవినీతితో కూడిన ప్రభుత్వ విధానాలను బట్టబయలు చేస్తున్నారు. దీన్ని సహించలేకపోతున్న రేవంత్ ప్రభుత్వం కె టి ఆర్ పై కక్ష్య కట్టి కేసు నమోదు చేసింది. ప్రజాస్వామ్యం లో ప్రతిపక్షం నిర్వహించాల్సిన బాధ్యతను కె టి ఆర్ నెరవేర్చుతుంటే నిరంకుశ విధానాలతో గొంతునొక్కే ప్రయత్నం చేస్తున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు. కోటి ఆశలతో ఏర్పడ్డ తెలంగాణ కె సి ఆర్ గారి నాయకత్వంలో పదేళ్ళు ప్రశాంత వాతావరణంలో లో గణనీయమైన అభివృద్ధి ని సాధించింది. కె సి ఆర్ నాయకత్వంలో దేశంలోనే ధనిక రాష్ట్రంగా అవతరించింది. కానీ ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఇమేజ్ ను దెబ్బతీసే కుట్ర చేస్తున్నది. ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రజలను ఇక్కట్లపాలు చేస్తున్నారు. తెలంగాణ అంటేనే నిరంకుశపాలన అనే విధంగా ఉంది ప్రస్తుత పరిస్థితి. ప్రభుత్వ విధానాన్ని తీవ్రంగా ఖండిస్తూ కె టి ఆర్ పై పెట్టిన కేసును వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్న. రాజకీయ కక్ష సాధింపులు, డైవర్షన్ మాటలు మానుకుని పాలనపై దృష్టి పెట్టాలని కోరుతున్న. క్రాంతి కిరణ్ మాజీ ఎం ఎల్ ఏ

# సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి..

## ఉద్యోగుల క్రమబద్ధీకరణ హామీని కాంగ్రెస్ నిలబెట్టుకోవాలి..

**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 20**

కరీంనగర్లో ఉద్యోగుల నిరవధిక సమ్మె కు మంచిర్యాల బిజెపి జిల్లా అధ్యక్షుడు వెరబెల్లిరఘునాథ్ సంఘీభావం..ప్రభుత్వ వైఖరిపై మండిపాటు...సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం ఉద్యోగుల క్రమబద్ధీకరణ ను వెంటనే చేపట్టాలని మంచిర్యాల బిజెపి జిల్లా అధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ డిమాండ్ చేశారు.కరీంనగర్ కలెక్టరేట్ వద్ద గత 11 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు శుక్రవారం రోజున రఘునాథ్ సంఘీభావం ప్రకటించి, సమ్మె దీక్ష శిబిరంలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. సమగ్ర శిక్షా అభియాన్ లో కాంట్రాక్ట్ పద్ధతిపై విధులు నిర్వర్తిస్తున్న వేలాది మంది కార్మికులు గత కొద్దిరోజులుగా రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా లేదన్నారు. సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు కాంట్రాక్ట్ పద్ధతిన దాదాపు 20 ఏళ్లుగా పనిచేస్తున్నారని, వీరికి కనీస వేతనాలను అమలు చేయడం లేదని వాపోయారు. హెల్త్ కార్డులకు నోచుకోలేదని, ఉద్యోగులు చనిపోతే కనీసం ఆర్థిక సాయం కూడా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయడంతోపాటు తమ సమస్యలను పరిష్కరిస్తామని గత అసెంబ్లీ ఎన్నికల ముందు పీసీసీ అధ్యక్ష హెూదాలో రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినా నేటికీ అమలు చేయడం లేదన్నారు. సర్వశిక్షా అభియాన్ కార్యక్రమాల అమలు కోసం కేంద్రం 60 శాతం నిధులను ఎప్పటికప్పుడు మంజూరు చేస్తోందని, రాష్ట్రం వాటా విడుదల చేయడం లేదని పేర్కొన్నారు. కేంద్రం ఇచ్చిన నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లిస్తున్నారన్నారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే వరకు ప్రభుత్వాన్ని విడిచి పెట్టేది లేదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తా ళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ నాయకులు లోకాజిని పరామర్శించిన

## మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి డిసెంబర్ 20 తెలుగు సత్తా న్యూస్**

వనపర్తి 25వ వార్డుకు చెందిన బి.ఆర్.ఎస్ నాయకులు లోకాజీ ఇటీవల ప్రమాదానికి గురై యశోద హాస్పిటల్ నందు చికిత్స తీసుకుంటున్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఐసియు లో ఉన్నా లో కాజీని పరామర్శించిన ధైర్యం చెప్పారు. బయపడవోద్దని అన్నివిధాలుగా తన సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు.యశోద హాస్పిటల్ మేనేజ్మెంట్ తో మాట్లాడి లోకాజీ తనకు అప్పుడని అన్ని రకాల జాగ్రత్తలు తీసుకొని మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. లోకాజీ స్పందించిన తీరును బట్టి త్వరగా కోలుకుంటాడని అధైర్యపడవద్దని కుటుంబ సభ్యులకు తెలిపారు.



# డిగ్రీ కళాశాల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలకు ఆహ్వానం

## ముఖ్య అతిథిగా ఆహ్వానం

## మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి డిసెంబర్ 20 తెలుగు వెలుగు న్యూస్**

వనపర్తి రాణిలక్ష్మీదేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాల 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు 22.12.2024 రోజు జరగనున్నాయి.

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ని ముఖ్య అతిథిగా పాల్గొనాలని ఆహ్వాన కమిటీ ఆహ్వానించింది.ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కళాశాల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్న ఆహ్వాన కమిటీకి అభినందనలు తెలిపారు.కమిటీ సభ్యులు శాలువాతో మాజీ మంత్రిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆహ్వాన కమిటీ సభ్యులు మాజీ జాయింట్ కలెక్టర్ చీర్ల.శ్రీనివాసులు,లెక్చరర్ గులాం హుస్సేన్,పి.పి కిరణ్ కుమార్ రెడ్డి,మాజీ వైస్ చైర్మన్ వాకిటి.శ్రీధర్,అఖిల పక్షం అధ్యక్షులు జి.సతీష్ యాదవ్,శ్రీనివాస్ రెడ్డి ప్రభాకర్,బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు నందిమల్ల.అశోక్, మాణిక్యం పాల్గొన్నారు.



# త్వరలోనే ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం :

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**అమరావతి, డిసెంబర్ 20 తెలుగు వెలుగు:**



త్వరలో మహిళలకు ఉచిత బస్ సదుపాయం కల్పిస్తామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రకటించారు. ప్రజలకు అందుబాటులో ఏపీఎస్ఆర్టీసీ ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని వ్యాఖ్యానించారు. ద్వారకా బస్ స్టేషన్‌లో ఏపీఎస్ఆర్టీసీ డోర్ డెలివరీ సర్వీస్‌ను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... కార్గో సర్వీస్‌ను డోర్ డెలివరీ ప్రారంభించటం సంతోషంగా ఉందని చెప్పారు. గ్రామాల నుంచి నగరాలకు అనుసంధనం చేసే ఘనత ఏపీఎస్ఆర్టీసీ సొంతమన్నారు. ప్రజలకు సేవ చేసే సిబ్బంది మరింత చేరువ కావటానికి డోర్ డెలివరీ సేవలు ప్రారంభించినట్లు తెలిపారు. సంస్థలో పని చేసే వారికి మంచి ఫలితాలు అందించేందు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. భారత్ దేశంలో నంబర్ వన్‌గా ఏపీఎస్ఆర్టీసీను నిలబెడతామని చెప్పారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో మంచి బస్సులను ప్రయాణికుల కోసం సిద్ధం చేశామన్నారు. కొద్ది రోజుల్లో 500 కొత్త బస్సులను అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ప్రయాణికుల భద్రతకు ఏపీఎస్ఆర్టీసీ ముందు ఉంటుందని అన్నారు. కష్ట నష్టాలు ఉన్న ఏపీఎస్ఆర్టీసీ నడుస్తూనే ప్రజలకు సేవ చేస్తూ ఉంటుందని వివరించారు. జగన్ ప్రభుత్వంలో ఆర్టీసీ భూములు అన్యాక్రాంతం జరిగాయని ఆరోపించారు. ఆక్రమణలకు గురైన ఏపీఎస్ఆర్టీసీ భూములు వెనక్కి తీసుకుంటామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు.

# విచారణకు హాజరైన దువ్వాడ శ్రీనివాస్

**శ్రీకాకుళం జిల్లా,డిసెంబర్ 20 తెలుగు వెలుగు:**



వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ మాధురితో కలసి పోలీసుల విచారణకు హాజరయ్యారు. జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై దువ్వాడ అనుచిత వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో అతనిపై స్థానిక జనసేన నేతలు చేసిన ఫిర్యాదుతో కేసు నమోదైంది. నవంబర్ 18 న కేసు నమోదు చేసిన టెక్కలి పోలీసులు.. దువ్వాడకు 41 ఏ నోటీసులు ఇచ్చి.. విచారణకు రావాలని పేర్కొన్నారు. దీంతో దువ్వాడ శ్రీనివాస్ శుక్రవారం మధురితో కలిసి విచారణకు వచ్చారు. కాగా ఆంధ్రప్రదేశ్‌లో సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్సార్‌సీపీ నేతలపై అనేక కేసులు నమోదు కావడం గమనార్హం. ఈ నేపథ్యంలో తాజాగా ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌కు టెక్కలి పోలీసులు షాక్ ఇచ్చారు. విచారణకు హాజరుకావాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌కు 41ఏ నోటీసులు జారీ చేసింది. తాజాగా దువ్వాడ శ్రీనివాస్‌పై జనసేన కార్యకర్తలు పోలీసులకు ఫిర్యాదు చేయగా, పవన్ కళ్యాణ్‌పై దువ్వాడ శ్రీనివాస్ తీవ్ర వ్యాఖ్యలు చేయడంతో స్పందించిన పోలీసులు.. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దువ్వాడ శ్రీనివాస్‌కు నోటీసులు జారీ చేశారు. అయితే నోటీసులపై స్పందించిన ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్.. ఎన్నిసార్లు నోటీసులు ఇచ్చినా తాను భయపడేది లేదన్నారు. టీడీపీ సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జనసేన కార్యకర్తలు దౌర్జన్యానికి పాల్పడ్డారని, వారిపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. తన కారుకు కూడా నిప్పంటించారని, చంపేస్తామని బెదిరించారని వ్యాఖ్యానించారు. జనసేన కార్యకర్తల ఆగడాలపై తాను పోలీస్ స్టేషన్‌లో సాక్షాలతో ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోకపోవడంపై దువ్వాడ శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో రెండేళ్ల క్రితం చేసిన వ్యాఖ్యలకు పోలీసులు ఇప్పుడు 41ఏ నోటీసులు ఇచ్చి అరెస్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని దువ్వాడ శ్రీనివాస్ ఎద్దేవా చేశారు.

## దుర్గా భవాని మాత , మరియు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ మందిరము భూమి పూజ వేడుకల్లో పాల్గొన్న

### డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, పూజ్య శ్రీ సంగ్రామ్ మహారాజ్

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

**నారాయణఖేడ్ డిసెంబర్ 20**



నారాయణఖేడ్ నియోజకవర్గం నిజాంపేట్ మండల పరిధి లోని మాణిక్ నాయక్ తాండ లో దుర్గా భవాని మాత మందిరము మరియు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ల యొక్క మందిరము భూమి పూజలో పాల్గొన్న పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి.పూజ్యశ్రీ సంగ్రామ్ మహారాజ్ ముందుగా తాండ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.వారితో మాణిక్ రెడ్డి మాజీ సర్పంచ్. భీమ్రావు నాయక్. బంగారు రాజు.రాధా కిషన్.జల శంకర్. సాయిలు తండ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# సరదాగా విద్యార్థులతో కాసేపు...

### కాలేజీ డేస్.. వ్యక్తిగత విషయాలు పంచుకున్న నారా భువనేశ్వరి

### విద్యార్థుల ముఖాముఖిలో నారా భువనేశ్వరి

**కుప్పం, డిసెంబర్ 20 తెలుగు వెలుగు:**

ఏపీ సీఎం చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి విద్యార్థులతో ముఖాముఖి సందర్భంగా ఇచ్చిన సమాధానాలలో కాసేపు సరదాగా, కాసేపు సీరియస్‌గా, ఇంకాసేపు గంభీరంగా ఆమె చాలా అంశాలు ప్రస్తావించారు. మిమ్మల్ని చూస్తుంటే నాకు నా కాలేజ్ డేస్ గుర్తుకొస్తున్నాయి. నేనూ మీలాగే సరదాగా ఉండేదాన్ని. కానీ చదువుకుంటుండగానే నాకు చంద్రబాబుతో పెళ్లయిపోయింది. ఆ వయసులో నాకు ఏమీ తెలియదు. అయినా నామీద నమ్మకంతో నా భర్త చంద్రబాబు హెరిటేజ్ ఎండీని చేశారు. ఛాలెంజ్‌గా తీసుకుని పనిచేశా. ఇప్పుడీ స్థితికి చేరుకున్నా. ఎవరైనా సరే, కష్టపడనిదే విజయం ఊరికే రాదు. నా హీరో చంద్రబాబు. ఆయన విజనరీ నాకు ఆదర్శం. భార్యాభర్తల్లో ఎవరైనా ఎదగాలంటే ఎవరో ఒకరు త్యాగం చేయాలి తప్పనిసరిగా. ఆయన నాకిచ్చే సమయం ఉదయం 8.30 గంటలకు. తర్వాత ఆయన తన బాధ్యతల్లో మునిగిపోతారు. ఏదైనా అవసరమై ఫోన్ చేయాలన్నా, పీఏకి చేయాల్సిందే. ఆయన ఫోన్ ఎత్తరు. నేను లోకేశ్ విషయంలో చాలా స్ట్రిక్ట్. నన్ను హిట్లర్ అని పిలిచేవాడు. తన స్నేహితులకు కూడా అలాగే చెప్పేవాడు. చంద్రబాబు రాష్ట్రంకోసం, ప్రజలకోసం పనిచేస్తుంటే సింగిల్ మదర్‌గా పెంచానేమో, లోకేశ్‌ను చాలా క్రమశిక్షణలో పెట్టేదాన్ని. నాడు, నేడు రాజకీయాల్లో ఒక తేడా ప్రధానంగా కనిపిస్తోంది. ఒకప్పుడు లీడర్‌కు అనుచరులు పూర్తి విశ్వాసంగా ఉండేవారు . నేడు ఆ విశ్వాసం, బాధ్యత తగ్గిందనిపిస్తోంది. లోకేశ్ బాబు ప్రజలకు న్యాయం చేస్తాడు. నేను హామీ ఇస్తున్నా. నేను సినిమాలు చాలా తక్కువ చూస్తా. బాలయ్య మూవీలో ఏది నచ్చిందంటే చెప్పలేను. చూసినంతలో సమరసింహారెడ్డి నచ్చిందని చెప్పవచ్చు. డైలాగ్స్ నాకు రావు. అయినా వచ్చినంత చెబుతాను. ఒకేవైపు చూడు, మరోవైపు చూడబాక అనే డైలాగ్. ఏ విషయంలోనైనా ఫోకస్డ్‌గా ఉండాలి. అప్పుడు విజయం వరిస్తుంది. అదే ఈ డైలాగ్‌లో చెప్పారేమో. నేను హైలెవల్ పర్ఫెక్షనిస్టుగా ఉండాలనుకుంటా. అంటే ఏ చిన్న లోపమూ కనిపించకూడదు. ఈ క్రమంలో చాలా అలసిపోతా. ధ్యానం నా స్ట్రెస్ బస్టర్. ఉదయం, సాయంత్రం మెడిటేషన్ చేస్తా. ఇంకా మనవడున్నాడు



నాకు. వాడితో టైం స్పెండ్ చేస్తే కూడా ఒత్తిడి తగ్గిపోతుంది. వాడికి అయిదు సంవత్సరాలు వచ్చేవరకు నా మాట వినేవాడు. ఇప్పుడు నేను ఏం చెప్పినా వినడంలేదు. నాతో ఫైటింగ్ ఎక్కువ. ఎందుకొచ్చిన గొడవని వాడి మాట వినడం అలవాటు చేసుకున్నా. నాకు మ్యాథ్స్ ఇష్టం లేదు. హిస్టరీ ఇష్టం. చంద్రబాబు ఎకనామిక్స్ పీజీ చేశారు. ఆ సబ్జెక్టు కూడా ఇష్టం లేదు. చాలా డ్రై సబ్జెక్టు. ఆయన ఎలా మ్యానేజ్ చేశారో. నాకు మొదట్లో కుక్స్ లేరు. నేనే వంట చేసేదాన్ని, డ్రైవింగ్ కూడా నేనే. మా ఆయనకు డబ్బులు సేవ్ చేసేదాన్ని. ఇప్పటికి కూడా నేను 20-30 మందికి వంటచేసి వడ్డించగలను. అయితే లోకేశ్ చిన్నప్పుడు నామీద ఒకటే కంప్లయింట్ చేసేవాడు. ఎవరైనా అడిగితే మా అమ్మ ఏమీ చేయలేదు. ఒట్టి రసమన్నం పెడుతుంది అనేవాడు. నేను ఇల్లు ఊడుస్తుంటే బెడ్ కిందనుంచి బర్గర్ల బాక్స్‌లు బయటపడేవి. వాడికి బర్గర్లు, స్నాక్స్ అంటే అప్పట్లో చాలా ఇష్టం. ఫ్రెండ్స్‌తో తెప్పించుకునేవాడేమో. ఇప్పటికీ లోకేశ్‌తో ఆ విషయం గురించి చెప్పి, నవ్విస్తుంటా. నాకు బహుమతుల మీద ఆశలేదు. ఆయనను ఎప్పుడూ వాటిని గురించి అడగను. అయితే మా ఫ్రెండ్ హజ్బెండ్ ఒకరు మ్యారేజ్ యానివర్శరీకి ఆవిడకు డైమండ్ రింగ్ కొని ప్రజంట్ చేశారట. నాకు చెప్పింది. నేను కూడా మాయానివర్శరీకి డైమండ్ రింగ్ కొనమని అడిగాను. నువ్వే ఒక డైమండ్, నీకు ఇంకా వేరే డైమండ్ ఎందుకన్నారు. అలా చాకచక్యంగా తప్పించుకున్నారన్న మాట. అంతే, అప్పటినుంచి నేను ఆయననుంచి ఏ బహుమతులూ కోరలేదు.

# కొరియర్‌లో డెడ్‌బాడీ

## పశ్చిమగోదావరి జిల్లాలో కలకలం

**పశ్చిమగోదావరి,డిసెంబర్ 20 తెలుగు వెలుగు:**

పశ్చిమగోదావరి జిల్లాలో ఓ పార్సిల్ కలకలం సృష్టించింది. సాధారణంగా పార్సిల్‌లో ఏమైనా వస్తువులు వస్తాయి కానీ పశ్చిమగోదావరి జిల్లాలోని ఉండి మండలం గండిలో మాత్రం ఓ పార్సిల్‌లో మృతదేహం వచ్చింది. ఇది చూసిన వారు తీవ్ర భయాందోళలనకు గురయ్యారు. వివరాల్లోకి వెళ్తే.. గండిలో పార్సిల్‌గా ఓ వ్యక్తి డెడ్ బాడీ వచ్చింది. జగనన్న కాలనీలో ఇంటిని నిర్మిస్తున్న సాగి తులసి అనే మహిళకు ఈ పార్సిల్ వచ్చింది. ఇంటి సామగ్రితో పాటు పార్సిల్‌గా ఓ వ్యక్తి డెడ్‌బాడీ రావడంతో తీవ్ర సంచలనంగా మారింది. ఈ పార్సిల్ రాజమండ్రి క్షత్రియ పరిషత్ నుంచి వచ్చినట్లు సమాచారం. సాగి తులసి నిర్మిస్తున్న ఇంటికి సామగ్రిని రాజమండ్రి క్షత్రియ పరిషత్ నిర్వాహకులు సరఫరా చేస్తుంటారు. ఆ మహిళకు ఇంటి సామాన్లను ఓ ఆటో డ్రైవర్ తీసుకుని వచ్చాడు. ఆ తర్వాత అతను తులసికు ఫోన్ చేసి ఇంటికి సంబంధించిన వస్తువులు వచ్చాయని ఫోన్ చేసి తెలిపాడు. సదరు మహిళ ఆ సామాన్లను తీసుకుంది. శుక్రవారం ఉదయం ఆ వస్తువులను తెరవగానే ఒక్కసారిగా షాక్‌కు గురి అయింది. ఆ పార్సిల్‌లో వ్యక్తి మృతదేహం చూసి భయపడిపోయింది. అక్కడున్న స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఈ పార్సిల్ ఎలా వచ్చిందనే దానిపై పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. అసలు ఈ పార్సిల్ ఎక్కడి నుంచి వచ్చింది. పార్సిల్ తెచ్చిన సదరు వ్యక్తి కదలికలపై సైతం పోలీసులు నిఘా పెట్టారు. ఆవ్యక్తిని అదుపులోకి తీసుకుని పోలీసులు విచారిస్తున్నారు. అయితే ఈ పార్సిల్‌పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.



# నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిది... బండి రమేష్

**తెలుగు వెలుగు ప్రతినిధి**

నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిది ఆర్థిక భరోసా కల్పిస్తోందని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కంటెస్టెడ్ ఎమ్మెల్యే బండి రమేష్ పేర్కొన్నారు. కూకట్పల్లి నియోజకవర్గంలోని ఓల్డ్ బోయిన్పల్లికి చెందిన పెద్దింటి లక్ష్మి కి 60,000/- రూపాయల అల్లాపూర్ కి చెందిన నూలు జాన్వి 60000/- రూపాయల చెక్కులు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైనవి. కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిదికి సంబంధించిన 1,20,000 రూపాయల చెక్కులను బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు లక్ష్మయ్య ,తూము వేణు పుష్ప రెడ్డి, కుక్కల రమేష్, కృష్ణ రాజ్పుత్, మొయిజుద్దీన్, రేష్మ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బండి రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఎన్టీఆర్ నగర్ బెతేల్ గాస్పల్ చర్చ్ లో ప్రత్యేక ప్రార్థనలు చేసిన

## దొడ్ల వెంకటేష్ గౌడ్ ...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

క్రిస్మస్ పండుగ సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ బెతేల్ గాస్పల్ చర్చ్ వారు మరియు ఆల్విన్ కాలనీ ఫేస్ 1 లో యునైటెడ్ క్రిస్టియన్ అసోసియేషన్ వారు గురువారం రాత్రి నిర్వహించిన సెమి క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిధిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు, నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.




# అర్హులైన పేదలందరికీ పక్కా ఇళ్లు :

## నారా భువనేశ్వరి

**అమరావతి, డిసెంబర్ 20 తెలుగు వెలుగు:**

అర్హులైన పేదలందరికీ ఇళ్లు మంజూరు చేస్తామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. చిత్తూరు జిల్లాలోని కుప్పంలో నాలుగు రోజుల పర్యటనలో భాగంగా రెండో రోజు శుక్రవారం ఆమె పర్యటన కొనసాగింది. వనగుట్టపల్లిలో రచ్చబండ వద్ద మహిళలతో నారా భువనేశ్వరి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అన్నా క్యాంటీన్లతో పేదలకు అన్నం పెడుతున్నామని, పేదలందరికీ ఇళ్లు కట్టిస్తామని, కుప్పాన్ని ఎడ్యుకేషనల్ హబ్‌గా మారుస్తామని నారా భువనేశ్వరి అన్నారు. అన్ని వర్గాలకు న్యాయం చేస్తామన్నారు. వైఎస్సార్‌సీపీ హాయంలో రాష్ట్రంలో ఇండస్ట్రీలు భయపడి అన్నీ వెనక్కి వెళ్ళిపోయాయని, చంద్రబాబు నాయుడు సీఎం అయిన తర్వాత ఇప్పుడిప్పుడే పరిశ్రమలు వస్తున్నాయని నారా భువనేశ్వరి అన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున ఎన్నో సేవా కార్యక్రమం చేస్తున్నామని, నిరుపేద కుటుంబాలకు విద్యార్థులకు ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున ఆర్థికంగా సహాయ సాకారం అందిస్తున్నామని తెలిపారు. కుప్పం అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు రోడ్లు, వీధి దీపాలు, కాలువలు నూరు శాతం పూర్తి చేస్తారని తెలిపారు. హంద్రీనీవా కాలువ పనులు పూర్తి చేసి రైతులకు నీరును అందుబాటులో తెస్తారని, రైతులు పండించే పంటల కోసం కార్గో ఎయిర్‌పోర్టు విమానాశ్రయాన్ని త్వరలో ప్రారంభిస్తామన్నారని నారా భువనేశ్వరి చెప్పారు. వైఎస్సార్‌సీపీ హాయంలో గంజాయి విచ్చలవిడిగా అమ్మకాలు చేపట్టారని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత చంద్రబాబు గంజాయి లేకుండా యావత్ ఆంధ్రప్రదేశ్‌లోని కమిటీ ఒకటి వేశారని తెలిపారు. కరువు రహితం అనేది ఆంధ్ర రాష్ట్రంలో విజన్ 2047 ప్రారంభించారని, ఆంధ్రప్రదేశ్ ప్రశాంతంగా.. రోల్ మోడల్‌గా చేసి ప్రతి ఒక్కరూ వారి కుటుంబాలతో సంతోషంగా ఉండాలనే మంచి ఆలోచనతో.. ధ్యేయంతో సీఎం చంద్రబాబు ముందుకు వెళుతున్నారని అన్నారు. కుప్పం రుణం తీర్చుకుంటామని.. తమ కుటుంబం ఎప్పుడు ప్రజలకు కట్టుబడి ఉంటామని, టీడీపీ కార్యకర్తలను ఎప్పుడు మర్చిపోలేమని నారా భువనేశ్వరి వ్యాఖ్యానించారు.



# ప్రజాస్వామ్యంలో ఎన్నికల ఖర్చు కూడా ఒక ఖర్చేనా?

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఎన్నికలనేవి ప్రజాస్వామ్యంలో పండుగ వంటివి. పండగ ఖర్చును చూసి ఎవరూ భయపడరు. ఉన్నవాడు లేని వాడు అంతా తమకు ఉన్న దాంట్లో పండగ చేసుకుంటారు. అలాంటి ప్రజాస్వామ్య పండుగకు ప్రభుత్వం చేసే ఖర్చును బూచీగా చూపించి మోడీ సర్కార్ జమిలీ ఎన్నికలను ముందుకు తెచ్చింది. నిజానికి ఖర్చు మాట పైకి చెబున్నది. లోగుట్టు వేరే. ప్రపంచంలో ఐదవ పెద్ద ఆర్థిక వ్యవస్థలో ఎన్నికల ఖర్చు కూడా ఒక ఖర్చేనా అనిపిస్తుంది సామాన్యుడికి సైతం. ఎన్నికల ఖర్చు ఆదా అంటే.. అది ఎన్నికల నిర్వహణ ఖర్చు ఆదానా లేక రాజకీయ పార్టీలు పెట్టే ఖర్చులు తగ్గించుకునేందుకా! లోక్ సభ ఎన్నికలు ఒక సారి, అసెంబ్లీ ఎన్నికలు ఒక సారి వస్తే.. రెండు సార్లు నేతలు ఓటుకు నోటు ఇవ్వాలి, ప్రచారానికి భారీగా ఖర్చు పెట్టాలి, మందు ముక్క కు ఖర్చు పెట్టాలి.. అదే ఒకేసారి ఎన్నికలు వచ్చేస్తే ఖర్చులో ఖర్చు తగ్గిపోతుంది! అసెంబ్లీ ఎన్నికలకు, లోక్ సభ ఎన్నికలకు రెండు సార్లు నోటు ఇవ్వాల్సిన పని ఉండదు, ఇక ప్రచార ఖర్చు అయితే మరింతగా తగ్గిపోతుంది! బహుశా నేతలకు ఒకేసారి ఖర్చు చేసి ఐదేళ్ల పాటు ఇష్టానుసారం వ్యవహరించుకోవ డానికే ఈ జమిలి ఎన్నికల ఆలోచన కాబోలు! అయితే ఈ మాత్రం ఆలోచన, ఈ మాత్రం జ్ఞానం అమెరికా వంటి దేశానికి ఎందుకు లేదో మరి. అక్కడి ప్రతి నాలుగేళ్లకూ ఒకసారి ఎన్నికలు పెట్టుకున్నారు. శతాబ్దాల నుంచి అలాగే కొనసాగిస్తూ ఉన్నారు! మన దగ్గర ప్రధానికి అవకాశం ఐదేళ్లు, ముఖ్యమంత్రికి అవకాశం ఐదేళ్లు.. అన్ని ప్రజాస్వామ్య బద్ధ పదవులకూ ఐదేళ్ల కాలాన్ని ఇచ్చింది భారతరాజ్యాంగం. అమెరికాలో మరీ నాలుగేళ్లే అవకాశం. ఐదేళ్లతో పోలిస్తే నాలుగేళ్లు ఒక ఏడాది ముందుగానే గడిచిపోతాయి. సర్దుకోవడానికి ఏడాది పడుతుంది, చివరి ఏడాది ఎన్నికల ఏడాది. మధ్యలో మిగిలింది రెండేళ్ల సమయమే.. అయితే ఏ అమెరికన్ ప్రెసిడెంట్ కూడా నాలుగేళ్లు మరీ తక్కువ కాలం, దాన్ని ఐదేళ్లు చేయాలనో, ఆరేళ్లు చేయాలనో వాదించలేదు! అలా తమ పదవీ కాలాన్ని పెంచుకునే ప్రయత్నాలనూ చేయలేదు! ఎన్నికల ఖర్చు గురించి తెగ బాధపడిపోతూ ఇప్పుడు భారత ప్రభుత్వం ఒక దేశం ఒక ఎన్నికలు అంటూ వాదిస్తూ ఉంది. అయితే ఏదైనా 'ఒకే' అనేది భారత్‌కు వర్తింపచేయటం చాలా కష్టం. అసలు కుదరదు. ఎందుకంటే మనది భిన్నత్వం! భిన్నత్వంలో ఏకత్వమే భారత ప్రజాస్వామ్యానికి ఊపిరి పోస్తూ వచ్చింది. అయితే మరీ ముఖ్యంగా 2014 నుంచి ఒకటే ఒకటే.. అనే మాట బాగా వినిపిస్తూ ఉంది. ఒకటే భాష, ఒకటే మతం, ఒకటే పౌరసత్వం, ఒకటే ఎన్నిక.. ఇలాంటి వాదనలు ముఖ్యమైన పదవుల్లోని వారి నుంచి వినిపిస్తూ ఉన్నాయి. ఒక్కక్కటిగా



సాధించుకుంటూ ఉన్నారు! మరి ఇప్పుడు ఒకేసారి ఎన్నికలు జరిగిపోతే ఆ తర్వాత ఐదేళ్లు ఇక ఏం చేసినా అడిగే వారు ఉండరనా!మొన్నటి వరకూ మోడీజీకి చాలా కష్టం ఉండేది. కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికలంటే కర్ణాటక చుట్టూ నెల రోజుల పాటు తిరగాలి, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలంటే మహారాష్ట్ర కు తనే సీఎం అభ్యర్థిని అన్నట్టుగా ప్రచారం చేయాలి.. ఇలా దేశంలో ఎక్కడ అసెంబ్లీ ఎన్నికలు వచ్చినా.. ప్రధానిగా కన్నా.. ఆ రాష్ట్రానికి తనే సీఎం క్యాండిడేట్ అన్నట్టుగా మోడీ ప్రచారం చేసి పెట్టే వాళ్లు! మరి ఈ ఇబ్బంది వద్దనే.. ఒక దేశంలో అన్ని రాష్ట్రాలకూ, అన్ని లోక్ సభస్థానాలకూ ఎన్నికలు జరిగేస్తే? ఆ తర్వాత మోడీ కి ఇలా ముఖ్యమంత్రి అభ్యర్థి తరహాలో ప్రచారం చేయాల్సిన అవసరం తప్పుతుంది! ఇక ఆయన ఎంచక్కా ప్రధానిగా తన పనుల్లో మునిగిపోవచ్చు. అలాగే యూపీ అసెంబ్లీ ఎన్నికలంటే పెట్రో ధరలను పెంచకుండా కొన్నాళ్లు ఓపిక పట్టే వారు, ఎన్నికల షెడ్యూల్ వచ్చిన రోజు నుంచి పోలింగ్ ముగిసే రోజు వరకూ ధరల హెచ్చులు ఉండేవి కావు. అలాగే కొన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలున్నప్పుడు కొన్ని ప్రజాకర్షక పథకాలు ఉండేవి. ఇక వాటి అవసరం కూడా ఉండదు. ఎలాగూ దేశమంతా ఐదేళ్లకు ఒకసారి అన్ని ఎన్నికలూ అయిపోతాయి కాబట్టి? ఇక ఆ రెన్నాళ్లూ ప్రజాకర్షక పథకాలు అమలు చేస్తే చాలు, ఆ తర్వాత ఐదేళ్లూ ఆడింది ఆట, పాడింది పాట! కార్పొరేట్లకు వంత పాడుకోవచ్చు , సామాన్య ప్రజలు మరో ఐదేళ్ల వరకు సైలెంట్‌గా మూలనపడి ఉంటారు.

# తెలంగాణ భవన్ వద్ద భారీగా మోహరించిన పోలీసులు

**హైదరాబాద్, డిసెంబర్ 20**
**తెలుగు వెలుగు:**

తెలంగాణ భవన్ వద్ద పోలీసులు భారీగా మోహరించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఫార్ములా ఈ-కార్ రేసులో ఏసీబీ కేసు నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా అధికారులు భద్రత ఏర్పాటు చేశారు. కాగా, కాంగ్రెస్ సర్కార్ కుటిల ప్రయత్నంతో ఫార్ములా ఈ-కార్ రేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుపై కేసు నమోదైంది. ఈ-కార్ రేసింగ్‌లో రూ.54.88 కోట్లు దుర్వినియోగం చేశారనే అభియోగంతో కేటీఆర్‌పై ఎంఏయూడీ సెక్రటరీ దానకిశోర్ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)కి ఫిర్యాదు చేశారు. ఈ కేసుపై ఇప్పటికే పథకం ప్రకారం గవర్నర్ అనుమతి సైతం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం.. ఐఏఎస్ దానకిశోర్‌తో ఫిర్యాదు చేయించి, అరెస్టు చేసేందుకు కుట్రలు పన్నిందని బీఆర్ఎస్ శ్రేణులు విమర్శిస్తున్నాయి. గవర్నర్ నుంచి అనుమతి లభించిన వెంటనే ఈ వ్యవహారంపై విచారణ చేపట్టాలని మంగళవారం సీఎస్ శాంతికుమారి ఏసీబీకి లేఖ రాశారు. దీంతో బుధవారం సాయంత్రం ఎంఏయూడీ సెక్రటరీ దాన కిశోర్ ఏసీబీకి ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో గురువారం సాయంత్రం కేటీఆర్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశామని ఏసీబీ డీఎస్పీ మాజిద్ అలీఖాన్ తెలిపారు. ఎన్నికల నియమావళిని ధిక్కరిస్తూ, ప్రభుత్వ అనుమతి లేకుండా, ముందస్తు సమాచారం ఇవ్వకుండా రూ.54,88,87,043 కోట్లను యూకేకు చెందిన 'ఫార్ములా ఈ ఆపరేషన్స్ లిమిటెడ్' (ఎఫ్ఈఓ) కంపెనీకి హిమాయత్‌నగర్ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు నుంచి బదిలీ చేయించారని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ఈ మేరకు ఏ1గా మాజీ మంత్రి కేటీఆర్, ఏ2గా సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్‌కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి, ఇతరులపై కేసు నమోదు చేశారు. ఐసీపీ (బీఎన్ఎస్) 13(1) (ఏ), 13(2), సీపీయాక్ట్ 409, 120 (బీ) సెక్షన్స్ కింద అభియోగాలు మోపారు. ఈ మేరకు నాంపల్లి ఏసీబీ కోర్టుకు ఏసీబీ అధికారులు వివరణ ఇచ్చారు. రూ.10 కోట్లకు మించి బదిలీ జరిగితే ప్రభుత్వం, ఆర్థికశాఖ అనుమతి అవసరమని, సీజన్ 10 ఫార్ములా ఈ రేసింగ్‌కు స్పాన్సర్స్ లేక పోవడంతో హెచ్ఎండీఏ నిధులు మళ్లించారని, దీంతో విదేశీ కంపెనీకి చెల్లింపులతో హెచ్ఎండీఏకు అదనపు పన్ను భారమైందని దానకిశోర్ ఫిర్యాదులో పేర్కొన్నారు. కేటీఆర్ సహా ఇతర అధికారులను విచారించేందుకు ఏసీబీ డీజీ విజయ్‌కుమార్ బంజారాహిల్స్‌లోని కేంద్ర కార్యాలయంలో ప్రత్యేకంగా ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు.




ఈ నేపథ్యంలో ప్రత్యేకంగా బృందాన్ని విచారణ కోసం ఏర్పాటు చేసినట్టు తెలిసింది. ఈ టీమ్‌లో పది మంది సిబ్బంది ఉన్నట్టు సమాచారం. విచారణ వివరాలు ఎప్పటికప్పుడు ఏసీబీ ఉన్నతాధికారికి, వారి నుంచి ప్రభుత్వానికి చేరేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్టు తెలిసింది. ఈ క్రమంలో కేటీఆర్‌కు త్వరలోనే విచారణ నోటీసులను ఏసీబీ అధికారులు ఇవ్వనున్నారు. ఇప్పటికే కేటీఆర్ ప్రెస్‌మీట్ పెట్టి రాష్ట్ర ప్రజలకు ఈ-కార్ రేస్ గురించి వాస్తవాలు వెల్లడించడంతో ఆయనను అక్రమంగానైనా అరెస్టు చేస్తారనే ప్రచారం జరుగుతున్నది. ఇప్పటికే పలు అక్రమ అరెస్టులతో ప్రభుత్వానికి చెడ్డపేరు రావడంతో కేటీఆర్ విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో అసెంబ్లీ ముగిసిన వెంటనే నోటీసులు అందజేస్తారని సమాచారం.

# ముంబై ఫెర్రీ బోటులో నేవీ అధికారులదే నిర్లక్ష్యం

**నోటీసులు జారీ చేసిన పోలీసులు**


**ఆ ప్రదేశంలో ఇండియన్ నేవి ట్రయల్స్ కు అనుమతి లేదు**

**ఎవరి అనుమతితో అక్కడ ట్రయల్స్ చేశారు?**

**నేవి అధికారులను ప్రశ్నించిన పోలీసులు**

**ముంబై, డిసెంబర్ 20**
**తెలుగు వెలుగు:**

ముంబైలోని గేట్ వే ఆఫ్ ఇండియా సమీపంలో ఫెర్రీ బోటు మునక ప్రమాదంలో కొలాబా పోలీసులు విచారణ చేపట్టారు. ఫెర్రీ బోట్లు, పౌరుల ప్రేవట్ బోట్లు తిరిగే ప్రదేశంలో ఇండియన్ నేవి ట్రయల్స్ చేయడానికి అనుమతి లేదని.. అలాంటిది నేవీ అధికారులు ఎవరి అనుమతితో అక్కడ ట్రయల్స్ చేశారని? పోలీసులు నేవి అధికారులను ప్రశ్నించారు. బుధవారం డిసెంబర్ 18, 2024న సాయంత్రం గేట్ వే ఆఫ్ ఇండియా నుంచి బయలుదేరిన ఫెర్రీ బోటుని ఒక నేవీ స్పీడు బోటు వచ్చి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో మొత్తం 14 మంది మరణించారు. ఈ ఘటనపై పోలీసులు ఇండియన్ నేవీ అధికారులకు నోటీసులు జారీ చేశారు. ఫెర్రీ బోట్లు తిరిగే ప్రదేశంలో నిర్లక్ష్యంగా స్పీడు నడిపినందుకు భారతీయ న్యాయ సంహిత చట్టాల ప్రకారం.. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు. ఆ ప్రాంతంలో ఎందుకు నేవీ ట్రయల్స్ చేశారో సమాధానం చెప్పాలని నోటీసుల ద్వారా ప్రశ్నించారు. అయితే స్పీడ్ బోటు ఇంజిన్ ఫెయిల్ కావడంతోనే ఈ దుర్ఘటన జరిగిందని నేవీ ఇప్పటికి సమాధానం చెప్పింది.బుధవారం సాయంత్రం నీల్ కమల్ ఫెర్రీ బోటులో దాదాపు 113 మంది పర్యటకులు గేట్ వే ఆఫ్ ఇండియా నుంచి సమీపంలోని ఎలిఫెంటా ఐల్యాండ్ పర్యటించడానికి బయలుదేరారు. అయితే అదే సమయంలో అయిదు మంది ఉన్న నేవీ స్పీడు బోటు ఆ ప్రాంతంలో ట్రయల్స్ నిర్వహిస్తూ ఉంది. ఈ సంఘటన గురించి ఫెర్రీ బోటు ప్రమాదంలో సజీవంగా బయటపడిన ఒక ప్రయాణికుడు గౌతమ్ గుప్తా వివరించారు. నేవీ స్పీడ్ బోటు ఇంజిన్ ఫెయిల్ అయిందని నేవీ అధికారులు చెప్పేదంతా అబద్ధమని గుప్తా అన్నారు. తాను ప్రత్యక్షంగా అక్కడే ఉండి మొత్తం చూశానని మీడియాకు తెలిపారు. కొన్ని రోజుల క్రితం తన వివాహం జరిగిందని.. తన పెళ్లికి రాలేకపోయిన తన పిన్ని ఆరోజు తన ఇంటికి వచ్చిందని.. ఆమెతోపాటు తాను ఎలిఫెంటా ఐలాండ్ పర్యటించడానికి వెళ్లానని తెలిపారు. ఫెర్రీ బోటులో ఎవరికీ భద్రత కోసం లైఫ్ జాకెట్ ఇవ్వలేదని అన్నారు. తాను ముందు కూడా ఎలిఫెంటా ఐలాండ్ వెళ్లడంతో తాను కూడా లైఫ్ జాకెల్ అవసరం లేనట్లు భావించానని చెప్పారు. "సాయంత్రం 4 గంటల సమయంలో నీల్ కమల్ ఫెర్రీ బోటులో అందరూ



బయలుదేరాక.. అందరూ సంతోషగా ఉన్నారు. చాలా మంది వీడియో రికార్డ్ చేస్తూ ఉన్నారు. ఇంతలో ఒక నేవీ స్పీడ్ బోటుని దూరం నుంచి వేగంగా వస్తున్నట్లు చూశాను. ఆ స్పీడు బోటు నడిపే వ్యక్తి చాలా నిర్లక్ష్యంగా సముద్రంలో పడవని జిగ్ జాగ్ చేస్తూ ఆటలాడుతూ కనిపించాడు. చూస్తూ ఉండగానే.. ఆ స్పీడ్ బోటు వేగంగా వచ్చి మేము ప్రయాణిస్తున్న ఫెర్రీ బోటుని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ముందుగా స్పీడ్ బోటులో నుంచి ఎగిరి ఒక వ్యక్తి మా ఫెర్రీ బోటుపై పడ్డాడు. అయినా ఫెర్రీ బోటుకి ఏమీ కాలేదని అందరూ భావించారు. ఇంతలో ఫెర్రీ బోటు ఒకవైపు నుంచి మునిగిపోతూ వచ్చింది. క్రమంగా సముద్రంలో ప్రయాణిలుందరూ పడిపోయారు. ఈ ఘటనలో మా పిన్ని కూడా మునిగిపోయింది. ఇంత పెద్ద ప్రమాదం జరుగుతుందని ఊహించలేదు. దీనికంతా ఆ స్పీడ్ బోటుని నిర్లక్ష్యంగా నడిపిన వ్యక్తి తప్పిదమే. ప్రయాణికులు కెమెరాల్లో అతను రాష్ స్పీడ్ బోటుని ర్యాష్ గా డ్రైవ్ చేసినట్లు రికార్డ్ అయి ఉంది. అంది అందరూ చూడాలి." అని గుప్తా ఆవేదనతో అన్నారు. ఫెర్రీ బోటు మునిగిన సమాచారం అందుకున్న అధికార్నులు ఇండియన్ నేవీ, కోస్ట్ గార్డ్, ముంబై పోలీసులు, కేంద్ర సహాయక బలగాలు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. అయితే ఈ పడవ మునక ప్రమాదంలో ఫెర్రీ బోటులోని 11 మంది మరణించగా.. నేవీ స్పీడ్ బోటులో ఉన్న ముగ్గురు చనిపోయారు. ఈ ఘటన గురించి పోలీసుల విచారణలో ఫెర్రీ బోటు యజమాన్యం తప్పిదం కూడా ఉందని తేల్చారు. ఆ ఫెర్రీ బోటులో మొత్తం 90 మందికి మాత్రమే అనుమతి ఉండగా.. అందులో 113 మంది ఉన్నారు. దీంతో పోలీసులు ప్రస్తుతానికి ఫెర్రీ బోటు లైసెన్స్ ని సస్పెండ్ చేశామని తెలిపారు. ప్రమాదానికి ప్రధాన కారణమైన నేవీ స్పీడ్ బోటు డ్రైవర్ పై కూడా కేసు నమోదు చేశామని వెల్లడించారు.

# బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీద రాష్ట్ర ముఖ్యమంత్రి అక్రమ కేసులు బనాయించడం విడ్డూరం...

**మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు**

**తెలుగు వెలుగు ప్రతినిధి**



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీద రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్రమ కేసులు పెట్టినందుకు మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు తీవ్రంగా ఖండించారు.

రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా తన స్వార్థం కోసం తన కుటుంబ స్వార్థం కోసం చేస్తున్న అరాచకాలను ప్రతి ఒక్కదాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించి అడ్డు తలుగుతున్నందుకు కేటీఆర్ ని ఏదో ఒక విధంగా కేసులు పెట్టి జైల్లో వేయాలని చూస్తున్నాడు తప్ప మరొకటి లేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు 420 హామీల మీద ఎప్పుడైనా రివ్యూ మీటింగ్ పెట్టిన దాఖలాలు లేవు కానీ కేటీఆర్ ని ఏ విధంగానైనా జైల్లో వేయాలని గంటలు గంటలుగా పోలీస్ డిపార్ట్మెంట్, తోటి మంత్రులను కూర్చోబెట్టుకొని ప్లాన్ చేయడం తన కక్షపూరిత వ్యక్తిత్వానికి నిదర్శనమని అన్నారు. డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా నిన్నటి వరకి మీ మీద పోటీ చేసిన పట్నం నరేందర్ రెడ్డిని అక్రమ కేసు బనాయించి జైల్లో ఉంచారనీ ఇప్పుడు కేటీఆర్ పై అక్రమ కేసు బనయించి జైల్లో వేయాలని చూస్తున్నారన్నారు. మీరు ఎంత చేసిన భయపడే వాళ్ళు ఎవరూ లేరని ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని తగిన సమయంలో కచ్చితంగా మీకు బుద్ధి చెప్తారని మాధవరం రంగారావు అన్నారు.

# అసెంబ్లీలో గందరగోళ వాతావరణం

**బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై వాటర్ బాటిళ్లు విసిరారని ఆరోపణ**

**హైదరాబాద్, డిసెంబర్ 20 తెలుగు వెలుగు:**

అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై అధికార పార్టీ ఎమ్మెల్యే శంకర్ వాటర్ బాటిల్, పేపర్లు విసిరారు. విపక్ష సభ్యులకు చెప్పు చూపించాడని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆరోపించారు. ఆరో రోజు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఫార్ములా ఈ కార్ రేస్‌పై సభలో చర్చించాలని బీఆర్ఎస్ పట్టుపట్టింది. సమావేశాలు జరుగుతున్నప్పుడు కేటీఆర్‌పై కేసు పెట్టారని, అక్రమ కేసు పెట్టినప్పుడు ఆయనకు చెప్పుకునే అవకాశం ఇవ్వాలని హరీశ్ రావు స్పీకర్‌ను కోరారు. దీనికి స్పీకర్ ప్రసాద్ కుమార్ నిరాకరించడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూ భారతి బిల్లుపై చర్చను ప్రారంభించారు. అయితే ఫార్ములా రేస్‌పై చర్చించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే స్పీకర్ పోడియం వద్ద నిరసనకు దిగారు. దీంతో మంత్రి వెనుక సీట్లో కూర్చున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే శంకర్ ఆగ్రహంతో ఊగిపోయారు. తన చైర్‌లోనుంచి లేచి ప్రతిపక్ష ఎమ్మెల్యేలపైకి వాటర్ బాటిల్, పేపర్లు విసిరారు. కాగా, విపక్ష సభ్యులకు శంకరయ్య చెప్పు చూపించారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయనపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ పూర్తి వీడియోను బయటపెట్టాలన్నారు.

# ఆల్విన్ కాలనీ ఎల్లమ్మబండలో ఘనంగా గార్మి ఉత్సవాలు...

**కార్యక్రమంలో పాల్గొన్న వి జగదీశ్వర్ గౌడ్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్...**

**తెలుగు వెలుగు ప్రతినిధి**

గ్యార్మి పండుగ పురస్కరించుకుని అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ చౌరస్తా వద్ద ఉన్న ఈద్గా నందు నిర్వహించిన ఉత్సవాల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి పాల్గొన్ని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు అన్నదానం నిర్వహించారు.ప్రతి సంవత్సరం ఒకరి ఇంటి వద్ద నుండి సందల్ ఊరేగింపుతో దర్గా వద్దకు చేరుకుని ప్రతి ఒక్కరూ తమ ఇంటి నుండి జెండా దర్గా వద్దకు తీసుకువచ్చి దర్గా వద్ద నిలుపుతారనీ వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు కూన సత్యం గౌడ్, కావూరి ప్రసాద్, వాసు, నవీన్ రెడ్డి, లక్ష్మీనారాయణ, నవాజ్, కైజర్, సయ్యద్, రెహ్మాన్, సుల్తాన్, అబ్దుల్, కలీల్, అలహాబాక్ష్, ముస్తఫా, షఫీ, సోయల్ తదితరులు పాల్గొన్నారు.




# కూకట్పల్లి నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తా...

**కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కూకట్పల్లి నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తానని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట్ డివిజన్ లో గౌతమ్ స్కూల్ దగ్గర 35 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న వాటర్ వర్క్స్ పైప్ లైన్స్ పనులకు యం.ఎల్.ఎమాధవరం కృష్ణారావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలోని అన్ని డివిజన్లలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఆదర్శవంతమైన నియోజకవర్గముగా తీర్చిదిద్దాల అన్నదే తన ప్రధాన లక్ష్యమని చెప్పారు.ఈ కార్యక్రమమంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, అంబటి శ్రీను, జిల్లా గోపాల్, తుకారాం, విష్ణు, తిరుపతి వాటర్ జియం, మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.



# సీఎన్‌జీ ట్యాంకర్‌ను ఢీకొట్టిన ట్రక్కు

## భారీ అగ్ని ప్రమాదం

**జైపూర్, డిసెంబర్ 20 తెలుగు వెలుగు:**

రాజస్థాన్‌లోని జైపూర్‌లో ఓ పెట్రోల్ బంక్ వద్ద ఘోర అగ్నిప్రమాదం జరిగింది. శుక్రవారం ఉదయం జైపూర్‌లోని అజ్మీర్ రోడ్డులో ఉన్న పెట్రోల్ బంక్ వద్ద ఆగి ఉన్న సీఎన్‌జీ ట్యాంకర్‌ను మరో ట్రక్ ఢీకొట్టింది. దీంతో ట్యాంకర్‌లో మంటలు చెలరేగడంతో అది ఒక్కసారిగా పేలిపోయింది. పక్కనే ఉన్న వాహనాలకు మంటలు వ్యాపించడంతో వాహనాలు కాలిపోయాయి. ఈ ప్రమాదంలో ఐదుగురు సజీవ దహనమయ్యారు. మరో మందికిపైగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. 22 ఫైర్ ఇంజిన్ల సాయంతో మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. గాయపడిన వారిని సవాయ్ మాన్‌సింగ్ హాస్పిటల్‌కు తరలించారు. వారికి ఐసీయూలో ఉంచి చికిత్స అందిస్తున్నారు. భారీగా అగ్నికీలలు ఎగసిపడటంతో ఆకాశంలో నల్లటి పొగలు కమ్ముకున్నాయి. దీంతో పక్కనే ఉన్న రహదారిపై పెద్దసంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. కాగా, దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నది.



# భారత్‌కు ట్రంప్ బెదిరింపు! -

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కాబోయే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాలన ఎలా ఉండబోతోందో ఇప్పటికే ఒక అంచనా ఏర్పడింది. ఆయనలో బెధిరింపు దోరణి ఎక్కువగా కనిపిస్తోంది. అగ్రరాజ్య అధినేత అనే అహంకారం అది. తమ ఉత్పత్తులను దిగుమతి చేసుకొనే ఏ దేశమైనా వాటి మీద పన్నులు విధిస్తే తాము కూడా దెబ్బకు దెబ్బతీస్తామని అలాంటి దేశాలలో భారత్ కూడా ఉందని ట్రంప్ ఓపెన్‌గా చెప్పాడు. తొలిసారి అధికారానికి వచ్చినపుడు చైనాపై వాణిజ్యపోరును ప్రారంభించటమే కాదు, మన దేశం నుంచి చేసుకొనే దిగుమతులపై ప్రాధాన్యత వ్యవస్థ విధానం(జిఎస్‌పి)లో భాగంగా ఇస్తున్న రాయితీలను కూడా రద్దు చేసిన పెద్దమనిషి ట్రంప్. మనదేశాన్ని తమ వలలోకి లాక్కొనేందుకు అంతకు ముందు అమెరికా విసిరిన బిస్కెట్ వంటిది ఆ రాయితీ. ట్రంప్ చర్యకు ప్రతిగా మనం కూడా అమెరికా ఉత్పత్తులపై పన్ను విధింపుకు పూనుకున్నాం. వాటి మీద ప్రపంచ వాణిజ్య సంస్థలో పరస్పరం మూడేసి కేసులు దాఖలు చేశారు. వాటిని పరిష్కరించుకోవాలని కొద్ది నెలల క్రితం ఇరుదేశాలు ఒక అవగాహనకు వచ్చాయి. ఆ స్ఫూర్తిని దెబ్బతీసేందుకు ట్రంప్ పూనుకున్నట్లు కనిపిస్తోంది. ప్రస్తుతం అమెరికా నుంచి మనం చేసుకొనే దిగుమతుల కంటే మన ఎగుమతులే ఎక్కువగా ఉండి వాణిజ్య మిగులులో ఉన్నాం. దాన్ని పూడ్చేందుకు తమ వస్తువులను కొనుగోలు చేయాలని లేకుంటే వాణిజ్యపోరుకు దిగుతానని హెచ్చరించటమే ట్రంప్ మాటల అంతరార్ధం. పరస్పరం ఇచ్చిపుచ్చుకోవటమనే పదం ఎంతో ముఖ్యం. వారు ఒక సైకిలు పంపితే మేము మరో సైకిలు పంపుతాం. వారు గనుక వంద లేదా రెండువందల శాతం పన్ను విధిస్తే మేమూ అదే చేస్తాం. చైనా, బ్రెజిల్, భారత్ వంటి దేశాలు అలా చేస్తున్నాయన్నాడు. వారు మార్చుకుంటే మంచిది లేకుంటే మేమూ అదే చేస్తాం అన్నాడు.ప్రపంచ వాణిజ్య సంస్థ సమాచారం ప్రకారం 2023లో రక్షణ చర్యల్లో భాగంగా తృణధాన్యాలపై 193శాతం, పాల ఉత్పత్తుల మీద 188, ఖనిజాలు,లోహాలపై 187, నూనెగింజలు, ఖాద్యతైలాలపై 164, పానీయాలు, పొగాకుపై 150, పండ్లు, కూరగాయలపై 132, రసాయనాలపై 56, కాఫీ, టీ, సుగంధ ద్రవ్యాలపై 53, చేపలు, వాటి ఉత్పత్తులపై 35శాతాల చొప్పున అమెరికా దిగుమతి పన్ను విధిస్తున్నది. దాని నిర్వాకం ఇలా ఉంటే ఇతర దేశాలపై ఎదురుదాడికి దిగుతోంది. జో బైడెన్‌తో మన దేశం కుదుర్చుకున్న అవగాహన ప్రకారం ఉక్కు, అల్యూమినియం ఉత్పత్తులపై పన్ను తగ్గి ఎగుమతి అవకాశాలు మెరుగుపడతాయని ఆ రంగాల వారు ఆశిస్తుండగా ట్రంప్ చేసిన తాజా ప్రకటనతో పరిస్థితి తిరిగి మొదటికి వస్తుందా? అన్న అనుమానం కలుగుతున్నది. అయితే మీ ఇల్లు మా ఇంటికి ఎంత దూరమో మాదీ అంతే అన్న లోకోక్తి తెలిసిందే. అమెరికా లేకపోతే పూట గడవదు అనే పరిస్థితి ఎవరికీ లేదు, అమెరికాతో సహా అన్ని దేశాలూ ఏదో ఒకదాని కోసం ఇతరుల మీద ఆధారపడాల్సినవే. జపాన్ సంస్థ




నోమురా అమెరికా అధ్యక్ష ఎన్నికలకు ముందు వెల్లడించిన నివేదికలో ట్రంప్ గెలిస్తే రెండు దేశాల మధ్య ఉన్న వాణిజ్య విబేధాలను పక్కన పెడతాడని, చైనాపై ఆంక్షలను పెంచుతాడని, దాని స్థానంలో భారత్‌ను ముందుకు తెస్తాడని, అది ఎంతో ఉపయోగమని చెప్పింది. ఇక ట్రంప్ గతానికి వస్తే మన దేశం గురించి అన్న మాటలు ఇన్నిన్ని కాదు. అయినప్పటికీ 'అబ్‌కి బార్ ట్రంప్ సర్కార్' అంటూ ప్రధాని నరేంద్రమోడీ అమెరికా వెళ్లి మరీ అక్కడ ప్రచారం చేసి వచ్చారు.అయితే గత ఎన్నికల్లో ట్రంప్ మట్టికరిచాడు.మోడీ పరువు గంగలో కలిసింది. దిగుమతి పన్నులను భారత్ దుర్వినియోగపరుస్తున్నదన్నాడు ట్రంప్. ప్రపంచంలో ఎక్కువ మొత్తాలను విధిస్తున్న దిగుమతి పన్నుల చక్రవర్తి వంటి పదాలతో అవమానించాడు. అంతర్జాతీయ లావాదేవీలలో డాలర్‌ను పక్కన పెట్టాలన్న బ్రిక్స్ దేశాలు వెనక్కు తగ్గి అలాంటిదేమీ లేదని హామీ ఇవ్వాలని డిమాండ్ చేశాడు. లేకుంటే ప్రతికూల చర్యలు తప్పవని బెదిరించాడు.ఇటీవలి సంవత్సరాలలో మనదేశ విదేశీ వాణిజ్య భాగస్వాములలో చైనా, అమెరికా ఒకటి రెండు స్థానాలలో ఉంటున్నాయి. ట్రంప్ ఎన్ని మాటలు మాట్లాడినా అమెరికా అధ్యక్షుడు భారత్‌కు మిత్రుడని, రెండుదేశాల సంబంధాలు మరింతగా విస్తరిస్తాయని కేంద్ర మంత్రి పియూష్ గోయల్ వంటివారు పొగుడుతూనే ఉన్నారు. హెచ్1బి వీసాల గురించి అనేక ఊహాగానాలు సాగుతున్నాయి. గడచిన పదేండ్లలో చూస్తే అవి తగ్గాయి తప్ప పెరగలేదు. అమెరికా విధాన జాతీయ సంస్థ (ఎన్ఎఫ్ఏపి) సమాచారం ప్రకారం 2014–15లో ఉన్న వీసాల సంఖ్యతో పోలిస్తే ఎనిమిదేండ్ల కాలంలో 75శాతం తగ్గాయి, అమెరికాలోని మనదేశ కంపెనీల రిక్రూట్‌మెంట్లు కూడా తగ్గాయి. ట్రంప్ అధ్యక్షుడుగా కొలువు తీరాక నిజంగా ఏం చేస్తాడో చూడాల్సి ఉంది

# మానవ తప్పిదం వల్లే కూలిన హెలీకాప్టర్

## బిపిన్ రావత్ మృతిపై రిపోర్టు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 20 తెలుగు వెలుగు:**

త్రివిధ దళాధిపతి జనరల్ బిపిన్ రావత్ ప్రయాణిస్తున్న ఎంఐ 17 వీ5 హెలికాప్టర్ 2021 డిసెంబర్ 8వ తేదీన ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే. ఆ ఘటనలో మొత్తం 12 మంది మరణించారు. బిపిన్ రావత్ భార్య మధులిక రావత్ కూడా ఆ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. తమిళనాడులోని కూనూరులో ఆ ఘటన జరిగింది. ఆ ప్రమాదం పట్ల రక్షణశాఖ స్థాయి సంఘం కమిటీ నివేదికను తయారు చేసింది. ఆ నివేదికను గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. మానవ తప్పిదం వల్ల ఎంఐ-17 హెలికాప్టర్ కూలినట్లు రిపోర్టులో వెల్లడించారు. 2017 నుంచి 2022 వరకు భారతీయ వైమానిక దళానికి చెందిన 34 ప్రమాదాలు జరిగినట్లు స్టాండింగ్ కమిటీ రిపోర్టులో పేర్కొన్నారు. ఇక 2021–2022లో జరిగిన 9 ప్రమాదాల్లో.. డిసెంబర్ 8వ తేదీన మానవ ప్రమాదం వల్ల ప్రమాదం జరిగినట్లు తెలిపారు.





# జమ్మూకశ్మీర్ లో మరో వింత వ్యాధి

మొదటిపేజీ తరువాయి

బయోసేఫ్టీ లెవల్ 3 మొబైల్ లాబొరేటరీతో రాజౌరికి వచ్చారు. స్థానికంగా నివాసం ఉంటున్న మహ్మద్ రఫీక్ అనే వ్యక్తి కుమారుడు అష్ఫాక్ అహ్మద్ (12) జమ్మూలోని ప్రభుత్వ వైద్య కళాశాల లో 6 రోజుల పాటు చికిత్స పొందుతూ బుధవారం మరణించాడని అధికారులు తెలిపారు. బాలుడిని మెరుగైన వైద్యం కోసం చండీగఢ్‌కు తరలించినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. మహ్మద్ రఫీక్ కుమారుడు అష్ఫాక్ తమ్ముళ్లు ఇష్తియాక్ (7), నాజియా (4) కూడా గత గురువారం మరణించారు. దీంతో ముగ్గురు కుమారులను రోజుల వ్యవధిలోనే అంతు చిక్కని మహమ్మారి పొట్టన పెట్టుకుందని తల్లిదండ్రులు విలపించారు. బుధవారం అష్ఫాక్ మృతితో.. కోట్రంక తహసీల్‌లోని బాధాల్ గ్రామంలో మృతుల సంఖ్య ఎనిమిదికి చేరింది. మృతులంతా ఒకే గ్రామానికి చెందిన రెండు కుటుంబాలకు చెందిన వారే కావడం గమనార్హం. డిప్యూటీ కమీషనర్ (%జ+%) రాజౌరి, అభిషేక్ శర్మ, బాధాల్ గ్రామంలోని పరిస్థితిని అంచనా వేయడానికి తాజాగా కోట్రంక గ్రామాన్ని సందర్శించారు. ఇదే గ్రామంలో 14 ఏళ్లలోపు వయసున్న ఆరుగురు పిల్లలతో సహా ఏడుగురు గుర్తు తెలియని అనారోగ్యంతో మరణించినట్లు అధికారులు తెలిపారు. ఈ గ్రామంలో సంభవిస్తున్న వరుస మరణాలపై దర్యాప్తుకు బయోసేఫ్టీ లెవల్ 3 (%దీూా%-3) మొబైల్ లాబొరేటరీని కేంద్ర ప్రభుత్వం రాజౌరికి పంపించింది. ఇక్కడి వరుస మరణాలపై దర్యాప్తు చేయడంలో యూనియన్ టెరిటరీ అడ్మినిస్ట్రేషన్‌కు సహాయం చేయడానికి కేంద్ర నిపుణుల బృందం కూడా ఏర్పాటు చేసినట్లు ఓ అధికారి తెలిపారు.

# ఫార్ములా-ఈరేస్ కేసులో అణాపైసా అవినీతి జరగలేదు

మొదటిపేజీ తరువాయి


హెచ్ఎండీఏ చేసే ప్రతి పనికి ప్రభుత్వ అనుమతి అవసరం లేదని చట్టంలోనే ఉందన్నారు. దానికి ఆ మేరకు స్వతంత్రత ఉందని చెప్పారు. అసెంబ్లీ ప్రాంగణంలో మీడియాతో కేటీఆర్ చిట్‌చాట్ చేశారు. ఫార్ములా–ఈ కార్ రేస్ కేసులో కొందరు తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. సీఎంను ఎవరో తప్పుదోవ పట్టిస్తున్నారా లేదా ముఖ్యమంత్రే అందరినీ తప్పుదోవ పట్టిస్తున్నారో అర్థం కావడంలేదని చెప్పారు. తనపై కేసు నిలవడదని స్పష్టం చేశారు. లీగల్‌గా ముందుకు వెళ్తామని, లంచ్ మోషన్ పిటిషన్‌పై కోర్టు తేలుస్తుందన్నారు ఓఆర్ఆర్ లీజు అంశంలో సిట్ ఏర్పాటుపై కూడా కేటీఆర్ స్పందించారు. టీఓటీ పద్ధతి దేశంలో ఇప్పటికే అమలులో ఉందన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు లీజు డబ్బును రైతు రుణమాఫీకి ఉపయోగించామని చెప్పారు. ఆర్థిక వనరుల సమీకరణపై అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ అనేక సూచనలు ఇచ్చింది. ఓఆర్ఆర్ నుంచి డబ్బులు సేకరించవచ్చని సూచించింది. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా జాతీయ రహదారులు నుంచి డబ్బులు సేకరిస్తున్న టీఓటీ తరహాలోనే ఓఆర్ఆర్ లీజు నుంచి డబ్బులను సేకరించాం. ప్రైవేట్ కంపెనీకి లబ్ధి చేకూర్చినట్టు ఆరోపిస్తున్న రేవంత్ ఆ కంపెనీతో లీజుని ఎందుకు రద్దు చేయడం లేదని ప్రశ్నించారు. గతంలో ఓఆర్ఆర్ లీజుపై రూ.లక్ష కోట్ల అవినీతి అంటూ రేవంత్ రెడ్డి మాట్లాడిన అడ్డగోలు మాటలపై హెచ్ఎండిఏ పరువు నష్టం కేసు వేసింది. ఇప్పటికీ ఆ కేసు అలాగే ఉంది. ముఖ్యమంత్రి ఓఆర్ఆర్‌పై అనేకసార్లు కుంభకోణం అని మాట్లాడారు. మరి ఆ లీజును ఎందుకు రద్దు చేయడం లేదన్నారు. రేవంత్ రెడ్డి మున్సిపల్, హోంశాఖ మంత్రిగా ఉన్నారు. ఇలాంటి సందర్భంలో సిట్ ద్వారా తన పరిధిలో ఉన్న అధికారులతో వాస్తవాలు ఎలా బయటకు వస్తాయి. తన సొంత శాఖ అధికారులతో దర్యాప్తు చేస్తే నిజాలు ఎలా బయటకు వస్తాయో రేవంత్ చెప్పాలి. అందుకే ఓఆర్ఆర్ లీజును వెంటనే రద్దుచేసి.. సిట్టింగ్ జడ్జితో కానీ రిటైర్డ్ జడ్జితో కానీ నిష్పాక్షిక విచారణ జరిపించాలి. ఒకవేళ కుంభకోణం జరిగి ఉంటే ఆయాచితంగా లబ్ధి జరిగిన కంపెనీని కాంట్రాక్టు ఎందుకు రద్దు చేయడం లేదు. సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించకుంటే ఇది మరొక రాజకీయ కక్ష సాధింపు కేసు అని ప్రజలు అనుకుంటారు. న్యాయమూర్తి ఏర్పాటు చేసే బృందం జాతీయ రహదారుల సంస్థ విధానాలను అధ్యయనం చేయాలని కూడా సూచిస్తాం. మాపై ఆరోపణలు చేసి కక్ష సాధింపుల కోసం మాత్రమే పరిమితం కాకుండా వాస్తవాలు తెలిసేలా మాట్లాడాలి. కోకాపేట భూములపై రూ.10 వేల కోట్ల కుంభకోణం అంటున్నారు. స్కామ్ అయితే ఆ భూముల అమ్మకాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలి' అన్నారు. ఎమ్మెల్యేలకు శిక్షణ ఇచ్చి స్పీకర్, ప్రతిపక్ష సభ్యులపైకి వాటర్ బాటిళ్లు, పేపర్లు విసరడం ఎలా అని శిక్షణ ఇచ్చారా అని కేటీఆర్ ప్రశ్నించారు. దళితుడు అంటూ పదే పదే చెప్పడం స్పీకర్ గౌరవాన్ని తగ్గించేలా చేయడమేనన్నారు.

# కేటీఆర్‌ను అప్రతిష్టపాలు చేయాలని కాంగ్రెస్ కుట్ర

## కావాలనే బీఆర్ఎస్‌పై బురదజల్లే యత్నం : హరీశ్‌రావు

**హైదరాబాద్, డిసెంబర్ 20 తెలుగు వెలుగు:**

కేటీఆర్‌ను అప్రతిష్టపాలు చేసి బీఆర్ఎస్‌ను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. అసెంబ్లీ నడిచే సమయంలో ఒక ఎమ్మెల్యేపై అక్రమ కేసు పెట్టారని చెప్పారు. ఫార్ములా–ఈ కార్ రేస్ అంశంలో స్పీకర్ చాంబర్‌లో కలిసి విజ్ఞప్తి చేశామన్నారు. ఫార్ములా–ఈ కార్ రేస్ అంశంలో రకరకాల లీకులు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. తాము ఎలాంటి తప్పు చేయలేదన్నారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచేందుకు ఫార్ములా–ఈ రేస్ నిర్ణయం తీసుకున్నామన్నారు. తాము తప్పు చేశామంటున్నారని, సభలో చర్చించి అదేదో చెప్పాలని డిమాండ్ చేశారు. తాము చేసింది ఎందుకు తప్పుకాదో ఈ సభ ద్వారా మేం కూడా ప్రజలకు చెబుతాం. మీరు పెట్టింది అక్రమ కేసు కాకుంటే ఈ సభలో చర్చించాలన్నారు. తాము తప్పు చేయలేదని.. రాష్ట్రం కోసం చేశామని కేటీఆర్ చెప్పారన్నారు. అక్రమ కేసు పెట్టినప్పుడు కేటీఆర్‌కు చెప్పుకునే అవకాశం ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ 420 హామీలపై నిలదీస్తున్నందుకు, లగచర్ల రైతుల తరఫున పోరాటం చేస్తున్నందుకు కేటీఆర్‌పై కేసు పెట్టారని విమర్శించారు. ఈ క్రమంలో సభ సజావుగా నడిచేందుకు సహకరించాలని స్పీకర్ విజ్ఞప్తి చేశారు. అయితే ఫార్ములా–ఈ రేస్ విషయంలో స్పష్టమైన హామీ ఇస్తే సహకరిస్తామని హరీశ్ రావు స్పష్టం చేశారు. అది ఒక సభ్యుడికి సంబంధించ అంశమని, ముందు బిల్లులపై చర్చిద్దామని స్పీకర్ అన్నారు. అందుకు ఒప్పుకోని బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఫార్ములా–ఈ కార్ రేస్‌పై చర్చకు పట్టుపట్టారు. భూ భారతి బిల్లుపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చర్చను ప్రారంభించడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్పీకర్ పోడియం ముందు ఆందోళనకు దిగారు. ఈ నేపథ్యంలో సభను స్పీకర్ వాయిదా వేశారు.



# ఈ కార్ రేస్‌పై ఎప్పుడైనా ఎక్కడైనా చర్చకు సిద్ధం

## బీఆర్ఎస్ కార్యాలయానికి వెళ్లైనా చర్చిస్తాం

## బీఆర్ఎస్‌కు సీఎం రేవంత్ రెడ్డి సవాల్

**హైదరాబాద్, డిసెంబర్ 20తెలుగు వెలుగు:**



తెలంగాణలో ఫార్ములా ఈ కార్ రేస్ వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఏసీబీ కేసు నమోదు చేసిన నేపథ్యంలో సంచలనం రేకెత్తిస్తోంది. గత 2 రోజులుగా ఈ వ్యవహారం రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా మారింది. తాజాగా, తెలంగాణ అసెంబ్లీలో ఈ వ్యవహారంపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఈ వ్యవహారంలో చర్చించేందుకు రావాలన్న కేటీఆర్ సవాల్‌పై స్పందించారు. ఈ కార్ రేస్‌పై సభలో చర్చించాలని కేటీఆర్ ఇంతకాలం ఎందుకు అడగలేదని ప్రశ్నించారు. 'ఈ కార్ రేస్ ప్రతినిధులు వచ్చి నన్ను కలిశారు. రూ.600 కోట్లు పెండింగ్ నిధులు రావాల్సి ఉంది. ఇవ్వమని అడిగారు. మీరు ఊ.. అంటే మరోసారి రేసింగ్ నిర్వహిస్తామని చెప్పారు. ఎఫ్ఈవో ప్రతినిధులు వచ్చి కలిసిన తర్వాతే ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది.' అని రేవంత్ వెల్లడించారు. 'హెచ్ఎండీఏ ఖాతాలోని రూ.కోట్ల నిధులు లండన్‌లోని కంపెనీకి నేరుగా ఎలా వెళ్తాయి.?. నిర్వాహకులతో కేటీఆర్ కుదుర్చుకున్న ఒప్పందం విలువ రూ.600 కోట్లు. మిగతా డబ్బు కోసం వాళ్లు వచ్చినప్పుడే ఈ విషయం నా దృష్టికి వచ్చింది. ఓఆర్ఆర్ అమ్మినా.. హెచ్ఎండీఏ నిధులు కాజేసినా.. అడగవద్దన్నట్లు మాట్లాడుతున్నారు. నేను జాగ్రత్త పడడం వల్ల రూ.450 కోట్లు మిగిలాయి. ఈ కార్ రేసింగ్ వ్యవహారంపై ఏసీబీ విచారణ సాగుతోంది. కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ సాగుతోంది కాబట్టి ఎక్కువ వివరాలు వెల్లడించలేను. న్యాయపరంగా చిక్కులు లేకుంటే ఈ వ్యవహారంపై ఎక్కడైనా, ఎప్పుడైనా చర్చకు సిద్ధం. అవసరమైతే బీఆర్ఎస్ కార్యాలయానికి వెళ్లైనా చర్చిస్తాం. రూ.55 కోట్లు చిన్న విషయం కాదు.' అని రేవంత్ పేర్కొన్నారు. కాగా, ఈ ఫార్ములా కార్ రేస్ వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా సంచలన కలిగిస్తోంది. దీనికి సంబంధించి కేటీఆర్‌పై ఏసీబీ కేసు నమోదు చేయగా.. అసలది కేసే కాదని.. ఇది ఓ చిల్లర కేసని బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. ఫార్ములా వన్ ఈ కార్ రేస్ వ్యవహారంపై సమాధానం చెప్పేందుకు తాను సిద్ధంగా ఉన్నానని.. అయినా ప్రభుత్వం వెనకడుగు వేస్తోందని కేటీఆర్ ధ్వజమెత్తారు. 'హైదరాబాద్‌ను ఇన్నోవేషన్, రీసెర్చ్, మ్యానుఫాక్చరింగ్ హబ్ కావాలనే ఉద్దేశంతోనే ఈ కార్ రేస్ నిర్వహించాం. తాము తొలుత ఫార్ములా – 1తో సంప్రదిస్తే వారు రామన్నారు. ఎన్నో తంటాలు పడి ఒప్పించాం. 2023లో ఫిబ్రవరిలో మేము నిర్వహించిన రేస్ చూసి కేంద్ర మంత్రులు, బడా పారిశ్రామిక వేత్తలు సైతం మెచ్చుకున్నారు. రేవంత్ సర్కార్ కుంభకోణం, లంబకోణం అని కేబినెట్‌లో ఏదో సాధించినట్లు లీకులిస్తున్నారు.' అని మండిపడ్డారు.

# హామీలు మరిపించటానికే తప్పుడు కేసులు

## కేటీఆర్‌పై చిల్లర కేసు.. విచారణలో అన్ని తేలుతాయ్ : జగదీశ్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబర్ 20 తెలుగు వెలుగు:**

ప్రజలకు ఇచ్చిన హామీలను మరిపించడానికే కాంగ్రెస్ ప్రభుత్వం కేటీఆర్‌పై తప్పుడు కేసు పెట్టిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీష్‌రెడ్డి ఆరోపించారు. తమ నాయకులపై తప్పుడు కేసులు పెట్టేందుకు ఎన్నో ఎంక్వయిరీలు చేయించారని, అయినా కొండను తవ్వి కనీసం ఎలుకను కూడా పట్టలేదని విమర్శించారు. కేటీఆర్‌పై ఒక చిల్లర కేసు పెట్టారని, తప్పు చేసినట్లయితే శాసనసభలో చర్చ పెట్టాలని డిమాండ్ చేశారు. ఫార్ములా వన్ రేసుపై సమాధానం చెప్పడానికి కేటీఆర్ సిద్ధంగా ఉన్నారని జగదీష్ రెడ్డి చెప్పారు. చర్చ పెట్టకుండా ఎందుకు పారిపోతున్నారని, దమ్ము లేదా..? అని ఆయన ప్రశ్నించారు. రైతు రుణ మాఫీ, మహిళా సమస్యలపై అసెంబ్లీలో చర్చనే లేదని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం ఏడు లక్షల కోట్ల అప్పు చేసిందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అప్పు నాలుగు లక్షల కోట్లేనని ఆర్బీఐ స్పష్టం చేసిందని అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ఫార్ములా వన్‌పై చర్చ కచ్చితంగా జరగాల్సిందేనని మాజీ మంత్రి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా వాస్తవాలు ప్రజలకు తెలుసని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలంలో 1.2 లక్షల కోట్ల రూపాయల అప్పు చేసిందని, దీన్నిబట్టి వాళ్ళు ఐదేళ్లలో ఏడు లక్షల కోట్ల అప్పు చేస్తారని అన్నారు. అసత్యాలతో బీఆర్ఎస్ పార్టీని బయపెట్టలేరని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలు చేసినా, వెధవ వేషాలు వేసినా ప్రజాక్షేత్రంలో, శాసనసభలో నిలదీస్తామని జగదీష్ రెడ్డి అన్నారు. ఫార్ములా వన్‌పై తప్పక అసెంబ్లీలో చర్చ పెట్టాలని డిమాండ్ చేశారు. బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటేనని, బడే భాయ్, చోటే భాయ్ ఒకే లైన్‌లో ఉన్నారని ఆరోపించారు.



Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana
Cell: 9705043131, 9948462690